ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT


మంగళవారము, జూన్ 9, 2009

13 వ శా. స. I స. వాల్యూం -- I నంబరు -- 5

సంవత్సరము - 1931, జ్యేష్ఠం - 19

**TUESDAY, THE 9th JUNE, 2009**

**13 L.A. I S. VOL-- I No. - 5**

19 - Jyeshtha, 1931 - S.E.


#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ టి. రామచందర్<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ జి.ఎల్. నర్సింహారావు<br>శ్రీమతి వి. ప్రభ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పదమూడవ శాసనసభ : )**

**(మొదటి సమావేశము : ఐదవరోజు)**

**మంగళవారము, జూన్ 9, 2009**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక


1. ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము
2. ప్రకటన

    **1.**ఉప సభాపతి ఎన్నికకు సంబంధించి నామినేషన్స్ స్వీకరించు గడువు గురించి

    **2.**శ్రీనాదెండ్ల మనోహర్ ఉప సభాపతిగా ఏకగ్రీవముగా ఎన్నిక కావడం గురించి

3. కొత్తగా ఎన్నికైన ఉప సభాపతికి అభినందనలు తెలిపే కార్యక్రమము
4. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు
5. సభా సమక్షము నందు పెట్టబడిన పత్రము
6. ప్రకటన

    **1.8-6-09** తేదీ నాడు గవర్నర్‌గారు ఉభయ సభలను ఉద్దేశించి చేయు ప్రసంగపు కాపీని సభాసమక్షము నందు ఉంచుట గురించి

    **2.** గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపు తీర్మానముపై ఎమెండ్‌మెంట్స్ ఇచ్చు గడువు గురించి

    **3.** వివిధ పార్టీల సభ్యులకు సమయం కేటాయింపు గురించి

7. గవర్నరు గారి ప్రసంగంపై తీర్మానం
8. గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ


---------

## ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము

MR. SPEAKER : Sri T. Prakash Goud will take oath.

Then Sri T. Prakash Goud took oath of affirmation in Telugu in the name of God.

## ప్రకటన

### 1. ఉప సభాపతి ఎన్నికకు సంబంధించి నామినేషన్స్ స్వీకరించు గడువు గురించి

MR. SPEAKER :- I am to announce to the House that upto 5-00 P.M. on 8th June, 2009, the time and date fixed for receiving the nominations for election to the office of the Deputy Speaker, the following nominations have been received

| Sl. | Name of the candidate. | Name of the proposer |
|---|---|---|
| 1. | Sri Nadendla Manohar | D. Y.S.Rajasekhara Reddy |
| 2. | Sri Nadndla Manohar. | Sri Gade Venkata Reddy. |
| 3. | Sri Nadendla Manohar. | Sri Komatireddy Venkat Reddy |
| 4. | Sri Nadendla Manohar | Sri Botcha Satyanarayana. |
| 5. | Sri Nadendla Manohar | Dr. Nagam Janardhan Reddy |
| 6 | Sri Nadendla Manohar | Smt. Bhuma Shobha Nagi Reddy |
| 7. | Sri Nadendla Manohar | Sri Akbaruddin Owaisi |
| 8. | Sri Nadendla Manohar | Sri K. Sambasiva Rao |
| 9. | Sri Nadendla Manohar | Sri G.Mallesh. |
| 10. | Sri Nadendla Manohar | Dr. Jayaprakash Narayan. |
| 11. | Sri Nadendla Manohar | Sri Eatala Rajendar |

### 2.శ్రీనాదెండ్ల మనోహర్ ఉప సభాపతిగా ఏకగ్రీవముగా ఎన్నిక కావడం గురించి

I am further to announce to the House that Sri Nadendla Manohar has been elected unanimously to the Office of the Deputy Speaker, since Sri Nadendla Manohar is the only one candidate duly nominated. I congratulate Sri Nadendla Manohar heartily. శ్రీ నాదెండ్ల మనోహర్ గారు నిజాం కాలేజీలో నాకు జూనియర్. ఆయన చాలా సౌమ్యుడు. మంచి ఆర్గనైజర్. మీరందరూ ఆయనను ఏకగ్రీవంగా డెప్యూటీ స్పీకర్‌గా ఎన్నుకున్నందుకునేను నా తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మొట్టమొదట I request the Chief Minister and all other Floor Leaders in this House to conduct the Deputy Speaker to the Chair.

(Hon'ble Chief Minister and all other Floor Leaders conducted the Deputy Speaker to the Chair)

(Mr.Deputy Speaker took the Chair at 8-35 a.m.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు.

## కొత్తగా ఎన్నికైన ఉప సభాపతికి అభినందనలు తెలిపే కార్యక్రమము

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఇవ్వాళ నాదెండ్ల మనోహర్ అను మీరు శాసన సభ ఉపాధ్యక్ష పదవిని అలంకరించటం నిజంగానే ఈ శాసన సభలో మరొక విశిష్టమైన కార్యక్రమంగా నిలిచిపోతుందని ఆశిస్తున్నాను. 13వ శాసన సభలో మీరు డెప్యూటీ స్పీకర్‌గా ఎన్నుకోబడటం చాలా సంతోషదాయకమైన విషయం. రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వారు మీరు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కర రావు గారి తనయుడుగా చిన్నప్పటి నుంచి మంచి విద్యాభ్యాసం చేశారు. నిజాం కాలేజీలో మీరు చదదువుకున్నప్పుడు ప్రస్తుత స్పీకర్ శ్రీకిరణ్ కుమార్ రెడ్డి గారికి మీరు జూనియర్ కావటం, ఇవ్వాళ ఈ హౌస్‌లో నిజాం కాలేజీ స్టూడెంట్స్ అయిన మీ ఇద్దరిలో కిరణ్ కుమార్ రెడ్డి గారు స్పీకర్, మీరు డెప్యూటీ స్పీకర్ కావటం....... ఇదేదో నిజాం కాలేజీకి, ప్రస్తుత అసెంబ్లీకి వున్న వారసత్వాన్ని చెప్తోంది. మీరు రెండవ సారి తెనాలి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతకుముందు శాసన సభ డెప్యూటీ స్పీకర్‌గా శ్రీ ఆలపాటి ధర్మారావుగారు వుండేవారు. వారు మీ తెనాలి నియోజకవర్గం పక్కనున్న వేమూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించినప్పటికీ వారు తెనాలిలోనే నివసించటం కూడా మరొక విశిష్టమైన విషయం. మీరైతే చిన్నప్పటి నుంచి రాజకీయాలంటేనూ, యువజనుల సమస్యల పట్ల అవగాహనతో పాటు ప్రత్యేకమైన శ్రద్ధ కలిగివుండేవారు. 1987వ సంవత్సరంలో మీరు చైనాకు వెళ్లిన భారత యువజన బృందానికి డెప్యూటీ నాయకుడుగా వ్యవహరించటం జరిగింది. అప్పటి నుంచి మీకున్న సామాజిక స్పృహ కానివ్వండి, యువజనుల సమస్యలను ప్రత్యేకంగా తెలుసుకోవటం కానివ్వండి చాలా సంతోషదాయకమైన విషయం. మీరు గత ఏడు సంవత్సరాలలో శాసన సభకు సంబంధించిన చాలా కమిటీలలో సభ్యుని గాను, చైర్మన్ గాను వ్యవహరించారు. ముఖ్యంగా శాసన సభ గ్రంథాలయ కమిటి చైర్మన్‌గా మీరు చేసిన కృషి ప్రశంసనీయం. 2006లో యూనివర్సల్ డిజిటల్ లైబ్రరీ అనే అంశంపై ఈజిప్ట్‌లోనూ, 2007లో అమెరికాలోనూ జరిగిన సదస్సులలో పాల్గొని శాసన సభ గ్రంథాలయాన్ని డిజిటలైజేషన్ చేసే కార్యక్రమాన్ని తీర్చిదిద్దటంలో మీరు ఎంతగానో ఉపయోగపడ్డారు. శాసన సభ గ్రంథాలయంలో ప్రస్తుతం మనకు 37 వేల పుస్తకాలు ఈ పద్ధతిలో అందుబాటులో ఉన్నాయి. 2004 నవంబర్‌లో హైదరాబాదులో ఇండియా- ఏసియా రీజనల్ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సదస్సులో కూడా మీరు పాల్గొన్నారు. అలాగే 2006లో గ్యాంగ్‌టాక్‌లో జరిగిన 18వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ వారి వార్షిక సదస్సుకు కూడా మీరు హాజరయ్యారు.

ఉ.8.40

మరీ ముఖ్యంగా మీరు మంచి టెన్నిస్ క్రీడాకారులనే విషయం చాలా మందికి తెలియకపోవచ్చు . మన దేశంలోనే గాకుండా విదేశాలలో జరిగిన పలు పోటీలలో మీరు పాల్గొన్నారు. మీతండ్రిగారు ఒకసారి నాతో ఏమన్నారంటే – మావాడు ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్ అవుతాడేమోనని అనుకున్నాం గానీ రాజకీయాలలోకి రావలసి వుంది కాబట్టి ఇలా వచ్చాడని అన్నారు. మీకున్న క్రమశిక్షణ, పట్టుదల, వివిధ అంశాల పట్ల అవగాహన గల మీరు ఈ శాసనసభ సమావేశాలను బాగా నిర్వహించగలరనే సంపూర్ణమైన నమ్మకం నాకుంది. ఈ సభకు మరింత పేరు ప్రఖ్యాతులు సంపాదించిపెట్టడంలో మీకేమీ ఇబ్బంది ఉండదనే నమ్మకం నాకుంది. స్పీకర్‌గారు, మీరు – ఇద్దరూ కుడా sportsmen. స్పీకర్ కిరణ్‌కుమార్‌రెడ్డి గారేమో రంజీ ట్రోఫీ ఆడిన క్రికెట్ ప్లేయర్, మీకేమో నేషనల్ మరియు ఇంటర్నేషనల్ లెవెల్‌లో టెన్నిస్ ఆడిన అనుభవం వుంది. మీకు మంచి sportsman

spirit వుంది. ఏమైనా చిన్న, పెద్ద సమస్యలు వచ్చినపుడు sportsman spirit గురించి ప్రత్యేకంగా అనుకుంటుంటాం . ఏమైనా పట్టింపులు వచ్చి, చిన్నా పెద్ద సమస్యలు వచ్చినపుడు, ఒక మంచి పాజిటివ్ యాటిట్యూడ్‌తో సభను బాగా ముందుకు నడిపించే విషయంలో, మీ ఇద్దరికీ వున్న sportsman spirit బాగా ఉపయోగపడాలని కోరుతూ, ఈ ఐదేళ్ల కాలంలో మీరు డెప్యూటీ స్పీకర్ గా ఆ ఛైర్‌లో వున్నపుడు సభను బాగా నడిపించడానికి మీకు కావలసినంత తెలివితేటలు, కావలసినంత సమయస్ఫూర్తి ఇవ్వాలని ఆ భగవంతుని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ధూలిపాళ నరేంద్రకుమార్ (పొన్నూరు): అధ్యక్షా, డెప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన మీకు తెలుగుదేశం శాసనసభాపక్షం తరపున మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం . ఒక యువకుడిగా, ఉత్సాహవంతుడిగా, చదువుకున్నవారిగా మీరున్నారు. అలాగే మీరొక మంచి పార్లమెంటేరియన్ అని అందరూ అనుకుంటున్న పరిస్థితుల్లో, అలాగే ప్రజాజీవితంలో ఎటువంటి సమస్యలు వచ్చినా వాటిని మీరు చిరునవ్వుతో స్వీకరించి వ్యవహరించిన తీరును ఒకసారి గుర్తు చేస్తున్నాను. అదే విధంగా గతంలో మీరు ప్యానల్ స్పీకర్‌గా కూడా వున్నారు. ప్యానల్ స్పీకర్‌గా మీరు ఆ ఛైర్‌లో కూర్చొని ఈ సభను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. లైబ్రరీ కమిటీ ఛైర్మన్‌గా డిజిటలైజేషన్ విషయంలో మీరు చూపిన చొరవ ఖచ్చితంగా అభినందనీయమే.

ఈ సభ ఒక ప్రత్యేకమైన సభ. అధికారపక్షానికి సంబంధించి ఎంతమంది సభ్యులైతే వున్నారో, దాదాపు అదే సంఖ్యలో వివిధ పక్షాలకు సంబంధించిన సభ్యులు ఈ సభలో వున్నారనే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే, ప్రభుత్వంలో అధికారపక్షం యొక్క పాత్ర ఒకటైతే, ప్రతిపక్షం యొక్క పాత్ర ఎంతో ప్రధానమైనదనే విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను. ప్రతిపక్ష పార్టీగా ప్రజాసమస్యల మీద ప్రజావాణిని వినిపించే అవకాశాలు మాకు మీరు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ఈ సభలో వున్న ప్రతి ఒక్క సభ్యుని హక్కులను కాపాడే విషయంలో మీరు చొరవ చూపాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సభలో నేడు ఎంతోమంది కొత్త సభ్యులు వున్నారు, ప్రతి ఒక్కరికీ అవకాశం ఇచ్చి, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఈ సభలో వుండే విధంగా చొరవ చూపాలని కోరుతున్నాను. అలాగే అన్ని పార్టీలకు సభలో సమయం కేటాయింపు విషయంలో గానీ, అవకాశాలు ఇవ్వడంలో గానీ, ఖచ్చితంగా మీ చూపు ఎక్కువగా ప్రతిపక్షం వైపు ఉన్నపుడే ప్రజాస్వామ్యం ముందుకెళ్లే పరిస్థితులుంటాయి. మీరు కూడా స్పీకర్‌గారి మాదిరే sportsman. Sportsman spirit గురించి మనకు తెలిసిందే. ఆ స్పిరిట్‌తో మీరు ముందుకెళ్లాలి. బాధ్యత గల ప్రతిపక్షంగా ఈ సభను నడిపించడంలో గానీ, లేదా వివిధ అంశాలను చర్చకు తీసుకున్నపుడు గానీ, సభా సమయం వృధాగాకుండా ఎక్కువగా ప్రజాసమస్యల మీద చర్చించడంలో ఖచ్చితంగా మా వంతు పాత్రను పోషించి, మీకు సహాయసహకారాలను అందజేస్తామని తెలియజేస్తూ, మరొకసారి మీకు మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం .

శ్రీ గంటా శ్రీనివాసరావు(అనకాపల్లి) : అధ్యక్షా, ఈ 13వ శాసనసభకు మీరు డెప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు ముందుగా మా ప్రజారాజ్యం పార్టీ తరపున అభినందనలు తెలియజేసుకుంటున్నాం. ఎన్నడూ లేని విధంగా ఈ శాసనసభలో మొట్టమొదటిసారిగా 147 మంది కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులున్నారు. మీ నాయకత్వంలో వీరందరికీ కూడా శాసనసభలో మాట్లాడే అవకాశం కల్పించాలని కోరుకుంటూ, ఒక రోల్ మోడల్‌గా ఈ శాసనసభను నడిపించడంలో మీరు, అలాగే స్పీకర్‌గారు

చొరవ తీసుకోవాలని  కోరుకుంటున్నాం.   మీరు పుస్తకాలు బాగా చదువుతారనే విషయం మీ బయోడేటా ద్వారా  తెలుసుకున్నాం.  మీకు రూల్స్, రెగ్యులేషన్స్ బాగా తెలుసు కాబట్టి, వాటితోబాటుగా కన్వెన్షన్స్ ను కూడా ఫాలో అవుతూ , ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ సభను నడిపించాలని కోరుతున్నాం .   గత 12 వ శాసనసభ కాలంలో – ఈ సభ ఆధ్వర్యంలో  ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ నిర్వహించడం, అలాగే భారత రాష్ట్రపతి ఈ సభలో ప్రసంగించడం జరిగింది.  ఈ 13వ శాసనసభ సమయంలో కూడా  మీరు, అలాగే స్పీకర్‌గారి నాయకత్వంలో  అటువంటి  జాతీయాస్థాయి సెమినార్లు, కాన్ఫరెన్స్‌లు నిర్వహించి,  కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులకు అవగాహన కలిగేలా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాం .   మరొక చిన్న విన్నపం ఏమంటే –  మీరు డెప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన తర్వాత – వివిధ పార్టీలకు సంబంధించి ఈ హౌస్ వుంది కాబట్టి, మీరేమీ అనుకోనంటే, మీ మెడలో వున్న ఆ కాంగ్రెస్ పార్టీ కండువాను తీసేస్తే బాగుంటుందని నా పర్సనల్ అడ్వయిజ్.  అది ఆలోచించాలని కోరుతున్నాను.  ఇది నా పర్సనల్ రిక్వెస్ట్ మాత్రమే.  ఎందుకంటే మిమ్ములను చూసిన వెంటనే  “అందరివాడు” అనుకోవాలన్నదే  మా కోరిక .  మీరు మంచి భావాలు గల వ్యక్తి కాబట్టి, సభలో ఉన్నతమైన  సంప్రదాయాలు నెలకొల్పాలని కోరుకుంటూ, మీకు అంతా మంచి జరగాలని  కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్)ః  అధ్యక్షా,  13వ శాసనసభకు మీరు ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు  తెలంగాణా రాష్ట్ర సమితి తరపున  నేను హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను.   మిమ్ములను చూస్తుంటే నాకు కొంచెం ఈర్ష్య కలుగుతోంది, ఎప్పుడూ మీలో టెన్షన్ కనబడదు, ఎప్పుడూ మీలో చిరునవ్వు దూరం కాలేదు.   మీరు గతంలో ప్యానల్ స్పీకర్‌గా వుండి, ఆ కుర్చీలో కూర్చున్నపుడు, మాలాంటి కొత్త సభ్యులు ధైర్యంగా మాట్లాడే పరిస్థితి వుండేది.   నిజంగా ఈరోజు గర్వపడే విషయం ఏమంటే,  మీరు అలాగే స్పీకర్‌గారు – మీరిద్దరూ కూడా నిజాం  కాలంలో స్థాపించబడి ప్రసిద్ధిగాంచిన మా నిజాం కాలేజీలో విద్యను అభ్యసించారు.  అనేక మంది శాస్త్రవేత్తలు, రాజకీయ నాయకులకు చదువు నేర్పినటువంటి ఆ కాలేజీ నుంచి మీరు కూడా వచ్చారు కాబట్టి , మీకు విద్యార్థి దశ నుంచే దేశ రాజకీయాలపట్ల, ప్రజానీకం పట్ల అవగాహన వుందని నేను భావిస్తున్నాను.   సభలో శాసనసభ్యుల స్వేచ్ఛను కాపాడడం, గౌరవించడమంటే, ఈ రాష్ట్ర ప్రజలు మామీద బాధ్యలు మోపి, ఆశలు పెట్టుకున్నారు కాబట్టి ఆ స్వేచ్ఛను కాపాడిన వారవుతారు కాబట్టి ఆ గురుతరమైన బాధ్యతను మీరు నిర్వర్తిస్తారని భావిస్తున్నాను. ఈరోజు అందరూ అనుకుంటున్న విషయం ఏమంటే, గతంలో లాగా ఏదో అవగాహన లేని వారు ఈ సభకు రావడం లేదు.   అనేక మంది యువకులు, బాగా చదువుకున్న వారు, పారిశ్రామికవేత్తలు, ఈ దేశం పట్ల, రాజకీయాల పట్ల ఒక పాజిటివ్ దృక్పథం వున్నవారు, రకరకాల రంగాలలో నైపుణ్యం సంతరించుకున్నవారు ఈ సభలో  అడుగుపెడుతున్నారు.   ఈరోజు చాలా మంది శాసనసభ్యులు ఊర్లలోకి వెళితే టెన్షన్ ఎదుర్కొంటున్నారు కాబట్టి వారికి టెన్షన్ పోవాలంటే  ఈ చట్టసభలో ప్రజల సమస్యలు పరిష్కరించినపుడు మాత్రమే  వారు గౌరవంగా ముందుకు  వెళ్లే ఆస్కారం వుంది.   ఇంతకు ముందు అనుకున్నట్లుగా 147 మంది కొత్తగా శాసనసభ్యులుగా ఎన్నికై  వచ్చారు కాబట్టి , మా శాసనసభ్యులు మా సమస్యలను శాసనసభలో ప్రస్తావిస్తున్నారనే నమ్మకం ప్రజలకు కలిగేలా, శాసనసభ్యుల పట్ల ప్రజలలో గౌరవం పెంచే బాధ్యత యువకులైన మీపై వుందనే విషయాన్ని గుర్తు చేస్తూ,  ఆ బాధ్యతను నెరవేర్చాలని మనవి చేస్తున్నాను.

E.8.50

ఇందులో సంఖ్య ముఖ్యం కాదు, క్వాలిటీ ముఖ్యం . ఎవరైతే ప్రజా సమస్యలను ప్రతిబింబించే విధంగా పని చేస్తారో వారికి తప్పకుండా అవకాశం కల్పించి ఈ శాసనసభ ఔన్నత్యాన్ని, గౌరవాన్ని కాపాడతారని కోరుకుంటున్నాను. ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, అతి చిన్న వయస్సులోనే డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

جناب سید احمد پاشاہ قادری: جناب ڈپٹی اسپیکر صاحب ! بڑی خوشی کی بات ہے کہ آج تیرھویں اسمبلی کے ڈپٹی اسپیکر کی حیثیت سے آپ کا انتخاب ہوا۔ ایک سیاسی گھرانے سے آپ کا تعلق ہے۔ این بھاسکر راؤ صاحب بھی سیاسی خدمات میں اپنا ایک نمایاں مقام رکھتے ہیں۔ ویسے بارھویں اسمبلی میں بھی آپ نے پینل اسپیکر کی حیثیت سے ہاؤز کو چلایا ہے۔ وہ ریکارڈ بھی ہمارے سامنے ہے کہ آپ نے بہت حسن وخوبی سے اس عہدے کو نبھایا ہے۔ آپ کافی تجربہ کار اور صلاحیتوں کے حامل ہیں، اور پھر ایوان کے لئے یہ بھی خوشی کی بات ہے کہ اسپیکر اور ڈپٹی اسپیکر دونوں ہی ممتاز کھلاڑی ہیں۔ یقیناً نظام کالج سے دونوں کے فارغ ہونے پر اور دونوں کے انتخاب کی جو یکسانیت آرہی ہے، وہ باعثِ مسرت ہے۔ میں ایم۔آئی۔ایم۔ پارٹی کی طرف سے آپ کو مبارکباد پیش کرتا ہوں اور توقع کرتا ہوں کہ آپ پچھلے پانچ سال کی طرح آئندہ بھی بہت ہی حسن وخوبی سے ایوان کو چلائیں گے، اور ایم آئی ایم پارٹی آپ کے ساتھ مکمل تعاون کرے گی۔ شکریہ۔

శ్రీ జి . కిషన్ రెడ్డి(అంబర్‌పేట); అధ్యక్షా, మీరు యువకుడిగా, విద్యావంతుడిగా నవ్వుతూ మాట్లాడే మీరు డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నిక కావడం హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను. ఈ రోజు దేశంలో కాని, ప్రపంచంలో కాని యువకుల పాత్ర రోజు రోజుకు పెరుగుతున్న విషయం అందరికీ తెలుసు. గతంలో స్పీకర్‌గా పనిచేసిన సురేష్ రెడ్డిగారి నేతృత్వంలో ఏర్పడిన వైల్డ్ లైఫ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ ప్రొటెక్షన్ కమిటీలో మీరు విశేషమైన పాత్ర పోషించారు. ప్రపంచంలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజా ప్రతినిధులకు ఉపయోగపడే విధంగా మీరు చేస్తున్న కృషి చాలా సంతోషదాయకం . మీరు గత అసెంబ్లీలో మీ నియోజక వర్గానికి సంబందించిన సమస్యల పరిష్కారం కోసం సామాజిక భౌగోళిక సమస్యలపై తయారుచేసిన సాఫ్ట్‌వేర్ అందరికీ ఇవ్వాలనే ప్రయత్నం చేశారు. అది విజయ వంతం కాకపోయినా మీరు చేసిన కృషి ప్రశంసనీయం . గతంలో మీరు మెంబర్‌గా ఉన్నారు, ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ అయ్యారు . కాబట్టి సభలో ఉన్న ప్రజాప్రతినిధులందరికీ ఆసాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తీసుకురావాలి. శాసనసభ్యుల నియోజక వర్గాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి సంబంధించి, కార్యకర్తలకు సంబంధించి, రాజకీయ పార్టీలకు సంబంధించిన సమాచారాన్ని మీకున్న పరిజ్ఞానంతో అందులో పొందుపరిచే విధంగా ఆ సాఫ్ట్‌వేర్‌ను డెవలప్ చేసి శాసనసభ్యులందరికీ ఉపయోగపడే విధంగా చేయాలని కోరుతున్నాను.

మీ ప్రోద్బలంతో ఒక ఎమ్‌బిఎ స్టూడెంట్‌ను అన్ని నియోజక వర్గాలలో ఇస్తామని గతంలో స్పీకర్‌గారు, మీరు కృషి చేసి ఒక పథకాన్ని ప్రారంభించారు. కాని సమయం తక్కువగా ఉండడం వల్ల అది ఇంప్లిమెంట్ కాలేదు. మనం ప్రజాప్రతినిధులుగా ఉన్నాము. ఈ టెక్నాలజీ అనుభవంతో వచ్చే ఐదు సంవత్సరాలలో శాసనసభ్యులందరూ కంప్యూటర్ నేర్చుకునే విధంగా ప్రయత్నం చేయాలి. గతంలో మాకు కంప్యూటర్‌ఇచ్చారు. అదే విధంగా ఇప్పుడు కొత్తగా వచ్చిన వారికి కూడా కంప్యూటర్ ఇవ్వాలని కోరుతున్నాను. ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరికీ తెలిసేలా చేయాలని కోరుతున్నాను. ఆ దిశగా మీరు ప్రయత్నం చేయాలి. నియోజక వర్గానికి సంబంధించిన ప్రజల ఆశలు పెరుగుతున్నాయి. నేను ఎమ్.ఎల్.ఎ . అయిన తరువాత నియోజక వర్గంలో తిరుగుతుంటే ప్రజలు వచ్చి మీరు ఎమ్.ఎల్.ఎ. అయ్యారు, మాకు టి.వి. ఎప్పుడిస్తారని అడుగుతున్నారు. అంటే ప్రజలు ఆ రకమైన ఎక్స్‌పెక్టేషన్స్‌తో ఉన్నారు.

(అంతరాయం)

మనం ఇచ్చిన హామీలను ప్రశ్నించే పరిస్థితిలో ప్రజలు ఉన్నారని తెలియ చేస్తున్నాను. ప్రజలకు అన్ని రకాలుగా ఈ శాసనసభ సచివాలయం ద్వారా డిప్యూటీ స్పీకర్‌గా మీ సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నాను. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రముఖపాత్ర పోషించాలి. ఆ దిశగా మీరు ముందుకు పోవాలని , మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, పదమూడవ శాసన సభలో ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. మీకు ఈ బాధ్యత కొత్త కాదని అనుకుంటున్నాను. గత ఐదు సంవత్సరాలుగా స్పీకర్‌గారి తరువాత ఎక్కువ సమయం ఆ సీటులో కూర్చుని సభా వ్యవహారాలను ప్యానెల్ స్పీకర్‌గా మీరు సమర్థవంతంగా నిర్వహించారు. సాయంత్రం జరిగే సెషన్‌లో ప్రభుత్వ బిల్సు ఉన్నప్పుడు 95 శాతం మీరే అధ్యక్ష స్థానంలో ఉన్నారు. మొదటి సారి శాసనసభ్యులుగా ఎన్నిక అయినా బాగా చదివేటువంటి అలవాటుతో లైబ్రరీ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఆ నేపథ్యంలో ఈ అసెంబ్లీ యొక్క పూర్వపరాలు బాగా జీర్ణించుకున్నారు. గతంలో మీరు సభ నిర్వహించే తీరు మాకు చాలా ఆశ్చర్యం వేసింది. ఒక ప్రక్క ప్రతిపక్షాన్ని, ప్రభుత్వాన్ని కూడా గాడి తప్పుతున్న సందర్భాలలో సరైన మార్గంలో పెట్టడానికి మీరు బాగా ప్రయత్నం చేశారు. చాలా అనుభవం ఉన్న వారు సైతం ఇవ్వలేని సలహాలు ఇచ్చినప్పుడు Now we really feel proud of it. అటువంటి మీరు డిప్యూటీ స్పీకర్ కావడం చాలా సంతోషం . గౌరవ ముఖ్యమంత్రిగారికి గతంలో కూడా చెప్పాను. సరైన స్థానంలో సరైన వ్యక్తిని నిర్ణయించడంలో ముఖ్యమంత్రిగారు మిమ్ములను డిప్యూటీ స్పీకర్‌గా ప్రతిపాదించడం జరిగింది.

ఉ.9.00

అన్ని రాజకీయ పార్టీలు మిమ్మల్ని ఏకగ్రీవంగా ఉపసభాపతిగా ఎంపిక చేయడం చాలా సంతోషకరమైన విషయం. ఈ అయిదు సంవత్సరాలు ఈ రాష్ట్రానికి మరొక కీలకమైన ఘట్టమని ప్రతిఒక్కరం భావిస్తున్నాము. ఇతర రాజకీయపార్టీలు కూడా, రోజూ వస్తున్నటువంటి స్టేట్‌మెంట్స్ ప్రకారం, వాళ్ల రెవ్యూల ప్రకారం రియలైజ్ అవుతున్నారని భావిస్తున్నాము. ఈ సభ ద్వారా మంచి డైరెక్షన్స్ ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతిపక్షాలకు వాళ్ల అభిప్రాయాలను తెలపడానికి అవకాశాలు ఇవ్వాలని అదే విధంగా ప్రభుత్వం కూడా ప్రజలకు ఏదైనా చెప్పదలచుకుంటే, దానిని సరైన రీతిలో తెలిపేవిధంగా ప్రభుత్వం యొక్క వాణిని వినిపించడానికి ఈ సభ ద్వారా అవకాశం ఇవ్వాలని దానిని బ్యాలెన్స్ చేసే బాధ్యత మీరు తిసుకుంటారని ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను. దాదాపు సగం మంది మొదటిసారి ఎం.ఎల్.ఏలుగా ఎన్నికైన సభ్యులు అన్ని పార్టీలలో ఉన్నారు. నేను 1989లో మొదటిసారి శాసనసభ్యునిగా ఎన్నికైనప్పుడు సభలో మాట్లాడడానికి మంచి అవకాశాలు వచ్చేవి. సభలో మాట్లాడడానికి ఎంత ఎక్కువ అవకాశం వస్తే అంత ఎక్కువగా పొలిటికల్‌గా ఎదగడానికి దోహదపడుతుందని విశ్వసిస్తున్నాను. మొదటిసారి ఎన్నికైన శాసనసభ్యులు వెనుకవైపు కూర్చుంటారు కాబట్టి వాళ్లకు మాట్లాడడానికి ఎక్కువ అవకాశాలు కల్పించాలని వాళ్ల తరపున నేను ప్రత్యేకంగా కోరుకుంటున్నాను. వాళ్లకు మాట్లాడడానికి అవకాశం ఇస్తే మాకంటే బాగా మాట్లాడతారు, వాళ్ల అభిప్రాయాలను స్వేచ్ఛగా చెప్పే అవకాశం ఉంటుంది. ఈ 13వ శాసనసభ బాగా జరగాలని, ప్రజాస్వామ్యానికి, ప్రజలకు బాగా ఉపయోగపడే రీతిలో ఉండాలని ఆ విధంగా మీరు ప్రయత్నించాలని కోరుతున్నాను. ఆ విధమైన వాతావరణం ఏర్పడడానికి మా

తరపున సంపూర్ణ సహకారాలుంటాయని తెలుపుతున్నాను. మిమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ .. I wish you a bright future and all the best.

శ్రీ కె.సాంబశివరావు(కొత్తగూడెం): అధ్యక్షా, 13వ శాసనసభకు డిప్యూటి స్పీకర్‌గా ఎన్నికైన మీకు కమ్యూనిస్ట్ పార్టీ తరపున అభినందనలు తెలియజేస్తున్నాను. మీరు నాకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కూడా తెలుసు. సౌమ్యులు, విద్యావంతులు, యువకిశోరం అయిన మీరు తక్కువ వయసులోనే శాసనసభ నియమ నిబంధనలను తెలుసుకున్నారు. మీరు మేధావి. మా ఖమ్మం జిల్లాలో మీ తండ్రి గారికి, మీకు అభిమానులు ఇప్పటికీ ఉన్నారు. ఇప్పటికే చాలా మంది వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా రెండు, మూడు అంశాలను ప్రస్తావించదలచుకున్నాను. ముఖ్యంగా, నిన్న మీరు నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడు నాతోబాటు మా మల్లేష్ గారు కూడా వచ్చారు. ఇతర పార్టీలు అనే ఫీలింగ్ లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం అక్కడ కనబడింది. సోదరభావం కనబడింది. అదే సోదరభావం ఈ అసెంబ్లీలో కనబడడానికి స్పీకర్ గారు, మీరు కృ షి చేయాలని కోరుతున్నాను. డిప్యూటి స్పీకర్‌గా ఎన్నికైన మీరు ఈ విషయంలో సఫలీకృతం అవుతారని ఆశిస్తున్నాను. నేను మొదటిరోజు సమావేశాన్ని చూసాను. అశోక్‌గజపతి రాజు గారు మాట్లాడుతుంటే అటువైపు నుండి రన్నింగ్ కామెంట్రీ, రోశయ్య గారు మాట్లాడుతుంటే ఇటువైపు నుండి రన్నింగ్ కామెంట్రీ చేస్తున్నారు. ఈ విధమైన పద్ధతి కొనసాగుతుంది. ప్రజలు ఓట్లు వేసి మనల్ని ఇక్కడికి తీసుకొచ్చారు. శాసనాలు, చట్టాలు చేయడానికి మేధస్సును ఉపయోగించాలని కోరుతున్నాను. మరొక రూపంలో ఆ మేధస్సును ఉపయోగిస్తున్నారు. నేను కొత్తగా వచ్చాను. కాని, రాజకీయాలలో నాకు అనుభవం ఉంది. ఇక్కడ మాట్లాడడానికి అందరికీ సమాన అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నాను. మీరు మాట్లాడడానికి అవకాశం ఇవ్వకపోతే మీ అటెన్షన్‌ని డ్రా చేసి ప్రెస్, మీడియా ద్వారా ఫోకస్ అవడానికి ప్రయత్నం చేస్తాము. కొత్త సభ్యులకు అవకాశం ఇవ్వండని రఘువీరారెడ్డి గారు చెప్పారు. పాత సభ్యులు ఇప్పటికి ఎన్నిసార్లు అసెంబ్లీలో మాట్లాడారో తెలియజేయాలి. ప్రజలు వారి సమస్యల గురించి మాట్లాడడానికి మనకు ఓట్లు వేసి గెలిపించి, ఇక్కడికి పంపించారు. పాతవారితో బాటు, కొత్తవారికి కూడా ఒకే సిస్టమ్‌ను evolve చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. 294 మంది శాసనసభ్యులకు సంవత్సరానికి కనీసం రెండు సార్లైనా మాట్లాడే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. అందుకు బి.ఏ.సి ద్వారా లేక మరొక పద్ధతి ద్వారా అయినా సరే ఒక పథకాన్ని రూపొందించాలని నా అభిప్రాయం. కొత్త సభ్యులకు క్లాసులను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. 13వ శాసనసభకు, స్పీకర్, డిప్యూటి స్పీకర్ అయిన మీరు ఇద్దరూ యంగ్‌స్టర్సే. ఆదర్శవంతంగా ఈ సభను నడపాలని కోరుతున్నాను. గత శాసనసభలో ప్రతిపక్షాలు తక్కువగా ఉండేవి. 1983 తరువాత శాసనసభలో మార్పులు వచ్చాయి. అందరి భావాలను స్వీకరించాడానికి ప్రయత్నం చేస్తూ కొత్తపద్ధతిలో, హుందాతనంగా ఈ శాసనసభను నడపాలని కోరుతున్నాను. మేము కూడా మీకు సహకరించాలి. ఎన్నడూ లేని విధంగా 1983కి పూర్వం శాసనసభ ఏ విధంగా ఉందో ఆ విధమైన పూర్వ వైభవాన్ని తీసుకురావాలని అందుకు మీరు, సభాపతి గారు కృషి చేసి విజయవంతం అవ్వాలని కోరుతున్నాము. అందుకు మా సహాయసహకారాలుంటాయని తెలుపుతున్నాను. మేము నలుగురం సభ్యులము, సి.పి.ఐ. (యం) పార్టీ నుండి ఒకరు ఉన్నారు. కిషన్‌రెడ్డి గారు చెప్పినట్లు అందరి అభిప్రాయాలను వ్యక్తపరచడానికి అవకాశాలు ఇవ్వాలని కోరుతూ మా సహాయసహకారాలు మీకు అందిస్తుంటామని, మరొకసారి మీకు అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.9.10

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగుడా): అధ్యక్షా, పదమూడవ శాసనసభకు ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి మీకు మా సిపిఐ(ఎమ్) పార్టీ వైపు నుంచి ప్రత్యేకమైన అభినందనలు, శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. మీకు ఆ సీట్లో కూర్చోవడం ఇప్పుడు కొత్తేమీ కాదు. గత 5 సంవత్సరాలుగా ప్యానెల్ స్పీకర్గా మీరు అక్కడ కూర్చున్నప్పుడు మేము వెనక కూర్చుని అనుకునే వాళ్లం, మనోహర్ గారు మంచి కళాకారులు, క్రీడాకారులు. ఆయన ఆ సీట్లో కూర్చోవడం ఈ సభకు, ఆ సీటుకు కళ వచ్చే విధంగా కనిపిస్తున్నది. మీరు ఎప్పుడో ఒకప్పుడు స్పీకర్ అయ్యే అవకాశాలు ఉన్నాయని మేము కొంత మంది మిత్రులం వెనుక కూర్చుని అనుకునేవాళ్లం. ఈ సందర్భంగా మీరు డిప్యూటీ స్పీకర్గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషదాయకం. గత 5 సంవత్సరాల కాలంలో మనం శాసనసభ నడిచిన తీరును చూస్తే ప్రజలు మెచ్చే విధంగా, నచ్చే విధంగా జరగలేదు. జీరో అవర్లన్నీ జీరోలు అయిపోయాయి, క్వశ్చన్ అవర్లు మొత్తం నడిచిన పరిస్థితి లేదు. ఏ సమస్యలు ఇక్కడ ప్రస్తావనకు తీసుకుని వచ్చినా దాని పైన సమగ్రమైన చర్చ జరిగే అవకాశం లేకుండా పోయింది. ప్రజలు బయట నుంచి చాలా అసహ్యించుకున్నారు. మీరు గానీ, స్పీకర్ గారు గానీ, అటు గౌరవ మంత్రుల వైపు నుంచి గానీ, ఇటు ప్రతిపక్షాల వైపు నుంచి గానీ హద్దులు మీరి మాట్లాడినప్పుడు ఖచ్చితంగా బ్రేక్ చేయాలి. ఏ స్థాయిలో ఉన్న వారైనా వారి లిమిట్స్ దాటి, వారి స్థాయికి మించి హద్దులు దాటి మాట్లాడినట్లైతే దాని వల్లనే సమస్యలు వస్తున్నాయి. మీరు అప్పుడు అది చేయలేదా? ఇప్పుడు ఇది చేయలేదా అని వ్యక్తిగతమైన ఆరోపణలు, ధూషణలు వచ్చినప్పుడు సభ మొత్తం యుద్ధ వాతావరణం వచ్చి సభ నడవని పరిస్థితి, వాయిదా వేయవలసిన పరిస్థితులు వచ్చాయి. కాబట్టి అధికార పక్షం నుంచి గానీ, ప్రతిపక్షాల వైపు నుంచి మన లిమిట్స్లో మనం ఏ అంశాలను ఇక్కడ రెయిజ్ చేయాలో....... ప్రభుత్వం నుంచి జరిగే లోపాలను ఎత్తి చూపడమే ఖచ్చితంగా ప్రతిపక్షాల బాధ్యత. ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలను అందరం సమర్థిస్తాం. లోపాలు ఉంటే ఎత్తి చూపుతాం. దాని కొరకే సభకు వచ్చేది, ఇక్కడ మాట్లాడుకునేది.

గౌరవ మంత్రులు గానీ, ప్రతిపక్షాల నుంచి గానీ ఎవరు లిమిట్స్ దాటి వ్యవహరించినా కూడా మీరు గానీ, స్పీకర్గారు గానీ వెంటనే దాన్ని బ్రేక్ చేసే పరిస్థితి ఉండాలి. వాళ్లు పెద్దవాళ్లు కదా, మేము ఏమన్నా అంటే వాళ్లేమన్నా అనుకుంటారని అనుకోకూడదు. మీరు ఆ సీట్లో కూర్చున్న తరువాత అందరికీ పెద్దవాళ్లు మీరు. ముఖ్యమంత్రి గారిని కూడా మీరు ఆగండంటే ఆగే పరిస్థితి ఉంటుంది. కాబట్టి హుందాతనంగా ఈ 13వ శాసన సభ సమావేశాలు జరగాలని, జరుగుతాయని భావిస్తున్నాం. అటు నుంచి గానీ, ఇటు నుంచి గానీ సభలో కొంత మార్పు వచ్చినట్లు కనిపిస్తున్నది. టీములు కూడా సమవుజ్జీలుగా ఉన్నాయి. అధికార పక్షం నుంచి గానీ, ప్రతిపక్షాల నుంచి కొద్దో గొప్పో తేడాలున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఈ సభ హుందాతనంగా నడిపిస్తే పాలక పక్షం మీద గౌరవం పెరుగుతుంది. నడిపించిన మీకు గౌరవం పెరుగుతుంది. ప్రతిపక్షాల నుంచి కూడా అనేక విషయాలు ప్రస్తావనకు తీసుకుని రావడానికి అవకాశం ఉంటుంది. అయితే తమరికి ఒక సూచనేమంటే మేము పోయిన సారి చూశాం, మీరు నవ్వుతూనే మైకులు కట్ చేస్తారు. బిల్లుల మీద గానీ, కొన్ని అంశాల మీద గానీ మాట్లాడుతున్నప్పుడు మీరు అవకాశం ఇవ్వాలి. కొన్ని విషయాలు చెబుతున్నప్పుడు చెప్పే దాన్ని బట్టి మీరు సమయం ఇవ్వాలి. చెప్పిందే చెబుతూ, అవసరం లేనిది చెబుతుంటే కట్ చేయండి, అవసరం ఉన్నదీ సమాజానికి పనికి వచ్చేది, ప్రజలకు పనికి వచ్చే విషయాలు, బిల్లుల మీద, కొన్ని సమస్యల మీద మాట్లాడుతున్నప్పుడు మీరు అవకాశమివ్వాలి గానీ నవ్వుతూనే మీరు మైక్ కట్ చేస్తే మేము కోపం తెచ్చుకునే పరిస్థితులు కూడా ఉంటాయి. ఆ రకంగా కాకుండా దయచేసి అందరికీ అవకాశం ఇవ్వండి. చిన్న పార్టీ, పెద్ద పార్టీ ఎంత సంఖ్య అనేది చూడకుండా అందరికీ అవకాశం కల్పించండి.

తరువాత అసెంబ్లీ కమిటీలను తమరు గానీ, స్పీకరు గారు గానీ రెవ్యూ చేయాలి. కమిటీలు వేస్తున్నారు, వదలి వేస్తున్నారు. కమిటీ సమావేశాలు జరుగుతున్నాయా? లేదా కమిటీలను ఛైర్మన్లే నడిపిస్తున్నారా లేదా మొక్కుబడిగా నడుస్తున్నాయా? కమిటీల యొక్క ఫంక్షనింగ్ కూడా సక్రమమైన పద్ధతిలో నడిపిస్తే దాని వలన కూడా ఫలితాలు ఉంటాయి. కాబట్టి రాబోయే 5 సంవత్సరాల కాలంలో హుందాతనంగా, చాలా పద్ధతి ప్రకారంగా అధికార పక్షం గానీ, ప్రతిపక్షాలు గానీ మాట్లాడారు, చాలా సమస్యలు ప్రస్తావనకు వచ్చాయి అనే భావన వచ్చే విధంగా లిమిట్స్ దాటి ఎవరూ మాట్లాకుండా ఉండేలా సభను నడపాలి. పోయిన సమావేశాల్లో మేము స్పీకర్‌గారికి చెప్పాము. మేము గతంలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒకరోజు ఈ సభ నడిచే తీరుపైన ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని పెట్టండి, ఎవరి సభ్యులను ఆ పార్టీ వాళ్లు కంట్రోల్ చేసుకోవాలి, రన్నింగ్ కామెంటరీ సరియైనది కాదని చెప్పడం జరిగింది. దానికి స్పీకర్‌గారు కూడా అంగీకరించారు. మీరూ, స్పీకర్ గారు ఇద్దరు కలసి సభను నడిపించే విషయంలో, కమిటీలను నడిపించే విషయంలో హుందాతనంగా, గౌరవంగా రాబోయే 5 సంవత్సరాల కాలంలో నడిపిస్తారని ఆశిస్తూ, మీకు ఆ శక్తి ఉన్నది, బాగా చదువుకున్న వాళ్లు కాబట్టి ఆ రకంగా నడిపిస్తారని ఆశిస్తూ మరొకసారి మీకు ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియచేస్తూ అందరికీ అవకాశం కల్పిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.ఎన్.జయప్రకాశ్ నారాయణ (కూకట్‌పల్లి): అధ్యక్షా, నిన్న మధ్యాహ్నం ప్రభుత్వ చీఫ్‌విప్ మల్లు భట్టి విక్రమార్క గారు నాకు ఫోన్ చేసి మీరు మనోహర్ గారి పేరును ప్రతిపాదిస్తారా అని అడిగారు. నేను వెంటనే సమాధానంగా "ప్రతిపక్షాలకు ఉపసభాపతి ఇస్తే బాగుంటుందని నేనే సూచించాను కాబట్టి నేను ప్రతిపాదించడం మర్యాదగా ఉండదని" అంటే ఆయన వెంటనే చెప్పారు, "లేదండి ప్రతిపక్షం వారే ప్రతిపాదించారు. వారే సంతకం పెడితే మీకు అభ్యంతరం ఏమిటని." అప్పుడు రాజును మించిన రాజభక్తి ఏమిటని, నేను వెంటనే సంతకం పెట్టాను. మరి రెండు పక్షాలను కలపటంలో మీలో మ్యాజిక్ ఉందో లేక సభా నాయకులు, ప్రతిపక్ష నాయకులు హుందాగా, గతాన్ని విస్మరించి సభను సరిగా నడుపుదామని ఆలోచించారో? ఏది జరిగినా చాలా మంచి పరిణామం. ఏకగ్రీవంగా అన్ని పక్షాల మద్దతుతో ఎన్నికైన మీకు అభినందనలు తెలియచేస్తున్నాను. ఈరోజు సభాపతి గానీ, మీరు గానీ ఇద్దరూ కూడా మా అందరితో పోలిస్తే యువకులు. అంటే ఈ సమాజంలో కొత్త తరానికి ప్రతినిధులు. ఈ పాత రాజకీయం, ఈ ద్వేషపూరిత రాజకీయం, ఒకరిని ఒకరు తిట్టుకోవడమే రాజకీయం అనుకుంటున్న పరిస్థితి నుంచి బయటపడి మనందరం ఒకే లక్ష్యం కోసం, ఒకే రాజ్యాంగం కోసం ఉన్నామన్న విషయాన్ని నిరంతరం మా అందరికీ గుర్తు చేస్తూ ప్రజల ఆశలను నెరవేర్చటంలో ఈ సభ్యులకు, ప్రభుత్వానికి అన్ని పక్షాలు సహకరిస్తారనే విశ్వాసం మా అందరికీ ఉంది. మీకు వయస్సు ఎక్కువ లేకపోయినా ఈ సభలో అనుభవం, అన్ని పక్షాలను కలిపి ఉంచే చాకచక్యం మీలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ అనుభవం ఈ సభ సరైన నిర్వహణకు ఉపయోగిస్తుందని ఆశిస్తూ, మీకు ఈ సభా నిర్వహణలో తృప్తి కలగాలని మనసారా కోరుకుంటూ మిమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు, అన్ని పక్షాలను కలిపినందుకు మరొకసారి మనసారా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈరోజు మీరు డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైనందుకు గుంటూరు జిల్లా శాసనసభ్యులందరి తరఫున మిమ్మల్ని అభినందిస్తున్నాను. రెండో విషయం ఏమిటంటే ఉపసభాపతిగా మీ పేరు నిర్ణయం చేసినందుకు ముఖ్యమంత్రి గారిని అభినందించ వలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. తెనాలి నియోజకవర్గం ఎంతో పేరు, ప్రఖ్యాతులు ఉన్న నియోజక వర్గం. ఆలపాటి వెంకట్రామయ్య గారు, ఆలపాటి

ఇంద్ర గారు, మీ నాన్నగారైన భాస్కరరావు గారు మొదలైన చాలా మంది ప్రధానమైన వ్యక్తులు ఈ నియోజక వర్గం నుంచి గెలిచిన వారే. మధ్యలో కొంత పొరపాటు జరిగినప్పటికీ కూడా మీరు శాసనసభకు పోయిన సారి ఎన్నికైనారు, ఈసారి కూడా ఎన్నికైనారు. అది డీలిమిటేషన్ వలన కొంత లాభం చేకూరిందనే విషయం మీకు మనవి చేస్తున్నాను. ఇంకొక విషయం నేను కూడా చాలా చిన్న వయస్సులో శాసన సభ్యుడిగా ఎన్నికైనాను. 1967లో శాసన సభకు ఎన్నికైనప్పుడు సభలో నేనే చిన్నవాణ్ణి. 28 సంవత్సరాలకు శాసన సభలో సభ్యుణ్ణి అయ్యాను. నేను ప్యానెల్ స్పీకర్‌గా కూడా 5 సంవత్సరాలు పని చేశాను. ఆనాటి శాసనసభ వేరు, ఈనాడు ఉన్న శాసనసభలో ఉన్న ప్రత్యర్థులు వేరు. ఏదిఏమైనప్పటికీ మనం నిర్ణయాలు చేసేటప్పుడు నిష్పక్షపాతంగా చేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం అయినా సరే, ప్రతిపక్షమైనా సరే. అప్పుడే గౌరవ సభాపతి స్థానానికి గానీ, ఉపసభాపతి స్థానానికి గానీ గౌరవం ఉంటుందనే మాటను మనవి చేస్తున్నాను. సభాపతి అయినా, ఉపసభాపతి అయినా శాసనసభను నడపించాలంటే ప్రతి శాసనసభ్యుని యొక్క సహకారం కూడా చాలా అవసరం. ప్రతి శాసనసభ సభ్యుడికి క్రమశిక్షణ అవసరమనే మాటను కూడా మనవి చేస్తున్నాను. చట్టాలు ఉన్నాయి, రూల్స్ ఉన్నాయి. ఈ రూల్స్‌కి భిన్నంగా నడవటమంటే మనం ఆత్మవంచన చేసుకోవటమేనని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా నేను మనవి చేయదలచుకున్నది టైమ్ ఫ్యాక్ట్ చాలా ఇంపార్టెంట్. ఈ విషయాన్ని గురించి కొంత మంది వ్యతిరేకించవచ్చు. కానీ ఆనాడు మేము స్పీకర్ నుంచి ప్యానెల్ స్పీకర్ వరకు ఖచ్చితంగా 1.30 గంటలు కాగానే బెల్ కొట్టేసేవాళ్లం. House is adjourned for tomorrow అనే వాళ్లం. ఆ విధంగా ఖచ్చితమైన పద్ధతిలో సభ నడిచిందనే మాటను మీకు మనవి చేస్తున్నాను.

ఉ.9.20

ఈ టైం ఫ్యాక్టర్ కూడా దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరముందని మీకు మనవి చేస్తున్నాను. రెండవది, స్పీచెస్‌కు సంబంధించి, డౌంఋఘ్టుజజ్జీ ఞ్టజ్చి జీర్ఘు జూజీర్ఘుజ్జీ జౌట ఛ్ర్ఫిటఢ్ఘౌఫీడ ఆ విధంగా ఫిక్స్ చేసిన సమయానికి బెల్లు కొడితే కూర్చునే సాంప్రదాయాన్ని కూడా మనం నేర్చుకోవాల్సిన అవసరముందని కూడా నేను మనవి చేస్తున్నాను. మూడవది, శాసనసభలో ఎథిక్స్ కమిటీ అనండి, ఇంకొకటి అనండి కొత్తగా మనం రూల్స్ ఫ్రేం చేసుకున్నాం. శాసనసభలో షౌటింగ్ పనికిరాదు, ప్లకార్డులు ప్రదర్శించడం పనికిరాదు, గోల చేయడం పనికిరాదు, ఈల వేయడం పనికిరాదు అనేటువంటి నిబంధనలను తు.చ. తప్పకుండా అమలుపరచవలసిన బాధ్యత మనందరి మీద వుందని మనవిచేస్తున్నాను. అశోక్ గజపతిరాజు గారు దీని విషయంలో ఒప్పుకుంటారని అనుకుంటున్నాను. అందువల్ల, నేను మనవి చేసేదేమంటే శాసనసభ సవ్యంగా నడవాలంటే, మనం ప్రమాణం చేసాం కాబట్టి, ఆ రూల్స్‌లో వున్నటువంటి నిబంధనలకు కట్టుబడి వుండాలనే ఆలోచన వున్నట్లైతే బాగుంటుందనేటువంటి అభిప్రాయం మాకున్నది. ఏదేమైనా కూడా చిన్న వయస్సులో ఆనాడు 2004లో డి.శ్రీనివాస్ గారు అధ్యక్షులైనారు, వెంటనే మిమ్మల్ని సెక్రటరీగా వేసినారు. నేను అప్పుడే చెప్పాను – You are going to become an MLA in 2004. అందువల్ల దేనికైనాసరే అదృష్టం కూడా వుండాలి. అదృష్టం కలిసివస్తుంది, మీకు కలిసి వచ్చింది కూడా. తరువాత, మిత్రులు శ్రీ రఘువీరారెడ్డి గారు కూడా చెప్పారు. ప్యానల్ ఛైర్మన్‌గా వుండి, మొదటిసారి ఎన్నికైన తరువాత సమర్థవంతంగా శాసనసభా కార్యక్రమాలను నడిపించే విషయంలో దిట్ట అనే పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారనే విషయాన్ని కూడా మనవి చేస్తున్నాను.

ఈ సందర్భం విషయానికి వస్తే, తెలంగాణావాదికి గనుక స్పీకర్ పదవి ఇచ్చేట్లైతే, ఖచ్చితంగా డిప్యూటీ స్పీకర్ పదవిలో మన నాదెండ్ల మనోహర్ ఉంటే బాగుంటుందని నేను మిత్రుల దగ్గర అనడం జరిగిందని కూడా

మనవి చేస్తున్నాను. ఎవరు స్పీకర్ అయినా కాకపోయినా, మీరు డిప్యూటీ స్పీకర్ అయినందుకు మా గుంటూరు జిల్లా ప్రజల తరపున, శాసన సభ్యుల తరపున హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తూ, ఏ నమ్మకంతోనైతే ముఖ్యమంత్రి గారు డిప్యూటీ స్పీకర్‌గా మిమ్మల్ని పెట్టారో, పాలకపక్షంగాని, ప్రతిపక్షాలు గాని విశ్వాసముందని ఏకగ్రీవంగా ఎన్నికచేసారో, దానికి అనుగుణంగా ఉన్నతమైన నిర్ణయాలు చేస్తూ, ఉన్నతమైన స్థానానికి గౌరవం సంపాదించవలసిందిగా నేను కోరుకుంటూ, మరొక్కసారి మిమ్మల్ని ఎన్నుకున్నందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కొండా సురేఖ : అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా.......

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ పి. మహేందర్‌రెడ్డి గారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని తమ స్థానం వద్ద నిలబడి ఉపసభాపతిని అభ్యర్థించసాగారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : అవకాశం ఇస్తాను కూర్చోండి...

శ్రీ పి. మహేందర్‌రెడ్డి (తాండూరు): అధ్యక్షా, మీరు ఆ కాంగ్రెస్ కండువాను తీసివేస్తే బాగుంటుంది.

శ్రీమతి కొండా సురేఖ : అధ్యక్షా, డిప్యూటీ స్పీకర్‌గా మీరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు ముందుగా హృదయపూర్వకమైన అభినందలు తెలియజేస్తూ.....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కూర్చోండి (శ్రీ పి. మహేందర్ రెడ్డి గారిని ఉద్దేశించి)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా ఒకటి... శాసన సభలో డ్రెస్ కోడేమీ లేదు. ఒక్కొక్కరు వారికిష్టమొచ్చినటువంటిది అంటే కండువా కానివ్వండి లేకపోతే మరొకటో వేసుకొని వస్తున్నారు...

డా. నాగం జనార్థనరెడ్డి (నాగర్‌కర్నూల్): రోశయ్య గారూ... స్పీకర్ గారి ఛైర్లో కూర్చుని చెప్పండి.

శ్రీ కె. రోశయ్య : మీరు అక్కడ కూర్చుని మాట్లాడకుండా వుంటే చాలు జనార్థనరెడ్డి గారూ...

డా. నాగం జనార్థనరెడ్డి : మీరు (శ్రీ కె. రోశయ్య గారిని ఉద్దేశించి) రూలింగ్ ఎట్లా ఇస్తారు? ఇది మంచిది కాదు.

శ్రీ కె. రోశయ్య : వారు (శ్రీ పి.మహేందర్‌రెడ్డి గారు) రూలింగ్ ఇస్తారా? మీ వెనకున్నటువంటాయన రూలింగ్ ఇస్తాడా? సార్... సభను మొత్తాన్ని, సజావుగా నడిచేదాన్ని చెడగొట్టడానికి ఒక్కరు చాలు.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

సార్... నేనేం మనవిచేస్తున్నానంటే, డ్రెస్ కోడ్ లేదు.. నా అభ్యంతరం చెబుతున్నాను. గౌరవ మిత్రులొకరు మీరు (గౌరవ ఉపసభాపతి) పై పంచె తీసివేయమంటే అది సరైనటువంటి డిమాండ్ కాదు,

సభలో డ్రెస్ కోడ్ లేదు, తప్పది. ఎవరి డ్రెస్ వారిది. ఒకరు లాల్చి వేసుకుంటారు, ఒకరు ఇంకొక డ్రెస్ వేసుకుంటారు. ఎవరిష్టాన్ని బట్టి వారు వేసుకుంటారు. మీరు డ్రెస్ మార్చుకుని రండి అంటే అది పద్ధతి కాదు. ఇలాంటి కొత్త, కొత్త....

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి సభకు అంతరాయం)

ఇందాక బహుశా నాగిరెడ్డి గారో, సాంబశివరావు గారో చెప్పారు. మేం మాట్లాడుతుంటే మీరు రన్నింగ్ కామెంట్రీ... మీరు మాట్లాడుతుంటే మేం రన్నింగ్ కామెంట్రీ, ఇలా పాడు చేసే వాతావరణం వద్దయ్యా అని. కనీసం వారి మాటన్నా వినండి. సార్, నేనొక్కటే మనవి చేస్తున్నాను. ఒక గౌరవ సభ్యుడు ।మీరు కండువా తీసేయండి। అనంటే అది అభ్యంతరకరం. అది సరైనటువంటి మాట కాదు. నేను ఒక శాసన సభావ్యవహారాల మంత్రిగా నా అభ్యంతరాన్ని తమ ద్వారా సభకు తెలియపరుస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కొండా సురేఖ గారూ...

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ డి. నరేంద్ర గారు తమ స్థానం వద్ద నిలబడి మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ ఉపసభాపతిని అభ్యర్థించసాగారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : నరేంద్ర గారూ, ఒక్క నిమిషం కూర్చోండి. Let me call. Please sit down, I will explain my position. కూర్చోండి నేను చెబుతాను.

శ్రీమతి కొండా సురేఖ : అధ్యక్షా, ఈ రోజు మీరు ఏకగ్రీవంగా డిప్యూటీ స్పీకర్ పదవిని అలంకరించినందుకు ముందుగా నాయొక్క అభినందనలు తెలియజేస్తున్నాను. గత శాసనసభలో కూడా మీరు ప్యానల్ స్పీకర్గానూ, సురేష్రెడ్డి గారు స్పీకర్గానూ వున్నప్పుడు మీ ఇద్దరి కాంబినేషన్లో ఈ సభను సజావుగా నడపడానికి మీరెంతో కృషి చేయడం జరిగింది. ఈసారి మీరు డిప్యూటీ స్పీకర్ పదవిని అలంకరించి, ఈ పదవికి మరింత వన్నె తెస్తారని ఆశిస్తున్నాను. ఎందుకంటే మీరు చాలా సౌమ్యులు, ఓపిక వున్నవారు. ప్రతి పక్షాలను సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తి మీకుందని ఆశిస్తున్నాను. అదే విధంగా, ఈ సభలో గత 5 సంవత్సరాలు ప్రతిపక్షాల పాత్రను మీరు ప్రత్యక్షంగా చూసారు. ప్రజల సమస్యలను ప్రజల్లోకి ఖచ్చితంగా తీసుకువెళ్లడానికి కనీసం ఈ 5 సంవత్సరాలన్నా ప్రతిపక్షాలు మీకు సహకరిస్తాయని నేను అశిస్తున్నాను. అదే విధంగా ఈ సభలో దాదాపు సగంమంది కొత్త సభ్యులు రావడం జరిగింది. పెద్దలు చెప్పినట్లుగా వాళ్లందరికీ కూడా ఏదోఒక ఇష్యూలో జీరో అవర్లో గాని, స్పెషల్ మెన్షన్లో గాని వాళ్ల జిల్లా సమస్యలకు సంబంధించిన ప్రశ్నలు వచ్చినప్పుడు, వాళ్ల సంతకాలు లేకపోయినా కూడా వాళ్లకు అవకాశమిచ్చేటువంటి ఆలోచన కూడా మీరు చేస్తే బాగుటుందనేది నా విన్నపం.

అదేవిధంగా, ఈసారి మహిళా శాసనసభ్యులు చాలా ఎక్కువ సంఖ్యలో వచ్చారు. ఒక మహిళా మంత్రిగా, మహిళా సమస్యల మీద ఎక్కువగా సభలో చర్చించే అవకాశం కూడా కల్పించాలని, మహిళా సభ్యులకు కూడా కొంత ఎక్కువ అవకాశాలివ్వాలని కోరుకుంటూ రాబోయే కాలంలో మీరూ, పెద్దలు కిరణ్ కుమార్ రెడ్డి గారూ, ఇరువురూ కూడా ఈ సభను సజావుగా నిర్వహించి ప్రజా సమస్యలపై ఎక్కువగా ఫోకస్

చేస్తూ, వాళ్ల సమస్యలు పరిష్కారమయ్యే దిశగా ఈ సభను ముందుకు తీసుకువెళతారని ఆశిస్తూ, మరొక్కసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

جناب اکبرالدین اویسی: جناب ڈپٹی اسپیکر صاحب! میں آپ کو ڈپٹی اسپیکر منتخب ہونے پر بہت مبارکبادی دیتا ہوں۔ میں یہ بھی ضرور کہوں گا کہ آپ کا ایک سیاسی خاندان سے تعلق ہے، اور یہ بھی ضرور کہوں گا اور امید بھی کروں گا آپ سے کہ آپ اپنے والد کی طرح، جنہوں نے ایک اقلیتی دوست چیف منسٹر کی حیثیت سے تاریخ میں اپنا نام لکھوایا تھا، کہ ریاستِ آندھراپردیش میں سب سے پہلے اقلیتی میڈیکل کالج کے لئے جو اجازت و permission دیا گیا تھا، وہ آپ کے والدِ بزرگوار کی طرف سے دیا گیا تھا، اور نہ صرف میڈیکل کالج بلکہ ہماری پارٹی کو انجنیئرنگ کالج بھی آپ ہی کے والد کے دور میں جب وہ چیف منسٹر تھے، اس وقت دیا گیا تھا۔ اس کے ذریعہ انہوں نے اپنی اقلیتی دوستی کا اتنا بڑا ثبوت دیا کہ آج ریاستِ آندھراپردیش میں دکن میڈیکل کالج سے ہزاروں مسلمان بچے ڈاکٹرس بن کر نکلے ہیں۔ تو میں امید کرتا ہوں کہ اسی طریقہ سے آپ بھی اپنے والد کے نقشِ قدم پر چلتے ہوئے ایک اقلیتی دوست رہنما کے طور پر اپنا مقام بنائیں گے اور عزت کمائیں گے۔ اور اس کے ساتھ ہی ساتھ یہ بھی ایک پیغام ہے سارے نوجوانوں کے لئے کہ ---

Sir, it is not necessary that one should be a four time or five time Legislator before becoming a Speaker to manage the business of the House. Sir, for example, you yourself became a Legislator for the first time during 12th Assembly. In the 12th Assembly itself, you were given an opportunity as well as the responsibility to be a Member of the Panel Chairmen. During that period, you have conducted the proceedings of the House with lot of patience. Sir, you have very good patience and always presents a smiling face, which in turn contribute to pleasant atmosphere in the హౌస్.

ఉ.9.30

جناب اکبرالدین اویسی: جناب ڈپٹی اسپیکر صاحب! بارھویں اسمبلی میں ہم نے آپ کو دیکھا کہ جب سارے لوگ بہت غصہ میں ایک دوسرے پر الزام لگاتے ہیں، لیکن ایسے وقت میں جب اِدھر سے بھی غصہ ہے، اُدھر سے بھی غصہ ہے، بیچ میں آپ کا مسکراتا چہرا اس ایوان کی حرارت کو ٹھنڈا کر دیتا ہے۔

You got elected for the 13th Legislative Assembly and now unanimously you have been elected as the Deputy Speaker. This again shows that it is not necessary that you got to be senior to sit on a big Chair. If you have patience and if you have all that is needed, then you can always go ahead

جناب اکبرالدین اویسی: جناب ڈپٹی اسپیکر صاحب! آج آپ اس کرسی پر ہیں۔ میری نیک خواہشات اور نیک تمنائیں آپ کے ساتھ وابستہ ہیں۔ اس کے ساتھ ہی ساتھ میں تھوڑا ہٹ کر یہ بھی ضرور کہوں گا کہ میں نے ابھی جناب روشیا صاحب کو یہ کہتے ہوئے سنا کہ اس ایوان میں کوئی dress-code نہیں ہے۔

I have just heard Mr. Rosaiah Sab speaking about Dress Code not being prescribed in the House. Yes, there is no Dress Code. But there should be a Dress Code. I am not criticizing anybody, but at times, we feel very sad. We have a lot of youngsters elected to this House. I take this opportunity, with your kind permission, to remind that we had seen youngsters coming and taking the oath wearing jeans. We should at least dress in a formal way. We should be looked as a Representative of the people. So, through you, I take this opportunity and request all the youngsters in the House. There is no Dress Code as such, but please avoid wearing jeans and T shirts and come in a formal dress because we are law makers and we look like law makers. .

I always speak in English. Today I am speaking both in English and Urdu. The reason behind is that I have just received Bulletin in this House regarding Groups of Ministers – Groups A and B. I am very sorry to say that always the most beautiful and the most sweetest language of this Country – Urdu has been neglected always. Today also the same thing has happened.

جناب اکبرالدین اویسی: جناب ڈپٹی اسپیکر صاحب! ابھی ہاؤز میں منسٹروں کے زمروں سے متعلق انگریزی زبان میں بلیٹن تقسیم کیا گیا ہے۔ جب میں نے اس کی اردو کاپی مانگی تو ان لوگوں نے کہا کہ صاحب! اردو میں نہیں ہے، صرف انگلش میں ہے۔ ڈپٹی اسپیکر صاحب! میں امید کرتا ہوں کہ آپ کے دور میں اردو کے ساتھ برابر انصاف کیا جائے گا، کیونکہ یہاں اردو دان بھی موجود ہیں۔ اگر اس ایوان میں کوئی ڈریس کوڈ نہیں ہے، تو اس کے ساتھ ہی ساتھ میں یہ بھی کہوں گا کہ اس ایوان میں ساری زبانوں کو، چاہے وہ تلگو ہو، انگلش ہو، ہندی ہو، یا اور کوئی بھی زبان ہو، اس کو اس کا حق دیا جانا چاہئے۔

All the languages should be given due importance. It is so sad that when I asked for Urdu not once, many times it has happened. I hope that Urdu will get its due justice in your tenure. I am not well-versed with Telugu. There are Translators who translates and on ear phones we hear it. At times Translators are not there. I am not able to understand what is happening and I am not able to follow what is happening. Sir, I hope that you will also take note of this. A proper translation - word to word translation – then and there – immediate translation should be provided to us. Sir, I would also like to bring to your notice that many times, I usually speak in English. When I speak a few words in Urdu for five or ten minutes, people come running to me and saying - Saheb, could you please tell us once more what you have said in Urdu, as we were not able to write.

جناب اکبرالدین اویسی: جناب ڈپٹی اسپیکر صاحب! میں گذارش کروں گا کہ آپ اچھے اور قابل لوگوں کو یہاں اردو میں کام کرنے کیلئے لائیں، اور امید کرتا ہوں کہ آپ اردو کے ساتھ انصاف کریں گے۔ ڈپٹی اسپیکر صاحب! میں پھر سے دوبارہ آپ کو مبارکبادی دیتا ہوں اور کہتا ہوں کہ آج ایک نوجوان ڈپٹی اسپیکر کی حیثیت سے اس کرسی پر فائز ہوئے ہیں۔ یہ بہت بڑی بات ہے کہ ایک نوجوان جو دوسری مرتبہ اس ایوان کے لئے منتخب ہوئے، ان کو اس کا موقع ملا۔ تو اس سے ایک صاف پیغام ملتا ہے کہ اگر آپ میں قابلیت ہے، آپ میں صلاحیت ہے، اور آپ میں وہ صبر ہے، تو ضرور آپ آگے بڑھیں گے۔

I convey my best wishes and I hope that you have a very bright future ahead in your life. I thank you very much for giving this opportunity.

SRI G. SRIKANTH REDDY(Rayachoti): First of all, I am very proud to have seen you as Deputy Speaker.

As Sri Akbaruddin Owaisi pointed out, we agree with him. We are also promising that we don't be biased for any other Party because we know that we have respect to the Chair. You are a Sports-person. We know about your sportiveness. We know that you are well-organized. We know that you will fulfill in all respects.

I thank you for giving me this opportunity.

శ్రీ కొణిజేటి రోశయ్య: అధ్యక్షా, ఫ్యానల్ స్పీకర్‌గా గత 5 సంవత్సరాలుగా మీరు చాలా అనుభవాన్ని గడించారు. మీరు ఉప-సభాపతిగా ఎన్నిక కావడానికి మీ అనుభవం కూడా ఉపకరించిందని నేను భావిస్తున్నాను. నేను ముందుగా మిమ్ములను హృదయపూర్వకంగా అభినందిస్తూ, స్పీకర్ గారు ఒక యువకులు, మీరు కూడా అదే ఏజ్ గ్రూపుకు చెందిన మరొక యువకులు. అలాగే, ముఖ్యమంత్రిగారు

చీఫ్-విప్ మరియు ఇతర విప్‌లను నియమించే విషయంలో కూడా  బలహీన వర్గాల వారికి సబంధించిన యువకుల్నే  విప్స్‌గా, చీఫ్ వప్‌గా నియమించడం అనేది జరిగింది.   శాసన సభా కార్యక్రమాలు సభాపతిగాని, ఉప-సభాపతిగాని, ప్యానల్ స్పీకర్‌గాని నడిపించే ప్రయత్నం చేస్తున్న సభలో... ప్రభుత్వ పక్షం నుంచి, ప్రతి పక్షాల నుంచి,  లేదా ప్రతి వ్యక్తి నుండి  సహకారం అందినప్పుడే ఈ కార్యక్రమాలు కొంచెం గౌరవప్రదంగా ఉంటాయి.

అలాకాకుండా, 294 మంది సభ్యులలో ఒక్కరు, ఉచితానుచితాలు లేకుండా మాట్లాడినా, లేదూ అడ్డు తగిలినా సభంతా కూడా గందరగోళ పరిస్థితి ఏర్పడుతుంది.

(మీ లాంటి వాళ్లేనని ప్రతి పక్ష సభ్యుల నుండి వ్యాఖ్యానాలు వినిపించాయి)

అదే అవును, నా లాంటి వాళ్లు.  ఆ రోగం ఎవరికైతే ఉంటుందో,   వాళ్లకు ఎప్పుడెన్నిసార్లు చెప్పినా  ఆ జబ్బుపోదు.    ఆ రోగం ఉన్నవాళ్లు , ఎక్కడన్నా హాస్పటల్‌కి వెళ్లి వైద్యం చేయించుకోండయా.....

శ్రీ జి. ముద్దుకృష్ణను నాయుడు(నగరి): ఆ జబ్బు మీకే ఎక్కువ.

శ్రీ కొణిజేటి రోశయ్య: నాకా... ఎవరు మాట్లాడింది సభలో సభ్యులు వినడంలేదా?  ముద్దుకృష్ణను నాయుడుగారు.. మీరు వినలేదా?  వినకపోతే, దయచేసి మీరు ఎంకరేజ్ చేయకపోగా, తప్పుచెప్పండి.   మీరు సీనియర్లు, నేను మాట్లాడుతున్నది అభినందన గురించి,  ఏమిటిది.

అధ్యక్షా, సభను సజావుగా నడిపించుకోవడానికి అందరి సహకారం కావాలనేదే నా విజ్ఞాపన.  ప్రభుత్వ పక్షం నుంచి మీకు సంపూర్ణమైన సహకారం ఉంటుంది.  మీరు కమిటీల నిర్వహణలోగాని, లేకపోతే, స్పోర్ట్స్‌ను నడిపించడంలోగాని, లైబ్రరీని ఆధునికీకరణ చేయడంలో గాని, చిన్నవయస్సులోనే మంచి చొరవ చూపించారు. ఉప-సభాపతిగా కూడా మీకు మంచి భవిష్యత్తు ఉందని, తరువాత ఒకనాడు సభాపతిగా కూడా మిమ్ములను చూచే అవకాశం ఉండాలని కోరుకుంటూ, సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: థ్యాంక్యూ, ఈ పదవికి నన్ను ఎంపిక చేసిన గౌరవ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారికి, సభాపతి శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిగారికి ముందుగా నా కృతజ్ఞతలను తెలుపుకుంటున్నాను.   నా ఎంపికను బలపరచిన గౌరవ ప్రతిపక్ష నాయకులు, పార్టీలు, శాసన సభ్యులందరికీ కూడా నా హృదయపూర్వకమైన కృతజ్ఞతలను తెలుపుకుంటున్నాను.

ఉ. 9.40

ఒక విధంగా చెప్పాలంటే సురేష్‌రెడ్డిగారు గత శాసన సభలో నాకు ఈ అవకాశం కల్పించినప్పుడు ఈ ఛైర్‌కు ఇంత వ్యాల్యూ, విస్‌డమ్  వుంటుంది, ఈ ఛైర్ వలన రాష్ట్ర ప్రజలందరు కూడా శాసన సభలో జరుగుతున్న పని తీరు గురించి తెలుసుకుంటారు, మనందరం కూడా హుందాగా ప్రవర్తించాలనేది మొట్ట మొదటి సారిగా నేను ఈ ఛైర్‌లో కూర్చున్నప్పుడు నాకు ఆ ఫీలింగ్ వచ్చింది.  I am expressing my feelings because I wish that everybody gets  an opportunity to  sit here because ఈ ఛైర్‌లో ఆటోమేటిక్‌గా ఏ విధంగా విజ్‌డమ్ వస్తుందో, ఏ విధంగా ఈ సభలో మనందరం కూడా ఒక చక్కటి వాతావరణం తీసుకురావాలని ప్రయత్నం చేస్తామో దాన్ని మనమందరం నిలబెట్టుకోవాలి.

సభ హుందాతనం, గౌరవం గురించి శాసన సభ్యులందరం ఏ విధంగా ప్రవర్తించాలనే దాని గురించి పెద్దలందరు మంచి మాటలు చెప్పి ఆశీర్వదించారు. తప్పకుండా ఏ మాత్రం వెనుకాడకుండా స్పీకర్ గార్కి ఎప్పుడూ ఒక అండగా వుండి ఆయన డైరెక్షన్సుని , పని తీరును ఇద్దరం కూడా కో- ఆపరేట్ చేసుకుని మీ అందరినీ ఇన్‌వాల్వ్ చేసేటట్లు తప్పనిసరిగా నా ప్రయత్నం నేను చేస్తాను. I believe this House has a blend of lot of experience which we all have to learn. Dr. Raja Sekhara Reddy as a leader has shown his commitment and dedication to many things in the State. We have the experience and wisdom of Sri Rosaiah garu. Though allocated for the first time we have seen Chiranjeevi Garu's humility in the last few days and I am sure that the administrative abilities of Sri Jaya Prakash Narayan garu will all definitely help us. My learned friend Sri Akbaruddin Owaisi's debating skills - his passion for debate is very fine example for this House to learn.

అదే విధంగా కిషన్ రెడ్డి గారు చూపిస్తున్న dedication, determination as Legislator దాన్ని కూడా మనం నేర్చుకోవలసిన అవసరం ఎంతో వుంది. Eatala Rajender Garu has really come up hard way . అదే విధంగా తెలుగు దేశం పార్టీ నుంచి ఎంతో మంది సీనియర్సు నాగం జనార్దన్ రెడ్డి గారి ఫైటింగ్ స్పిరిట్, అదే విధంగా అశోక్ గజపతి రాజు గారి experiences – I had not seen him earlier - these make a very fine blend into this House. రాష్ట్ర ప్రజలందరు ఎంతో ఎదురు చూస్తున్నారు, ప్రతి ఒక్కరు ఎక్స్‌ప్రెస్ చేసిన ఒపీనియన్ అదే. Past is past. Whatever happened has happened. మనమందరం చక్కగా వ్యవహరించి రాష్ట్ర ప్రజలు ఏ విధంగా వాళ్ల ప్రతినిధిగా మనల్ని ఇక్కడకు పంపించారో దాన్ని మనం ఉపయోగించుకోవాలి, వాళ్లకు కూడా మనం ఉపయోగపడాలి. ఒక లెజిస్లేటర్ అంటే కేవలం తన నియోజక వర్గానికి మాత్రమే పరిమితం కాకూడదు అనే నమ్మకం నాలో వున్నది. ప్రతి లెజిస్లేటర్ కూడా శాసన సభ పని తీరును, ప్రభుత్వ యంత్రాంగం గురించి ఏ విధంగా అధికారులు మరియు నాయకులు పని చేస్తారు అనే దాని గురించి క్షుణ్ణంగా మనం నేర్చుకున్న తర్వాత తప్పకుండా మనం కూడా ఒక రోల్ మోడల్‌ను ఎంపిక చేసుకుని ఆ రోల్ మోడల్‌లాగా ఎదగాలని మనమందరం కృషి చేయాలన్నదే నా అభిప్రాయం. 147 మంది యువకులు మొదటిసారి ఎన్నికలలో గెలిచి ఈ హౌజ్‌లోకి వచ్చారంటే మనం ఈ రాష్ట్ర ప్రజానీకాన్ని చూసి గర్వపడాలి. Always I will try to give an opportunity to the youth especially the so-called back benches, lot of back benches have come to the front and I hope even the Opposite Parties - everybody will take this initiative . గౌరవ ప్రతిపక్ష నాయకులు కూడా తప్పకుండా చొరవ తీసుకుని ఇతరులకు మంచి అవకాశం ఇచ్చి, మొదటిసారిగా ఎన్నికైన శాసనవ సభ్యులందరు కూడా చర్చల్లో పాల్గొని, శాసన సభ అంటే కేవలం గందరగోళమైన వాతావరణం సృష్టించడం అనేది కాకుండా ఒక చక్కటి మెసేజ్ మనం ప్రజల్లోకి తీసుకువెళ్లేటట్లు మనందరం మంచి స్పిరిట్‌తో బిజినెస్‌ను ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నించాల్సిన అవసరం ఎంతో వుంది.

గతంలో సురేష్‌రెడ్డిగారు ఎంతో ప్రయత్నించారు. I remember on his first day itself he said I hope there are more walk-ins than walk-outs. I still remember that statement. He made a very nice statement. I hope we all contribute to that spirit. తప్పకుండా కిరణ్ కుమార్ రెడ్డి గారు సభాపతిగా he is a very compassionate man. మనందరం కూడా ఈ సభను చక్కగా

నడుపుకునే విధంగా మీరు కూడా సహకరిస్తారని మరొక్కసారి మీ అందరినీ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలుపుకుంటూ I request all of you to please co-operate in the functioning of the House. Thank you so much.

ఒక విషయం నేను చెప్పడం మర్చిపోయాను Sri Ganta Srinivas Rao Garu - he had given a slight suggestion నేను అందరి వాడిని అనుకున్నాను గాని ప్రత్యేకంగా ఒకరి కోసం నేను పరిమితం కాను. తప్పకుండా అందరికీ అవకాశం వచ్చేటట్లు వీలైనంత వరకు ఇందాక రఘువీరా రెడ్డి గారు అన్నట్లు ప్రభుత్వ పక్షం నుండి వున్న సమాధానం కానివ్వండి, వారు చెప్పుకోవలసిన సూచనలు కానివ్వండి వాటిని కూడా మనం వినాల్సిన అవసరం, బాధ్యత మనకందరికీ వుంది. తప్పకుండా ప్రతిపక్షాన్ని కూడా equal time, equal opportunity వచ్చేటట్లు, మీ అందరికి కూడా మంచి అవకాశం వచ్చేటట్లు నేను ప్రయత్నం చేస్తానని మనవి చేసుకుంటున్నాను.

All the papers are deemed to have been laid on the Table.

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

1. A copy of the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Ordinance, 2009 (A.P. Ordinance No.1 of 2009), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

2. A copy of the 39th Annual Report of the Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the year ended31st March, 2008, as required under Section 619-A of the Companies Act, 1956.

All the papers are deemed to have been placed on the Table.

## సభా సమక్షము నందు పెట్టబడిన పత్రము

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 4th June, 2009.

## ప్రకటన

## 1.8-6-09 తేదీ నాడు గవర్నర్‌గారు ఉభయ సభలను ఉద్దేశించి చేయు ప్రసంగపు కాపీని సభాసమక్షము నందు ఉంచుట గురించి

I have to acquaint the House that on 8th June, 2009 the Governor was pleased to address the Members of this House and a true copy of the Address has been laid on the table of the House.

## 2. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపు తీర్మానముపై ఎమెండ్‌మెంట్స్ ఇచ్చు గడువు గురించి

I am to announce to the House that amendments to the Motion of thanks to the address of the Governor will be received by the Secretary to the State Legislature upto 2.00 P.M today i.e 9th of June, 2009.

## 3. వివిధ పార్టీల సభ్యులకు సమయం కేటాయింపు గురించి

The Hon'ble speaker has also worked out the allocation of time to each Party. I request the members to please take note of this for discussion on Motion of Thanks on Governor's address.

| | |
|---|---|
| Indian National Congress | 2.00 Hours |
| Telugu Desam Party | 1 Hour 30 Minutes |
| Paraja Rajyam Party | 40 Minutes |
| Telangana Rastra Samithi | 30 Minutes |
| MIM | 30 Minutes |
| CPI | 20 Minutes |
| BJP | 20 Minutes |
| CPIM | 15 Minutes |
| Lok Satta Party | 15 Minutes |
| Independents | 15 Minutes |

I request all the Hon'ble Members to please take this into cognizance and co-operate with the Chair.

SRI P. ASHOK GAJAPATHI RAJU(Vizianagaram):- Sir, according to Parliamentary practices time of the House is divided according to the Parties' strength. I would like to know whether the Minister's time is also included within the Party's time allocated. This point I have made even to the Hon'ble speaker. He said he would check

it up. So, if Minister's time is within the Party's time, the two hours time that you have mentioned covers their answers also.

MR.DEPUTY SPEAKER: I think what we need is qualitative Debate. I think we will also take Speakers advice on this and I will get back to you.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః- అధ్యక్షా, అశోక్ గజపతిరాజు గారు చాలా చాలా సీనియర్ శాసన సభ్యుడిగా అనేక సంవత్సరాలు ఈ శాసనసభలో వున్నారు. ప్రత్యేకించి పార్టీ పరంగా కేటాయింపు చేసిన సమయాన్ని మీరు చెప్పడం జరిగింది. Ministers are meant for the whole House. We are not meant for the Party. We have to take reasonable advice from Opposition too and we have to act on it. అందువల్ల ఆ విషయంలో నేను కూడా గత పదకొండవ సభ, పన్నెండవ సభలలో వున్నాను that tradition has not been practized. I request the Dy. Speaker to kindly follow whatever that has been followed in 11th and 12th Houses. Thank you.

MR.DEPUTY SPEAKER;- Thank you. Let us follow the earlier procedure.

## గవర్నరు ప్రసంగంపై తీర్మానము

SRI DRONAMRAJU SRINIVASA RAO(Visakhapatnam (South): Sir, I beg to move:

"That an Address be presented to the Government as follows:

"That the Members of Andhra Pradesh Legislative Assembly assembled in this First Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the 13th Andhra Pradesh Legislative Assembly on 08.06.2009."

SRI MALLU BHATTI VIKARAMARKA: Sir, I will second the motion.

MR. DEPUTY SPEAKER: Motion moved.

Now, discussion on Motion of Thanks on Governor's Address.

## గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు:- అధ్యక్షా, పదమూడవ శాసన సభ తొలి సమావేశాలలోనే నాకు మాట్లాడటానికి అవకాశం లభించినందుకు నా అదృష్టంగా భావిస్తున్నాను. ముందుగా నాతో పాటు ఈ సభ సభ్యులుగా గెలిచిన మీకందరికీ నా హృదయపూర్వకమైన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ఉ. 9.50

ముందుగా నాతో పాటు ఈ శాసన సభలో సభ్యులుగా గెలిచిన వారందరికి నా హృదయపూర్వకమైన టువంటి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. పదమూడవ శాసన సభ స్పీకర్‌గా శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి గారు మరియు శాసన సభ డిప్యూటి స్పీకర్‌గా మీరు, ఏకగ్రీవంగా ఎన్నికైన మీ ఇద్దరికి కూడా నా హృదయపూ ర్వకమైనటువంటి శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను. మీ ఇద్దరి నేతృత్వంలో ఈ సభ దేశంలోనే ఒక ఆద ర్శవంతంగా నిలిచే విధంగా, ఒక ఉదాత్తమైన, ఒక ఉన్నతమైనటువంటి సభగా ప్రజా సమస్యల పరిష్కారానికి వేది కగా నిలవాలని మనసారా కోరుకుంటున్నాను. నాలాంటి యువ శాసన సభ్యులకు మీ నాయకత్వంలో విలువైన మార్గదర్శకత్వం లభిస్తుందని నేను భావిస్తున్నాను. స్వాతంత్ర్య సమరయోధులు, పాత్రికేయుడు, ప్రజా జీవి తంలో తలపండిన మన రాష్ట్ర ప్రథమ పౌరులు గౌరవ గవర్నర్‌గారు, శ్రీ నారాయణ్ దత్ తివారి గారు ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగంపై, వారికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టే అవకాశం నాకు లభించడం నా అదృష్టంగా నేను భావిస్తున్నాను. ఎన్నికలు ముగిసిన వేళ, ప్రజా అభిమతానికి అనుగుణంగా అధి కారం చేపట్టిన ప్రజా ప్రభుత్వం, ప్రజల నాడి తెలిసిన ప్రజా నాయకుడు, ప్రజలతో మమేకమై అహర్నిశలు ప్రజా సమస్యల పరిష్కారంతో అవిశ్రాంతంగా కృషిచేస్తున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి, డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సేవ చేయనున్న కృషిని గవర్నర్‌గారు తన ప్రసంగంలో చాలా స్పష్టంగా ఆవిష్కరించారు. అందుకు ఈ సభ తరుపున వారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేటటువంటి తీర్మానపు ప్రతి పాదనను నేను ప్రతిపాదిస్తున్నాను. అధ్యక్షా, గవర్నర్ గారు తన ప్రసంగంలో, మనం తృతీయ సహస్రాబ్దిలోకి అడుగుపెట్టామని ఆయన చెప్పారు. అంటే మనం రెండు సహస్రాబ్దాలను పూర్తి చేసుకున్నాం. 21వ శతా బ్దంలోకి మనం అడుగుపెట్టాం. అంటే భారత దేశపు సింహ ద్వారాలు శుభారంభాన్ని పలికేటటువంటిది మన గవ ర్నర్ గారు తన ప్రసంగంలో చాలా స్పష్టంగా తెలియజేశారు. అంటే శ్రీమతి సోనియాగాంధి గారి నేతృత్వంలో, భారత ప్రధాన మంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు ఈ భారత దేశానికి దశ, దిశ నిర్దేశించేటటువంటి విధంగా, ప్రపంచ దేశాల ముందు ధీటుగా తీసుకువెళ్లేటటువంటి స్థాయిలో దేశం వుంటే, ఈ రాష్ట్రాన్ని ఒక ఉన్న తమైనటువంటి రాష్ట్రంగా, భారత దేశంలోని రాష్ట్రాలలోనే అక్షర క్రమంలో ఆంధ్రప్రదేశ్ ఒక మంచి రాష్ట్రంగా, ఒక పురోగమన రాష్ట్రంగా తృతీయ సహస్రాబ్దికి, 21వ శతాబ్దానికి ఒక గొప్ప శుభసూచకంగా చేసేటటువంటి రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ఈ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ఒక ఉన్నతమైనటువంటి రాష్ట్రంగా తీసుకువెళతారనేటటువంటి నమ్మకం, విశ్వాసం మాకందరికి కూడా కల్గుతున్నందుకు, కల్గినందుకు

ఈ రాష్ట్ర ప్రజలు ఆశించి తీర్పు ఇచ్చినందుకు నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. గవర్నర్ గారు తన ప్రసంగంలో చాలా స్పష్టంగా చెప్పారు. ఈ రాష్ట్ర ం యొక్క దశ, దిశ, ఈ రాష్ట్రం గడచినటువంటి ఐదు సంవత్సరాల కాలంలో ఏ విధంగా, ఏ రకంగా అభివృద్ధిని సాధించింది, సంక్షేమాన్ని సాధించింది, యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించింది, మహిళా సాధికారత విషయంలో అన్ని రంగాల్లో కూడా ఈ రాష్ట్ర సమగ్రాభి వృద్ధికి, పురోగతికి, ప్రగతికి ముఖ్యమంత్రిగా డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు చేసినటువంటి కృషిని మనం ఈ సందర్భంగా గుర్తు చేసుకోవలసిన అవసరంకూడా ఎంతైనా వుందని నేను ఈ సందర్భంగా సభకు మనవి చేస్తు న్నాను. తొమ్మిది సంవత్సరాల పాలనలో తెలుగు దేశం పార్టీ గురించి, గడచినటువంటి ఐదు సంవత్సరాలు మనం అనేక సందర్భాల్లో చెప్పుకోవడం జరిగింది. దాన్ని గురించి మనం ఇప్పుడు ప్రస్తావించుకోవడానికి, చర్చించుకోవడానికి ఇది వేదిక కాదు, కాకుడదు, కాకపోయినప్పటికి 2004 వ సంవత్సరం గురించి మాత్రం మనం చెప్పుకోవల్సి వుంది. 2004వ సంవత్సరంలో ఎటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ కొలువుదీరిందనేది మనందరికి తెలుసు. 2009వ సంవత్సరంలో ఈమధ్యే జరిగిన ఎన్నికల తరువాత ఈ సభ కొలువుదీరింది. కానీ రెండు పర్యాయాలు జరిగిన సభ గురించి కూడా మనం చెప్పుకోవాలి. ఈ రెండు చారిత్ర కమైనటువంటి ఘట్టాలు. 2004వ సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి, పాతాళ భైరవి సినిమాలో చెప్పిన ట్టుగా ''నీకు ఏమి కావాలో నరుడా కోరుకో'' అని అంటే, ''నాకు ముఖ్యమంత్రి పదవి కావాలని'' కోరుకుంటే వచ్చింది కాదు ఆ ముఖ్యమంత్రి పదవి. తొమ్మిది సంవత్సరాలు, ఒక నియంత పాలన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, అంతకు ముందు అధికారంలోకి వచ్చినటువంటి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారిని కూడా ఈ సందర్భంగా గుర్తు చేసుకోవలసినటువంటి అవసరం వుంది. ఎందుకు గుర్తు చేసుకోవాల్సిన అవసరం వుందని నేను అడుగుతున్నాను. ఆరోజు ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలతో ఎన్నుకోబడినటువంటి ప్రజా ప్రభుత్వంగా, శ్రీ నందమూరి తారక రామారావు గారు ఆరోజు అధికారంలోకి వస్తే, 1995వ సంవత్స రంలో, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు.........

(సభలో తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల వైపు నుండి అభ్యంతరాలు )

(అంతరాయం)

అయ్యా, గౌరవ సీనియర్ సభ్యులు, శ్రీ చంద్రశేఖర్‌రావు గారు, మొన్న మీరు చెప్పారు, అయ్యా నేను చెప్పబోయే ఒక మాట మీరు వినాలి.

(అంతరాయం)

అధ్యక్షా, మొన్న శ్రీ చంద్రశేఖర్‌రావు గారు అన్నారు. మేము ప్రతిపక్షంగా కాదు, ప్రజల పక్షంగా వ్యవహ రించడానికి ప్రయత్నిస్తామని వారు చెప్పారు. ఆ మాటలు విని, సభలోని నాలాంటి యువ శాసన సభ్యులందరం చాలా సంతోషపడడం జరిగింది. అంటే ఐదు సంవత్సరాలుగా సభలో ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా అక్కడ నిర్వహించలేకపోయారు. ప్రతిపక్ష పాత్ర ఐదు సంవత్సరాలలో ''గ్రీష్మ కాల వాపి జలంబువలె దినదినం అడు గంటిపోయినట్టుగా'' ప్రతిపక్షం ఆరోజు బలహీనపడిపోయిందన్న సంగతి మీరు గుర్తు చేసుకోవలసిన అవసరం వుందని మాత్రం నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఏమి? ఎందుకు చెప్పుకోకూడదు. శ్రీ నందమూరి తారక రామారావు గారు ఆరోజు ప్రజల చేత ఎన్నుకోబడినటువంటి ముఖ్యమంత్రి కాదా అని నేను అడుగుతు న్నాను. కానీ, తరువాత ముఖ్యమంత్రిగా వచ్చినటువంటి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆ రోజుల్లో

అధికారం చేపట్టారు. ఏ విధంగా అధికారం చేపట్టారనేది ఇక్కడ నేను ప్రస్తావించడంలేదు. ప్రస్తావించే సందర్భం కూడా కాదు. ముఖ్యమంత్రి ముఖ్యమంత్రే. కానీ, ప్రజలు కూడా వారి నుండి చాలా ఆశించారు. దాని తరువాత 1999వ సంవత్సరంలో జరిగినటువంటి సాధారణ ఎన్నికల్లో కూడా ప్రజలు వారి నుండి చాలా ఆశించారు. కానీ, అప్పుడు వున్నటువంటి అపవిత్రపు కలయిక గురించి కూడా మీరు గుర్తు చేసుకోవలసిన అవసరం వుంది. ఏదైతే మహా కూటమిగా వున్నారో ఈరోజు, ఆ వామ పక్షాలను ప్రక్కకు పెట్టి, ఈ రోజు లౌకిక వాదులతో చేతులు కలిపి, ఆరోజు మతతత్వ శక్తులతో చేతులు కలిపి ఎన్నికల్లో పాలుపంచుకున్నటువంటి మీరు, ఈరోజు మేము లౌకిక వాదులని చెప్పుకుంటూ సి.పి.యం., సి.పి.ఐ. పార్టీలతో చేతులు కలిపి, 2009వ సంవత్సరం ఈ మధ్యే జరిగిన సాధారణ ఎన్నికల్లో మహా కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళితే, ప్రజలు ఎందుకు మిమ్మల్ని నమ్ముతారు? ఎందుకు విశ్వసిస్తారు? మీలో విశ్వసనీయత లేదు, మా నాయకుడిలో విశ్వసనీయత వుంది. ఆయనలో చిత్తశుద్ధి వుంది. ఆయనలో ప్రజలకు సేవచేయాలనేటటువంటి ఒక గొప్ప ధృక్పధం వుంది. ఇవాళ, ఒక విషయాన్ని మీరు గమనించాలి.

SRI P.ASHOK GAJAPAHTI RAJU: Sir, I am on a Point of Order.

(అంతరాయం)

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు: అయ్యా, గౌరవ సభ్యులు, మీకు మాట్లాడే అవకాశం వస్తుంది. మీరు ఈ సభలో అవకాశం వచ్చినప్పుడు చెప్పండని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఈ సందర్భంగా నేను మీకు ఒక విషయం చెప్పాలి. నేను శాసన సభకు ఈ దఫా రెండవ సారి శాసన సభ్యుడిగా ఎన్నికైనాను. **I am not yielding.** గౌరవ సీనియర్ సభ్యుడైన శ్రీ అశోక్ గజపతి రాజు గారికి కూడా మాట్లాడే అవకాశం వస్తుంది. వారి మాటల్లో వారిని చెప్పమనండి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: శ్రీనివాస్ గారు, ఒక్క నిమిషం, అశోక్ గజపతి రాజు గారు మాట్లాడండి.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Deputy Speaker Sir, I would like to draw your attention to Rule 19 of the Rules of Procedure and Conduct of Business in the Andha Pradesh Legislative Assembly.

**Governor's Address and Messages to the Assembly:**

During the time allotted, the House shall be at liberty to discuss the matters referred to in such Address, on a motion of thanks moved by a Member and seconded by another Member.

Sir, the Honourable Member has deviated. He has not only deviated, he lost himself somewhere. అధ్యక్షా, that cannot be permitted under this rule, under this Motion. He can come up with a separate Motion and if the Hon'ble Speaker admits that Telugu Desam Party should be condemned right from its Founder down to the present Leader of the Opoosition, we can discuss. He can give a Motion like that. But this is not done.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: యస్, శ్రీనివాస్ గారు మాట్లాడండి.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు: అధ్యక్షా, నేను అసెంబ్లీకి రెండవ సారి ఎన్నికైనాను. గత సభలో మా తండ్రిగారు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ గారు ప్రాతినిధ్యం వహించారు. వారు స్వర్గస్తులు కావడంతో, మన గౌరవ ముఖ్యమంత్రి గారైన డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి ఆశిస్సులతో, మా తండ్రి గారి మీద వున్నటువంటి అభిమానంతో మా నియోజకవర్గంలోని ప్రజలు నన్ను మరోసారి శాసన సభ్యుడిగా ఎన్నుకుని ఈ సభకు పంపించారు. మరల రెండవ సారి కూడా ఈ సభలో సభ్యుడిగా అడుగుపెట్టేటటువంటి ఒక సువర్ణావకాశం నాకు కల్గింది. మా తండ్రి గారు రాజకీయంలో ప్రజా జీవితంలో దశాబ్దాల కాలం నుండి వున్నారు. నాకు ప్రజా జీవితంలో వుండే అవకాశం కల్గింది. మా తండ్రి గారు నాకు పదే పదే చెబుతుండే వారు. గత సభ తొలి సమావేశాల్ని ప్రారంభించిన అప్పటి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై జరిగిన చర్చకు గౌరవ ముఖ్య మంత్రి గారైన డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు చెప్పిన విషయాల్ని మా తండ్రిగారు నాకు ఎన్నో సార్లు చెప్పారు. అదేదో వీలునామ లాగా నాకు అప్పజెప్పారేమోననిపిస్తుంది. ఆనాటి చర్చకు ముఖ్యమంత్రి గారిచ్చిన సమాధానంలో మా తండ్రి గారు ఎప్పుడు నాకు చెప్పే విషయాల్ని మీ అనుమతితో ఈ సభ ముందు ఉంచుతున్నాను. ముఖ్యమంత్రి గారు అన్న మాటలివి. ''కాకిలా కలకాలం బ్రతకాలని లేదు, ఎల్ల కాలం అధికారంలో వుండాలని లేదు''.

ఉ.10.00

ఆనాటి చర్చకు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన సమాధానంలో మాతండ్రిగారు నాకు చెప్పిన విషయాలను మీ అనుమతితో సభ ముందు వుంచుతున్నాను. ముఖ్యమంత్రిగారు అన్న మాటలు ఇవి ''కాకిలా కలకాలం బ్రతకాలని లేదు. ఎల్లకాలం అధికారంలో ఉండాలని లేదు. కాని అధికారంలో వున్న కాలంలో ప్రజలకు మనం ఏవిధమైన మేలు చేయగల్గామో have we made a mark in the administration? Have we made a mark in the livelihood of the people, the poorest of the poor who are seeking our indulgence and who are asking for our support. Are we able to do that? మన జీవితాన్ని సార్ధకం చేసుకుందామని అనుకుందాము. అటువంటి మంచి రోజు కోసం మనందరం కలసి పని చేద్దాము. 12వశాసన సభలో గవర్నరుగారి ప్రసంగానికి దన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చకు 22.2.2005 తేది నాడు సమాధానం ఇచ్చిన సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రి డా.రాజశేఖరరెడ్డి గారు చేసిన వ్యాఖ్యలు ఇవి అప్పటికి ఇప్పటికి ఇవి అక్షరసత్యాలు, ఆణిముత్యాలు, ప్రజాజీవితంలో సేవలు అందుకొనే సేవకులకు సర్వాదా గుర్తుంచుకోవలసిన ఒక ముఖ్యమైన విషయంగా నేను భావిస్తున్నాను. ఈ రోజు మనందరం కూడా గమనించవలసిన అవసరం వుంది. గవర్నరుగారి ప్రసంగం అంటే ఈ ప్రభుత్వం తాలుకు భవిషత్తులో, 2009లో జరిగినటువంటి ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చినటువంటి తీర్పుని ఏ రకంగా మనం ఈ రాష్ట్ర ప్రజలకు అందించగల్గాలి? ఇది ఊరికే ఎన్నికైనటువంటి ప్రజాప్రభుత్వం కాదు. ప్రజలచేత, ప్రజలకొరకు, ప్రజలచే ఎన్నుకున్నటువంటి ప్రజాస్వామ్య ఎన్నికల్లో ప్రజలు ఇచ్చినటువంటి తీర్పు. ప్రజలు ఇచ్చిన తీర్పును ఈ 5 సంవత్సరాలలో ఏ రకమైనటువంటి ప్రణాళికాబద్ధంగా అభివృద్దిచేయాలన్నటువంటి ఒక మంచి దృక్పథంతో ముందుకు తీసుకొని వెళ్లాలనేటటువంటి ఒక సారథ్యం వహించేటటువంటి ఒక గొప్ప మాననీయ ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి గురించి ఇవాళ ఈ సభలో మాట్లాడుకోకపోతే అది ఒక నేరంగా భావించవలసిన వుంటుంది. 5 సంవత్సరాల పాలనలో మనం ఎన్నో కార్యక్రమాలు చేయగల్గాము. ఈ రాష్ట్రంలో ఒక నిర్మాణాత్మకమైనటువంటి కార్యక్రమాలు చేయగల్గాము. ఒక వృద్దురాలు, ఒక వితంతువు, ఒక వికలాంగుడు, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయి ఈ సమాజంలో కుక్కలు చింపిన విస్తరిలా బయటపడేసేటటువంటి

పరిస్థితులలో, ఎందుకు మనం బ్రతుకుతున్నాము, ఎందుకు జీవనం సాగిస్తున్నాము అనేటటువంటి ఒక నిరాశానిస్పృహతో వున్నటువంటి వాళ్లకి నేను వున్నాను మీకు, మీరు ఎన్నుకున్నటువంటి ప్రభుత్వం, మీ భాగస్వామ్యంతో నడిచేటటువంటి ప్రభుత్వం, అందుకోసమే మీకు కావలసినటువంటి కార్యక్రమాలు, శాశ్వత కార్యక్రమాలు చేస్తామని చెప్పి వృద్దాప్యపు, వితంతువు, వికలాంగుల పెన్షన్సు, 200 రూపాయలు, 500 రూపాయలు చొప్పున ప్రతి నెల జీతంలా ఇచ్చేటటువంటి ఒక గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ 200 రూపాయలు, 500 రూపాయలు ఏదో జీవితం గడ్చిపోతుందని కాని ఈ ప్రభుత్వం భావించడంలేదు. ఈ సమాజంలో మీరు ఆత్మవిశ్వాసంతో బ్రతకండి, ఏ కుటుంబం అయితే మిమ్ములను దూరం చేస్తుందో, ఏ అయిన వాళ్లు అయితే మిమ్ములను పట్టించుకోవడంలేదో అటువంటి వాళ్లు ఆదరణ మీకు దొరుకుతుంది. ప్రక్క వాళ్లు, ఎదురింటి వాళ్లు, కనీసం పలకరిస్తారు, ఆదరిస్తారు అనేటటువంటి నమ్మకంతో చేసినటువం టి ఒక గొప్ప కార్యక్రమం .ఇది తూట్లు పొడవడానికి చాలామంది ప్రయత్నం చేశారు. సభలో చాలా వ్యంగ్యంగా మాట్లాడారు ఎక్కడ నుంచి తీసుకొని వస్తారు ఒక నెల, రెండు నెలలు ఇస్తారు మధ్యలో ఆపివేస్తారని సభలో వినిపించిన మాటలు కూడా చాలా వున్నాయి. మా నాయకుడు మాట మీద నమ్మకం వున్నటువంటి ప్రజలు, ఆయన ఒక మాట చెబితే ఆ మాటలను అమలు చేసే శక్తిసామర్ద్యాలు ఉన్న నాయకుడు కనుక అది ప్రతి నెల ఇచ్చి ప్రజల అభిమానం పొందగల్గారు.

పేదవాడి ఆరోగ్యం గురించి ఎప్పుడైనా ఎవరైనా పట్టించుకున్నారా? ఒక పూట తిని ఒక పూట పస్తు వుండే కుటుంబాలు, పిల్లలను చదివించుకోలేని, దయనీయమైన స్థితిలో వుంటే ఇంకా ఆరోగ్యాలు ఏమి బాగుచేసుకుంటారు? ఆరోగ్య భద్రత కల్పించాలి. కార్పొరేట్ ఆస్పత్రులకు వెళితే వేలాది, లక్షలాది రూపాయలు చెల్లించలేని దుస్థితిలో ఉన్నటువంటి కుటుంబాల గురించి మనం ఇవాళ ఆలోచన చేయాలని చెప్పి రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్యక్రమం ప్రవేశపెట్టారు. లక్షా 50 వేల రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఆర్థికంగా ఆదుకున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రిగారి గురించి ఈ సభలో ప్రశంసించేందుకు మీరు ఎప్పుడైనా ముందుకు వచ్చారా అనిఅడుగుతున్నాను. ప్రతిపక్షం అంటే విమర్శలకే ప్రాధాన్యత ఇచ్చి విమర్శించడమే ప్రతిపక్షం అనుకుంటే ఇది మంచిదా అని నేను అడుగుతున్నాను. ఎందుకంటే మంచి చేసినప్పుడు మంచి కార్యక్రమమని చెప్పగల్గాలి . ఏదైనా పథకం సరిగా పనిచేయలేకపోతే మీరు పెట్టిన పథకం లోపభూయిష్టంగా వుంది లేదా ఇది సక్రమంగా నడవడంలేదు ఈ రకంగా మీరు ఈ కార్యక్రమం చేయండని చెప్పే విధంగా సూచనలు ఇచ్చే కార్యక్రమం కూడా మీరు చేయలేకపోయారని మాత్రం నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గవర్నర్‌గారి ప్రసంగంలో ఎన్నో విషయాలు ప్రస్తావించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం గడచిన 5 సంవత్సరాలలో చేసినటువంటి కార్యక్రమాలు ఏ రకంగా మనం కొనసాగించాలి, ఏ రకంగా ముందుకు తీసుకొని వెళాలి, అది ఇంకా పటిష్టవంతగా ఉండాలి, అది ఇంకా నిర్మాణాత్మకంగా ఉండాలి, అది ఇంకా ప్రజల చెంతకు చేరాలి, ఇంకా పారదర్శకంగా ఉండాలి, కొన్ని కొత్త కార్యక్రమాలు మనం చేపట్టాలి, ప్రజలకు కావలసినటువంటి ఒక భద్రత కల్పించే విధంగా ఉండాలి. ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం, ప్రజలచేత ఎన్నుకోబడినటువంటి ప్రభుత్వం, కొన్ని నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేయాలని ఈ ప్రభుత్వం కట్టుబడి వుందని చెప్పేందుకు నేను ఎంతో ధైర్యం చేస్తున్నాను. రైతులకు కావలసిన సాగు నీరు, త్రాగునీరు కల్పించేందుకు జలయజ్ఞం పేరు మీద నీటిపారుదల ప్రాజెక్టులు తీసుకున్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు నీటిపారుదల ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలు అన్నారు. అటువంటి నేతను స్ఫూర్తిగా తీసుకొని ముఖ్యమంత్రిగారు జలయజ్ఞాన్ని ప్రారంభిస్తే దాని మీద ఎన్నో విషయాలు మాట్లాడారు, ఎంతో అపహాస్యం చేశారు. ఎన్నో రంగులు మా ముఖ్యమంత్రిగారి మీద పులిమారు, ఎన్ని రంగులు పులిమినా స్వచ్ఛమైనటువంటి మనిషి, నిష్కళంకుడు, నిర్మలమైన మనస్సుతో ఆలోచన చేసే

వాడు, కక్షలు, కార్పణ్యాలకు ప్రాధాన్యత ఇచ్చినటువంటి వాడు కాదు. ఆయన ప్రజల పక్షాన, ప్రజల సంక్షేమాన్ని కోరుకొనే ఒక గొప్ప ముఖ్యమంత్రిగారు కనుక ఎన్ని ఆరోపణలు చేసినా ఏవి కూడాఆయన పట్టించుకోలేదు. మీరు చెప్పే మాటల్లో నిజంలేదు కనుక, మీరు చేసే విమర్శలో నిజాయితీలేదు కనుక ఆయన గుర్తించకపోవడం కాదు ప్రజలు గుర్తించలేదు. 2009 ఎన్నికలో ప్రజలు తీర్పు ఇచ్చారు. మీరు చేసినటువంటిఆరోపణలు నిర్దిష్టమైనటువంటి ఆరోపణలు కాదు, ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వాన్ని మీరు నిందిస్తున్నారు. ఒక మంచి పాలనాదక్షుడ్ని మీరు విమర్శిస్తున్నారు, పాలనాదక్షుడ్ని విమర్శించే పరిస్థితి మీకు రాకూడదు, ఇంకా మీరు ప్రతిపక్షంలోనే కూర్చోవాలి, అధికార పక్షంలో కూర్చునేందుకు అర్హత కోల్పోయారని మిమ్ములను అక్కడ కూర్చోపెట్టారన్న సంగతి మీరు ఎందుకు గుర్తించలేకపోతున్నారు? ఇవాళ రాష్ట్రం గురించి మీరు ఆలోచన చేయండి, మనకు ఎన్నో సమస్యలు ఉన్నాయి, సంక్లిష్టమైన పరిస్థితిలో మనం సభలో కొలువు తీరుతున్నాము. పెద్దలు చాలా మంది ఉగ్రవాదం గురించి మాట్లాడారు. ఇవాళ పత్రికల్లో చూశాను, నిన్న మీడియాలో చూశాను. నిజమే ఉగ్రవాదం ఆంధ్రప్రదేశ్‌లో పుట్టలేదు, భారతదేశంలో పుట్టలేదు, ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఉగ్రవాదం, ఎవరు శత్రువులో, ఎవరు మిత్రులో తెలియదు. కాని అతిథిగా వచ్చిన వాడ్ని హక్కున చేర్చుకొనే సంస్కృతి, సాంప్రదాయం భారతదేశంలో వుంది. అతడే ఉగ్రవాదై విధ్వంసం సృష్టిస్తుంటే, ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని, ప్రపంచాన్ని ఒక వినాశకరంగా చేసుకుంటూవుంటే మనం ఏమి చేయాలి? ఏ రకమైన ఆలోచన చేయాలి? అగ్ర రాజ్యమైన అమెరికాకు కూడా తప్పలేదు ఉగ్రవాదం . నిండు నూరేళ్ల బ్రతకమని భగవంతుడు జీవితాన్ని ఇస్తే, నాకు అక్కరలేదు బ్రతుకు అని మానవబాంబుగా తయారు అవుతున్న మన జాతి గురించి ఇవాళ ఆలోచన చేయవలసిన అవసరం వుంది. మొన్న ఉగ్రవాదం బొంబాయి, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్‌లో చూశాము. మన దేశంలో ఎన్నో మతాలు, కులాలు, భాషలు, సంస్కృతులతో కూడుకున్నటువంటి ఒక వసుధైక కుటుంబంగా సహ జీవనం సాగిస్తున్నాము. ఎన్నో రకాలైన ఒత్తిడులు, బెదిరింపులు వచ్చినా ఏ రకమైన విధ్వంసం జరిగినా, ఈ భారతదేశాన్ని చిన్నాభిన్నం చేయాలని చూసినా, మేమందరం ఒకటై జీవనం సాగిస్తాం అదే భారతజాతి అని చెప్పినటువంటి ఘనత ప్రపంచ దేశాల్లో ఎక్కడైనా వుంటే అది భారతదేశం అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఉ. 10.10

అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంలో చాలా స్పష్టంగా చెప్పారు. అభినందించినందుకు నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నేను మీ అందరి కంటే పెద్ద వాడ్ని కాదు. నాకంటే గొప్ప వాళ్లు చాలా మంది వున్నారు. తెలుగు దేశం పార్టీలోను చాలా మంది వున్నారు. మా స్వపక్షంలోను చాలా మంది వున్నారు. 30 సంవత్సరాలు సినీ పరిశ్రమలో అఖండ దీక్షతో ఒక ఉన్నతమైనటువంటి ఒక నటుడిగా ఎదిగినటువంటి చిరంజీవి గారు కొత్తగా అవిర్భించినటువంటి ప్రజా రాజ్యం పార్టీ నాయకుడు, ఆయన ఇక్కడ కూర్చున్నారు. ఉన్నత భావాలతో ఈ రాష్ట్రానికి ఏదో చేయాలనే తపనతో వచ్చినటువంటి జయప్రకాష్ నారాయణ్ గారు ఇక్కడ వున్నారు. వామ పక్షాల వారు వున్నారు. భారతీయ జనతా పార్టీకి సంబంధించినటువంటి నాయకుడు కిషన్ రెడ్డి గారు ఇక్కడ వున్నారు. ఎంఎంఐ వారు వున్నారు. అనేక పక్షాలకు చెందినటువంటి వారు అందరూ కూడా ఇక్కడ వున్నారు. యువ శాసనసభ్యులు వున్నారు. ఇటువంటి పరిస్థితులలో మనం చేయవల్సినటువంటి కార్యక్రమం ఏమిటీ, మనం ఏ పద్ధతులలో వెళ్లుతున్నాం? ఈ రాష్ట్రంలో అయిదు సంవత్సరాల పాలన కొరకు కొత్తగా ప్రభుత్వం కొలువు తీరింది. ఇప్పుడే మనం విమర్శలు మొదలు పెట్టకూడదు. ఈ రాష్ట్రాన్ని మనం సరైన రీతిలో ముందుకు తీసుకొని వెళ్లాలని చెప్పే రీతిలో మీరు సలహాలు చెప్పవలసిన అవసరం వుందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎన్నో సలహాలు చెప్పండి, సూచనలు చేయండి. మా ముఖ్యమంత్రి గారు ఎవరైనా సలహాలు చెప్పుతే, నీవు సలహా చెప్పే వాడివా అని విమర్శించే ఒక నియంతృత్వ దోరణి కూడా లేదు.

సామాన్యమైన శాసన సభ్యుడిగా నేను కూడా ప్రక్కకు వెళ్లి కూర్చొని, అయ్యా, నాకు వచ్చినటువంటి ఆలోచన ఇది అని చెప్పితే, ఆయన స్వీకరించి అమలు చేసినటువంటి ఒక గొప్ప మనసు, ఒక గొప్ప మానవత్వం వున్నటువంటి వ్యక్తి అని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ వేళ మీరు చెప్పుతుంటారు, 2009 సంవత్సరం ఎన్నికలలో మనం చూశాం. కాంగ్రెస్ పార్టీకి, రాజశేఖర రెడ్డి గారికి ప్రత్యామ్నాయం ఎవరు అని చాలా మంది ఎన్నికలలో చెప్పారు. తెలుగు దేశం పార్టీ వాళ్లు, కాంగ్రెస్ పార్టీకి, వైస్ రాజశేఖర రెడ్డి గారికి మేమే ప్రత్యామ్నాయం అని పెద్ద వారు చెప్పారు. సిపియం, సిపిఐ మరియు టీఆర్‌యస్ వాళ్లు వారు కాదు, మేమే ప్రత్యామ్నాయం అని అన్నారు. అఖరికి వారందరూ విడివిడిగా వుంటే సరిపోదు, అందరం మహాకూటమిగా ఏర్పడి, మనం ప్రత్యామ్నాయం అని చెప్పి, రాజ శేఖర రెడ్డి గారికి వారు ఎన్నికలలో ప్రసంగాలు చేశారు. వారు ఎవరూ కాదు భారతీయ జనతా పార్టీ మేము ప్రత్యామ్నాయం అని చెప్పారు. కొత్తగా అవిర్భవించినటువంటి ప్రజా రాజ్యం పార్టీ అదే విధంగా లోక్‌సత్తా పార్టీ స్థాపించినటువంటి జయప్రకాష్ నారాయణ్ వంటి పెద్దలు ప్రత్యామ్నాయ మార్గాల గురించి వాళ్లు చెప్పగలిగారు. కాని, ఎవరూ ప్రత్యామ్నాయం కాదనే సంగతి 2009 సంవత్సరం ఎన్నికలలో విదితం అయింది. ఇది ప్రజలు ఇచ్చినటువంటి తీర్పు, ప్రజలు ఇచ్చినటువంటి తీర్పును ఎవరూ కాదని అనకూడదు. జయప్రకాష్ నారాయణ్ వంటి పెద్దలు ఈ సభలో చెప్పారు. వారి గురించి ఈ వేళ ఒక మాట చెప్పాలి. ప్రజలు ఇచ్చినటువంటి తీర్పును మనం గౌరవించాలి. ప్రజలు ఇచ్చినటువంటి తీర్పుకు మనం నిలబడి వుండాలి. ప్రజల తీర్పుకు ఎవరైనా సరే తలవంచవలసిందే, ఒకప్పుడు మేము కూడా అధికారం కోల్పోయాం. 1999వ సంవత్సరం నుంచి 2004వ సంవత్సరం వరకు కూడా అంతకు ముందు మేము కూడా ప్రతిపక్షంలో కూర్చొన్నాం. కాని, ఎప్పుడు కూడా ఒక సంప్రదాయం, ఒక సంస్కృతి, ఒక పద్ధతిలో పని చేశాం. ఆ రోజు ప్రతిపక్ష నాయకుడిగా వున్నటువంటి డా. వైస్ రాజశేఖర రెడ్డి గారు నిర్మాణాత్మకమైనటువంటి ప్రతిపక్ష పాత్ర పోషించారు. ప్రజల పక్షాన నిలబడ్డారు. ప్రజా సమస్యలను, ప్రజల యొక్క అవేదనను, ఆక్రందనను వారు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని రావడంలో ప్రతిపక్ష నాయకుడిగా ఆయన విజయం సాధించగలిగారు. పదిహేను వందల కిలో మీటర్ల పాద యాత్ర ఆయన చేశారు. మనం శాసనసభలో మాట్లాడుతున్నాం, మన గొంతును వినడం లేదు, మన గొంతును నొక్కివేస్తున్నారు, మనం చెప్పే మాటలు వాళ్లు విశ్వహించడం లేదు. వాళ్లు స్వీకరించడం లేదు, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అని చెప్పి, ఇక్కడ కుదరదు, ప్రజల మధ్యకు పోవాలి, ప్రజల కష్టాలలో, కన్నీళ్లలో మనం పాలు పంచుకోవాలని పాద యాత్ర చేసి కళ్లరా చూస్తే, ఆ రోజు ప్రజలు ఆయనను స్వీకరించారు. మీలో చిత్తశుద్ధి వుంది. మీలో నాయకత్వ లక్షణాలు ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకొనిపోయేటటువంటి గొప్ప కార్యక్రమం వుంది. కాబట్టి 2004వ సంవత్సరంలో ఆయనను ముఖ్యమంత్రిగా చేశారని నేను ఈ సందర్భంగా ధైర్యంగా చెబుతున్నాను. ఈ రోజు మీరు దేశంలో తీసుకొండి, అణు ఒప్పందం వరకు కూడా యుపిఏ ప్రభుత్వం చక్కగా నడిచింది. ఆ తర్వాత ఆ ప్రభుత్వాన్ని కుప్పకూలగొట్టాలని, ఆ ప్రభుత్వాన్ని దింపివేయాలని ఆ రోజు సిద్ధాంతపరంగా కానివ్వండి, వేరే పరంగా కానివ్వండి దాని గురించి నేను ఇక్కడ విమర్శలు చేయదలచుకోలేదు. కాని, వామ పక్షాలు ఆ రోజు అక్కడ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటే, దానికి కూడా శ్రీమతి సోనియా గాంధీ నేతృత్వంలో అప్పటి ప్రధాని మన్‌మోహన్ సింగ్ గారు సిద్ధపడ్డారు. ఎందుకు సిద్ధపడ్డారు, ఈ దేశ భద్రత, శ్రేయస్సు గురించి ఈ దేశం అఖండంగా వుండాలని ప్రపంచ దేశాల ముందు తలదించుకోకుండా వుండాలని ఆ రోజు మన్మోహన్ సింగ్ గారు చేసినటువంటి కార్యక్రమం. కాని ఈ రోజు వామ పక్షాల గురించి చెప్పకోవలసిన అవసరం వుంది, పోరాటాలే మా ఊపిరి, ప్రజల పక్షాన మేము పోరాటాలు చేస్తుంటాం, అధికారం కోసం ఎప్పుడు కూడా మేము పరుగులు తీయలేదని చెప్పినటువంటి వామ పక్షాలు కూడా ఎవరితో చేతులు కలిపారు? వాళ్లు చెప్పుతుంటారు 2004వ సంవత్సరంలో మేము మీతో చేతులు కలిపాం. అవును, మీరు

మాతో చేతులు కలిపారు, ఎందుకు కలిపారు మీరు? లౌకిక వాదులం కనుక, లౌకికతత్వానికి దిక్కు, దిశ చూపించేటటువంటి ఒక ప్రతినిధులం కనుక కాంగ్రెస్ పార్టీకి 120 సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి కాంగ్రెసు పార్టీ ఈ దేశంలో లౌకిక వాదులకు పునాదులు వేసింది. కనుక దానికి మేడలు కట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది కనుక మీరు ఆ రోజు మద్ధతు తెలిపారు. కాని, 1999వ సంవత్సరంలో మతఛాందస వాదులని చెప్పినటువంటి చంద్రబాబు నాయుడు గారు తెలుగు దేశం పార్టీకి ఆ రోజు చేతులు కలిపి ఒక అపవిత్ర కలియికతో అధికారంలోకి వచ్చినటువంటి తెలుగు దేశం పార్టీతో మీరు చేతులు కలిపారే, అది ఈ రాష్ట్ర ప్రజలు గమనించలేదని మీరు అనుకున్నారు. ప్రజలు గమనించారు, వీరికి కూడా అధికారం కావాలా, వీరు కూడా స్వార్ధపూరితమైనటువంటి రాజకీయం చేస్తున్నారా? ఎందుకు చేస్తున్నారని చెప్పి, లేదు ఇలాంటి కూటమీ వల్ల జరుగదు. అఖరికి ఏ స్థాయికి వచ్చారంటే చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టినటువంటి నగదు బదిలీ, ఉచిత టి.వి.,లు ఇది నమ్మశక్యమా అండి? రాజశేఖర రెడ్డి గారు ఏదైనా ఒక కార్యక్రమం పెట్టితే ప్రజలు నమ్మారు. కాని, ఉచిత నగదు బదిలీ అంటే ప్రజలు నమ్మ లేదు. ఎందుకంటే, అరచేతిలో స్వర్గం చూపించారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత వుంటుందో, బంగారు పిచ్చికలో బంగారు ఎంత వుంటుందో, వారు చెప్పేటటువంటి నగదు బదిలీ కూడా అంతే వుంటుందని భావన కలిగి ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారు. వాళ్లకు విశ్వసనీయత లేదు. నయవంచనకు మనం గురి అవుతామని ప్రజలు భయపడ్డారు. రాష్ట్ర ప్రజలు మామూలుగా భయపడ లేదు. చాలా భయపడ్డారు. అమ్మో మనం దెబ్బతింటామే, మన జీవితాలు చెదిరిపోతాయే, అఖరికి ఏ స్థాయికి వచ్చారంటే నందమూరి తారక రామారావు గారి కుటుంబ సభ్యులను నడిరోడ్డు మీదికి తీసుకొని వచ్చి, నీవు రాజ శేఖర రెడ్డి గారిని నోటికి వచ్చినట్లు తిట్టమని బాలకృష్ణ గారిని ఒక ప్రక్క, జూనియర్ ఎన్‌టీఆర్‌ను ఒకప్రక్క తీసుకొని వచ్చి .....

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి సభలో అంతరాయం )

వారిని రాష్ట్రంలో పుర వీధులలో తిప్పించి, ఎవరిని తిప్పించారు అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విధానాల గురించి తిప్పించ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అయిదు సంవత్సరాలలో చేసిన తప్పులు ఏవైన వుంటే, పోని పుట్టు మచ్చలను కూడా భూతద్దంలో పెట్టి కొండల వైపు చూపించే ప్రక్రియ కూడా చేయ లేదు. రాజశేఖర రెడ్డి గారైనటువంటి ఒక ముఖ్యమంత్రి గారిని, ఒక సమర్ధమైనటువంటి నాయకుడు, శక్తివంతమైనటువంటి ముఖ్యమంత్రి, అటువంటి పారదర్శకతతో కూడిన పరిపాలన సాగిస్తున్నటువంటి ఒక ముఖ్యమంత్రి గారి మీద ఎన్ని అవాకులు చెవాకులు మాట్లాడినారు? బాలకృష్ణ గారు గత చరిత్రను మరిచిపోయారు. తన తండ్రి గారికి జరిగినటువంటి అవమానాన్ని మరచి ప్రక్కకు పెట్టారు. కొత్తగా ఒక బాలుడు వచ్చాడు, జూనియర్ ఎన్‌టిఆర్ గారు వచ్చారు. వారి గురించి వారికి పాఠాలు వ్రాసి ఇచ్చే వారు. ఆ పాఠాలు శ్రీకాకుళం నుంచి రాష్ట్రమంతట వారు ఆ ప్రసంగాలు చేస్తుంటే, ఈ రోజు ప్రజలు నవ్వి పోయారు.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి సభలో అంతరాయం )

ఉ.10.20

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః శ్రీనివాస్ గారూ, ఒక్క నిముషం మీరు వెయిట్ చేయండి. దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ డి.నాగేందర్‌: అధ్యక్షా, ఇందాకే అశోక గజపతి రాజు గారు point of order అడిగారు. మనకు ఉన్న రూల్స్ గురించి మీ దృష్టికి తీసుకువచ్చారు. గవర్నరు గారి అడ్రస్ మీద తెలిస్తే తెలిసినట్లుగా మాట్లాడాలి. స్కోప్ ఆఫ్ డిస్కషన్ ఏ విధంగా ఉండాలి, ఏ అంశంపై మాట్లాడాలి అనే అంశాలను స్పష్టంగా తెలిపారు. మేము అడుగుతున్నది ఏమిటంటే, ఛైర్‌లో ఉన్న తమరు, సభ్యులు ఎవరైనా ట్రెడిషన్స్‌కు భిన్నంగా మాట్లాడినప్పుడు సభ్యుడిని నియంత్రించే ప్రయత్నం చేయాలి. సభలో లేని వ్యక్తుల గురించి, ఎలక్షన్స్ అప్పుడు ఏమి మాట్లాడారు అనే అంశాల గురించి వారు మాట్లాడితే, వారు డిఫెండ్ చేసుకొనే అవకాశం లేదు. సభలో ఉన్న మా గురించి మాట్లాడితే మేము డిఫెండ్ చేసుకోగలము. దయచేసి మేము మిమ్ముల్ని కోరేది ఒక్కటే. ఆ సభ్యుడు ఎవరయితే ఉన్నారో మీరు వారిని గైడ్ చేయండి. వారి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడితే మేము స్పెక్టేటర్స్‌గా ఉండడానికి ఈ సభకు రాలేదు.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస రావు : అధ్యక్షా, వారంత అనుభవం నాకు లేకపోయినా , 2009 సంవత్సరంలో జరిగిన ఎన్నికల ప్రక్రియ గురించి మనము ఈ సభలో మాట్లాడుకోకపోతే , భవిష్యత్తులో మనం ఏ రకంగా నిర్దిష్టంగా పాలక పక్షం ప్రతిపక్షం ఉండాలి అనే అంశాలకు ఇది దశ, దిశ నిర్దేశిస్తుందని నా నమ్మకం. ఎందుకంటే వారు రాజశేఖర రెడ్డి గారిని విమర్శించడం తప్పుకాదు. కాని వారి పార్టీ నాయకుల గురించి ఏదయినా మాట్లాడితే అది ఘోరమైన నేరం. నందమూరి తారక రామారావుగారి కుమార్తె అయిన పురంధరేశ్వరి గారి ఇంటి ముందుకు వెళ్లి తొడ కొట్టారు. వారు కొట్టలేదు, కొట్టించారు.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

అధ్యక్షా, అంత మంది నాయకులలో ఎవరినీ ఎన్నికలలో ఉపయోగించుకోలేదు. ఆఖరికి మీసం కూడా మెలి వేశారు.

( అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్‌: శ్రీనివాస్ గారూ, Let's not bring to any subject. సభలో ఉన్న సభ్యుల వరకూ మాత్రం మాట్లాడండి. Let's not criticise anybody . Let's not invite unnecessary debate.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస రావు: అధ్యక్షా, నందమూరి తారక రామారావు గారు ప్రవేశ పెట్టినటువంటి రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని చంద్రబాబునాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం సదరు పథకాన్ని రద్దు చేసిన తర్వాత, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రజల అభీష్టం ఆలోచించే వ్యక్తి కనుక రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని పునరుద్ధరించాలి అని, అది ఒక మంచి కార్యక్రమం, ఎవరో ఆ పథకాన్ని ప్రారంభించారు కదా, మనమెందుకు పునరుద్ధరించాలి అనే భావన లేనటువంటి నాయకులు కనుక, పేదవారికి రెండు రూపాయలకు కిలో బియ్యం అందించాలనే ఆలోచనతో సదరు కార్యక్రమాన్ని తిరిగి చేపట్టారు. గొప్పలు చెప్పుకున్న నాయకులు, రామారావుగారిని ఎన్నికలలో ఉపయోగించు కున్న పార్టీలు సంపూర్ణ మద్యపాన నిషేధ పథకాన్ని ఎందుకు ఎత్తివేశారో ప్రజలకు ఇంకా సరైన శ్వేతపత్రాన్ని ఇవ్వలేకపోయారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఇందిరమ్మ పేరు మీద భూ పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టి, భారతదేశంలోనే భూసంస్కరణలను అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, ఈ ప్రభుత్వానికే దక్కిందని హృదయపూర్వకంగా మనవిచేస్తున్నాను. నిన్ననే

గిరిజనులకు కూడా భూమి హక్కులు కల్పించి, పట్టాలు ఇచ్చే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. ఈ రోజున ప్రతిపక్షం వారు అనేక సమస్యల గురించి మాట్లాడుతున్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు విశాఖపట్నంకు చాలా సందర్భాలలో వచ్చారు. విశాఖపట్నం ఆంధ్రరాష్ట్రానికి ఆర్థిక రాజధాని, పారిశ్రామిక రాజధాని, పర్యాటక రంగానికి రాజధాని అని చెప్పి, సుందర నగరంగా విశాఖపట్నాన్ని తయారు చేస్తాం అని చెప్పినటువంటి అప్పటి ముఖ్యమంత్రి వర్యులు..... నాకు ఎలా అనిపిస్తుందంటే, కురూపి ఎందుకు పుట్టావంటే స్వరూపాన్ని ఎంచడానికి అన్నదట. మేము దుర్గంధంలో, మురికివాడలలో అభివృద్ధికి నోచుకోనటువంటి దయనీయమైన స్థితిలో ఉంటే, 2004 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా డా.వై.యస్.రాజశేఖర రెడ్డి గారు పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, 50 వార్డులతో ఉన్న విశాఖ నగర మున్సిపల్ కార్పొరేషన్‌లో 32 గ్రామ పంచాయితీలు, గాజువాక మున్సిపాలిటీని విలీనం చేసి, గ్రేటర్ విశాఖగా రూపకల్పన చేస్తే, చాలా మంది పెద్దలు ఆ రోజు అనుమాన పడ్డారు. ఉన్న 50 వార్డులకే దిక్కులేదు, సరైన మంచినీరు లేదు. పారిశుధ్యం పనుల్ని సక్రమంగా చేయలేకపోతున్నాం, ఇటువంటి పరిస్థితులలో విశాఖ నగరంతో గ్రామాలను, సమీప మున్సిపాలిటీలను కలిపి ఏమి చేస్తారని అనుమాన పడ్డారు. అనుమాన పడ్డ సభ్యులలో నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా అప్పుడు నేను కూడా ఉన్నాను. కాని ముఖ్యమంత్రి గారికి చాలా దూరదృష్టి ఉంది. ఆయన ఆలోచన హైదరాబాద్ తర్వాత ఇతర నగరాలను కూడా అభివృద్ధి చేయాలని, విశాఖపట్నానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆలోచించి, గ్రేటర్ విశాఖగా రూపకల్పన చేసి, భారత ప్రధాని మన్మోహన్ సింగ్ గారు ప్రవేశపెట్టిన జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పునఃనిర్మాణ పథకాన్ని అనేక నగరాలతో పాటు విశాఖ నగరానికి కూడా వర్తింప చేసి కోట్లాది రూపాయలను విశాఖ నగరానికి తెప్పించి, తద్వారా విశాఖ రోడ్లను, కెనాల్స్‌ను ఆధునికీకరించే కార్యక్రమానికి, పైప్ లైన్ల ఆధునికీకరించేందుకు, ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు, అనేకమైన నిర్మాణాత్మక కార్యక్రమాలకు నాంది పలికారు. అలాగే పేదవారికి నగరంలో ఒక ఇల్లు కట్టించి ఇవ్వాలని జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పునఃనిర్మాణ పథకం ద్వారా ప్రతి సంవత్సరం పదిహేను వేల ఇళ్లను వారికి కేటాయించి, నిర్మాణం చేసి దశల వారీగా అక్కడ ఉన్నటువంటి పేదవారికి ఇవ్వాలని, మురికివాడలలో మౌలిక సదుపాయాల కల్పనకు మున్సిపల్ కార్పొరేషన్‌కు పన్నుల ద్వారా వచ్చే ఆదాయం సరిపోదని భావించి, జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పునఃనిర్మాణ పథకం నుంచి మురికి వాడలకు డబ్బు ఇవ్వాలి అనే మంచి సాంప్రదాయంతో, మంచి సంకల్పంతో రాష్ట్రముఖ్యమంత్రిగారు చర్యలు చేపట్టారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. విలీన గ్రామాలను కలుపుకొని వూరికే వదిలి పెట్టలేదు. ఉదాహరణకు విశాఖకు దూరంగా ఉన్నటువంటి గ్రామాలకు కూడా ఈ రోజు కోట్లాది రూపాయలు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఈ రోజు మా విశాఖనగరంలో భారతదేశంలోనే ప్రతిష్టాత్మకంగా ఉన్న ఉక్కు ఫ్యాక్టరీ ఎక్స్‌పాన్షన్ కార్యక్రమానికి దోహదపడినటువంటి ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర రెడ్డిగారని ఈ సందర్భంగా నేను చెబుతున్నాను. హెచ్.పి.సి.యల్ ఎక్స్‌పాన్షన్ కార్యక్రమం జరుగుతుంటే దానికి ప్రధానమంత్రిగారిని ఒప్పించి దోహదపడినటువంటి ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర రెడ్డిగారని చెపుతున్నాను. ఈ రోజు ఆయన మీద పొగడ్తల వర్షం కురిపించడం లేదు. పొగడ్తలు ఆయనకు అవసరం లేదు. ఎవరు పొగిడేవారో, ఎవరు విమర్శించేవారో, ఎవరు నిర్మాణాత్మకమైన సూచనలు చేసేవారో ఆయనకు తెలుసు. వారు పరిణతి చెందినటువంటి ముఖ్యమంత్రిగారని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. విశాఖలో భారత హెవీ ప్లేట్ అండ్ వెజల్స్ ఉంటుందా ? ఉద్యోగం ఉంటుందా, వూడుతుందా ? ఉద్యోగస్తులకు భద్రత ఉంటుందా, లేదా అనే అభద్రతా భావంతో కార్మికులు ఉంటే, నేను ఉన్నానని వారికి భరోసా ఇచ్చి, భారత ప్రధానమంత్రి గారితో మాట్లాడి, బి.హెచ్.పి.వి.యల్‌లో విలీనం చేసినటువంటి ఘనత కూడా మన ముఖ్యమంత్రి గారికి దక్కిందని చెప్పడానికి నేను సంతోషపడుతున్నాను.

హిందుస్థాన్ షిప్ యార్డ్ చారిత్రాత్మకమైన పరిశ్రమ.  అది కూడా కుంటు పడిపోతూ ఉంటే, దానిని తూర్పు నౌకా దళంలో విలీనం చేసే గొప్ప కార్యక్రమం చేపట్టారు.

ఉ.10.30

బ్రాండెక్స్ కంపెనీ తీసుకువచ్చి, అక్కడ ప్రారంభించి, 50 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించే ఒక గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన ముఖ్యమంత్రి గారిని ఎందుకు మీరు విమర్శిస్తున్నారని అడుగుతున్నాము.  నిర్మాణాత్మకమైన సూచనలు చేయండి.  చేసి, ప్రజల చేత సెబాష్ అనిపించుకోండి. మమ్మల్ని మీరు పొగడక్కర్లేదు.  మంచి కార్యక్రమాలు చేశాం అని మమ్మల్ని వేదిక మీద పొగిడితే మళ్లా మీ పార్టీ వారు ఎక్కడ జారిపోతారోనని భయం మీకుండవచ్చేమో.  కాని ప్రజలు మిమ్మల్ని హర్షిస్తారు. ప్రజలు మీరు ఒక మంచి కార్యక్రమం చేశారని చెప్పుకుంటారు.  బాగోలేదని చెప్పడం కాదు.  పరిష్కార మార్గాలు చెప్పండి.  కేవలం విమర్శ చేయడం కోసం మీరు లేరు.  మీకు కూడా బాధ్యత ఉంది.  ప్రజలలో మీరు కూడా అంతర్భాగం.  ప్రజలు మిమ్మల్ని కూడా ఎన్నుకున్నారు.  మీ మాటలకు విలువ ఇస్తాం. గౌరవం ఇస్తాం.  చేయలేదని చెప్పడం కాదు.  ఏం చేయాలో చెప్పాలి.  మీరందరూ కూడా సహకరించాలి.  తప్పులెన్న వారు తమ తప్పు లెరుగగరు విశ్వదాభిరామ వినుర వేమ అన్నారు.  అత్త కోడల్ని, కోడలు అత్తని సాధించినట్లు అక్కడ కూర్చుని విమర్శించడం కాకుండా, సద్విమర్శలు చేసి, ఈ ప్రభుత్వాన్ని చక్కగా, పారదర్శకంగా, అమ్మో తప్పు చేస్తే ప్రతిపక్షం వారున్నారు, వాళ్ల దగ్గర పెట్టుకుని పని చేయాలి, అదేమీ బలహీనంగా లేదు, బలంగా వుంది, మనల్ని వాచ్ చేస్తున్నారు, హెచ్చరిస్తున్నారు, వాళ్ల దగ్గర పెట్టుకుని పని చేయాలనే విధంగా చేస్తే అధికారంలో వున్న మా సభ్యులు కూడా గుర్తుంచుకుంటారని చెబుతున్నాము.

ఈ రోజు ప్రజాప్రతినిధులు కావడం చాలా కష్టం.  అవ్వడం ఎంత కష్టమో సమాజంలో నిలబడటం కూడా అంత కష్టం.  ప్రజలు చాలా ఎక్కువ కోరుకుంటున్నారు. ప్రజాప్రతినిధులు నిత్యం తమకు కనబడాలంటున్నారు.  మా సమస్యల గురించి తెలుసుకోవాలని కోరుకుంటున్నారు.  ప్రజాసమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించాలంటున్నారు. ప్రజలలో మమేకం కావాలంటున్నారు.  వారందరికీ స్ఫూర్తిదాత రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారని మనవి చేస్తున్నాము. ముఖ్యమంత్రిగా వారు ఏసీ రూముల్లో కూర్చో లేదు.  పల్లెబాట, నగరబాట, ప్రజాపథం, మహిళా సంఘాలతో మహిళా సాధికారత కోసం సమావేశాలు వంటి ఎన్నో కార్యక్రమాలు పెట్టి, ప్రజలలో మమేకమై, ప్రజల విశ్వాసం పొంది, నమ్మకం పొంది, ఇది మీ ప్రభుత్వం అని చెప్పి, ప్రజల భావాలు తెలుసుకొని, మరికొన్ని సరికొత్త మార్గాలు అన్వేషించి, ఈ రాష్ట్రం ఆర్థికంగా కుంటుపడకుండా చూస్తూ, మా సీనియర్ నాయకులు, ఈ రాష్ట్ర శాసన సభకు ద్రోణాచార్య వంటి వారు శ్రీ రోశయ్య గారి అండదండలు కూడా తీసుకుని, ఆర్థిక పరిపుష్టిని ఈ రాష్ట్రానికి చేకూర్చి, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేపట్టాలంటే ధనం నిలువ వుండాలి.  ఆర్థికంగా కుంటు పడితే ఏ పథకం చేపట్టలేము.

కాని ఆ పార్టీ వారు కూడా అప్పట్లో కొన్ని పథకాలు చేపట్టేవారు.  డబ్బు వుండేది కాదు.  దానికి ఎట్లా ఇచ్చేవారంటే – కోటి వరాలు అని చెప్పి, గరిటె నూనె ఇచ్చి, అత్తగారి నెత్తికి, మామ గారి జుట్టుకి, మంగలి వాడి కత్తికి సరిపెట్టుకోమన్నట్టుగా ఆ రోజు నిధులు తక్కువ, పథకాలు ఎక్కువ. ఆచరణ సాధ్యం కానివి అనేకమైన వాగ్దానాలు ప్రజలకు ఇచ్చి, వాటిని నిలబెట్టుకోలేక ప్రతిపక్షంలో కూర్చున్నారన్న సంగతి ఎందుకు మరిచిపోతున్నారని అడుగుతున్నాము.

ఏది ఏమైనా ఇది 13వ శాసన సభ. ఎంతోమంది కొత్త శాసన సభ్యులు వచ్చారు. నేను కూడా కొత్త శాసన సభ్యుడనే. ఈవేళ ప్రతి పార్టీ కూడా నిర్మాణాత్మకమైన పాత్రను ఈ రాష్ట్రంలో పోషిస్తుందన్న నమ్మకం నాకుంది. జయప్రకాష్ నారాయణ్ గారు, చిరంజీవి గారు, కిషన్ రెడ్డి గారు, ఇతర పక్షాల నాయకులు కిరణ్ కుమార్ రెడ్డి గారు స్పీకరుగా ఎన్నికైన పుడు తీసుకువచ్చి కుర్చీలో కూర్చోబెట్టేరు. అక్కడ కూర్చోబెట్టింది కిరణ్ కుమార్ రెడ్డి గారిని కాదు, ఒక ఉన్నతమైన, ఉదాత్తమైన, ఉత్కృష్టమైన పదవిలో సభాపతి గారిని కూర్చోబెడుతున్నారు. అందరూ స్వాగతం పలికారు. అందరూ ఆశీస్సులు అందజేశారు. నిర్మాణాత్మకంగా సభను నడపమని చెప్పేరు. దురదృష్టం ప్రధాన ప్రతిపక్షం మాత్రం అభినందించలేకపోయారు. అశోకగజపతి రాజు గారి చేత అభినందించే కార్యక్రమం పెట్టించారు. ఒక తప్పుడు సంకేతాన్ని మాత్రం ప్రజలకు అందించేరని నేనీ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎందుకంటే తప్పును తప్పు అని, ఒప్పుని ఒప్పు అని మనం చెప్పుకునే పరిస్థితిలో వుండాలని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రోజు ఇందిరమ్మ ఇళ్ల గురించి చెప్పాలంటే – ఎవరికి ఇళ్లు లేవో, ఎవరికి కొంపా గోడూ లేవో , అట్లాంటి వారి గురించి, హరిజనుల గురించి, గిరిజనుల గురించి, బలహీన వర్గాల గురించి, తాడిత పీడిత వర్గాల ప్రజానీకం గురించి ఆలోచన చేసి, వారికి నిలవడానికి నీడ నిచ్చి, ఇళ్ల నిచ్చి, వారికి ఏ రకంగా భద్రత నివ్వాలో ఆలోచించి, వారికి ఇందిరమ్మ ఇళ్లను కట్టించి, వారికి నిలువ నీడనిచ్చే ఒక గొప్ప శాశ్వతమైన కార్యక్రమాన్ని చేసిన ముఖ్యమంత్రి గారికి ప్రశంసాపత్రం మీరు ఇవ్వలేకపోవచ్చు. కాని ఈ రాష్ట్ర ప్రజలు మాత్రం ఇచ్చేరని చెప్పడానికి నేనెంతో సంతోషపడుతున్నాను.

మత్స్యకారుల గురించి చెప్పాలి. వాళ్లు వేటకు సముద్రంలోకి వెడితే మరల ఇంటికి తిరిగి వచ్చే వరకూ, దిన దిన గండం నూరేళ్ల ఆయుష్షు అనే విధంగా వుంటే, వారికి భద్రత కల్పించి, ఎన్నో రాయితీలు కల్పించి, ఎన్నో సబ్సిడీలు ఇచ్చి, ఈ ప్రభుత్వం మీది, ఈ ప్రభుత్వంలో మీ భాగస్వామ్యం ఎంతో వుందని చెప్పి, అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా వుందీ అంటే అది రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వమే అని చెప్పడానికి నేనెంతో సంతోషపడుతున్నాను. ఈవేళ ఎన్నో కార్యక్రమాలు చేపట్టేరు. ముస్లిమ్ మైనారిటీలకు 4 శాతం రిజర్వేషను ఇచ్చే కార్యక్రమం చేపట్టి, వారికి ఫీజ్ రీయింబర్సుమెంటు ఇచ్చి, స్కాలర్‌షిప్పుల దగ్గర నించి, హాస్టల్స్ దగ్గర నించి, స్కూల్సు వరకూ, ఉన్నత చదువుల వరకూ అనేక కార్యక్రమాలు చేపట్టేరు. విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి దక్కిందని చెప్పడానికి నేను చాలా సంతోష పడుతున్నాను. ఒక సీటు రావాలంటే కష్టంగా వుండేది. అప్పట్లో ఒక్క విశ్వవిద్యాలయం వుండేది. కాని ఈ రోజు 23 జిల్లాలకు ప్రతి జిల్లాలో ఒక విశ్వవిద్యాలయం వుండాలి, ఐఐటి వుండాలి, ఐటిఐ సాంకేతిక పరిజ్ఞానం వుండాలి, కమ్యూనికేషన్ స్కిల్సు నేర్పించాలి, విద్యార్థులలో ప్రతిభాపాటవాలు బైటకు తీసుకురావాలి అనే ఒక పట్టుదల, దీక్ష ఉన్న ముఖ్యమంత్రి గారు విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి, యువతకు ఒక ఆశాదీపంగా, ఒక ఆరాధ్యదైవంగా నిలిచిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి దక్కింది. ఎవ్వరైతే బలహీన వర్గాల వారున్నారో, ఎవరైతే ఆర్థిక స్తోమతు లేదో ఆ వర్గాల వారికి ఉన్నత చదువులు చదువుకోడానికి అవకాశాలు నేను ఇస్తాను, మీ కుటుంబ పరిస్థితులు బాగా లేవు కాబట్టి అని చెప్పి, ఫీజు రీయింబర్సుమెంటు ఇచ్చి, అటు ఇంజనీరింగ్ కాలేజీలలో గాని, ఇటు వైద్య కళాశాలల్లో గాని, ఎంబిబీఎస్

కోర్సుల్లో గాని, ఇతర రంగాలలో గాని చదువుకునే అవకాశాలు కల్పించారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి కూడా బడ్జెటులో దాదాపు రూ.350 కోట్లకు పైగా నిధులు కేటాయించే కార్యక్రమం చేపడుతున్నారని విన్నందుకు నేనెంతో సంతోషపడుతున్నాను.

ఈ రోజు గవర్నరు గారి ప్రసంగం అనేది ఒక తెరిచిన పుస్తకం. అదేదో కరపత్రమని నిన్న ఏదో పత్రికలో చూశాము. గవర్నరు గారి ప్రసంగాన్ని మనం అపహాస్యం చేయకూడదు. గవర్నరు గారి ప్రసంగంలో ఏదైనా తప్పు ఉంటే, సిద్ధాంతపరంగా తప్పులుంటే, ప్రభుత్వం నిర్మాణాత్మకంగా చేయలేని అవాస్తవాలుండి, వక్రీకరిస్తే విమర్శించాలి, వేరే రకంగా సూచనలివ్వాలి గాని, గవర్నరు గారి ప్రసంగం ఒక డాక్యుమెంటు. దానిని కరపత్రం అనడం తప్పు. ఇది మంచిదా? ఇది మంచి సంప్రదాయమా అని నేను అడుగుతున్నాను. కొత్తగా వచ్చిన మావంటి వారికి చేయవలసిన మార్గదర్శకత్వమా అని అడుగుతున్నాను.

ముఖ్యమంత్రి గారు చెప్పింది చేస్తారు. వారు అనేక సందర్భాలలో అక్కడకు వచ్చారు. అనేక సందర్భాలలో వచ్చారు. వారొకసారి వచ్చినపుడు మేము కోరేము. అయ్యా, ముఖ్యమంత్రి గారూ, మాకు ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు లేవు, ఇందిరమ్మ ఆదర్శ వార్డులు లేవు, మాకు పెన్షన్లు ఇవ్వాలి, నగరంలో అల్లాడిపోతున్నారు. గ్రామాలలో మీరిచ్చారు. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షను ఇవ్వాలి అంటే, వారు తక్షణమే జిల్లా కలెక్టరును సంప్రదించి, ఎంతమంది అర్హులున్నారు అని అడిగేరు. వెంటనే 26 వేల మంది అర్హులు ఉన్నారు అని అన్నారు. ఆ 26 వేల మందికి తాము హైదరాబాదు వెళ్లే లోపున ఉత్తర్వులు జారీ చేసిన సంఘటన మీకు ఈ సభ ద్వారా గుర్తు చేస్తున్నాను అధ్యక్షా.

అధ్యక్షా, ఈ సందర్భంలో నాకొక కథ గుర్తుకు వస్తోంది అధ్యక్షా. ఒక గ్రామంలో ఒక పులి ప్రవేశించిందట. పులి ప్రవేశించగానే ప్రజలు మునసబు గారికి చెప్పేరట పులి ప్రవేశించిందని. వారు వెళ్లి రెవిన్యూ ఇన్స్‌పెక్టరు గారికి కంప్లయింట్ ఇచ్చారట. ఆ కంప్లయింటు తహసిల్దారు గారికి, తహసిల్దారు గారు ఆర్డీవో గారికి, ఆర్డీవో గారు డిఆర్వో గారికి, వారు జాయింట్ కలెక్టరు గారికి, వారు కలెక్టరు గారికి, కలెక్టరు గారు రెవిన్యూ బోర్డుకు, రెవిన్యూ బోర్డు గవర్నమెంటుకు, గవర్నమెంటు సెక్రటేరియట్‌లో గుమాస్తాకు పంపేరట ఆ కాగితం అధ్యక్షా.

ఉ.10.40

ఆయన ఆ కాగితాన్ని అటు, ఇటు తిప్పి తిప్పి చూసి దానిపై ఒక క్వొరీ వ్రాశారు. అందులో అసలు ఈ పులిని ముందు ఎవరు చూశారు? అది ఆడదా లేక మగదా? పులి వెళ్లిన చోట ఎంత మంది ప్రజలు ఉన్నారు? ఆ ప్రజల్లో ఎంత మందికి తుపాకీ లైసెన్సులు ఉన్నాయి? వంటి క్వొరీలు వేసి ఆ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌కి పంపించారుట. ఆ ఆర్.ఐ. ఆ కాగితాన్ని పట్టుకొని గ్రామంలోకి వెళ్లేప్పటికే ఆ గ్రామం ఖాళీ అయిపోయిందిట. ఆ రకంగా ఆనాటి ప్రభుత్వ పాలనా విధానం ఉండేది. కానీ నేడు ఈ ప్రభుత్వంలో అలా జరగడం లేదు. ఈ ప్రభుత్వంలో జడత్వం లేదు. ఈ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలు ప్రజల చెంతకు తక్షణమే చేరాలి. ఆ ఫలాలను ప్రజలు
అనుభవించాలి. ఎప్పుడో మనం వాగ్దానం చేశాం కనుక ఎన్నికల ముందు మనం ఆ కార్యక్రమాలను ఇవ్వవచ్చన్న నానుడి ఈ ప్రభుత్వానికి లేదని నేను తెలియజేస్తున్నాను. చేనేత, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, చేనేత పని వారి వృ

త్తులు పోయాయి. వారిలో ఆత్మవిశ్వాశాన్ని పెంపొందించడానికి, ముఖ్యమంత్రి గారు అనేక చర్యలు తీసుకొంటూ, ఒక కార్పోరేషన్‌ని ఏర్పాటు చేశారు. వీరికి ఆర్థికంగా వెసలుబాటు కల్పిస్తున్నారు. ఈ ప్రభుత్వం మీది, మీకు కావాల్సిన అనేక కార్యక్రమాలను చేస్తోందన్న ఒక లక్ష్యంతో, ఒక పరిపూర్ణమైన నమ్మకాన్ని ప్రభుత్వంపై ఉంచండని చెప్పి అనేక రకాలైన కార్యక్రమాలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి గారికే దక్కుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ప్రజాయోగ్యమైన అనేక కార్యక్రమాలను మనం ఈ సభ ద్వారా చేసుకోవాలి. ఈ 13వ శాసనసభలో ఎటువంటి నిర్ణయాలు గైకొని చట్టాలను తయారు చేస్తారా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. తీసుకొన్న అన్ని నిర్ణయాలను ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుందా అని వారు ఎదురు చూస్తున్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి గారు మ్యానిఫెస్టోను ప్రకటించ లేదు. నేను కూడా ఎన్నికల్లో కాంటెస్ట్ చేశాను. ఏమిటి, మా ముఖ్యమంత్రి గారు మ్యానిఫెస్టో ప్రకటించ లేదని అనుకొన్నాను. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాల వారు 'నగదు బదిలీ' పథకం 'ఉచితంగా టీవీ లను ప్రజలకు ఇస్తామని అనేక వాగ్దానాలు చేశారు. కానీ, ముఖ్యమంత్రి గారు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు ఎక్కడా ఇటువంటి వాటిపై మాట్లాడ లేదు. మ్యానిఫెస్టో ఏమిటని మేమడిగితే 'ఐదు సంవత్సరాల మన పరి పాలనే మ్యానిఫెస్టో' అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇదే మ్యానిఫెస్టోగా మనం ప్రజలకు చెప్పాలని అన్నారు. మ్యానిఫెస్టోలో పొందుపరిచింది అమలు చేయాలి, ఆ విధంగా వారు ఐదు సంవత్సరాలు అమలు చేశారు. మళ్లీ మరో ఐదు సంవత్సరాలు ఇంకా పరిపుష్టంగా, బలీయంగా, ఆత్మవిశ్వాసంతో, చిత్తశుద్ధితో కార్యక్రమాలను అమలు చేయాలని మన ముఖ్యమంత్రి గారు భావించారు. అందుకే ప్రజలు మా పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చే విధంగా తీర్పుని ఇచ్చి ఇక్కడ మమ్మల్ని కూర్చోపెట్టారని తెలియజేస్తున్నాను. మేము ఎటువంటి భేషజాలకు పోకుండా, వినమ్రతతో పనిచేస్తున్నాము. ప్రజలు ఇచ్చిన తీర్పు మంగళకరమైంది, గౌరవనీయమైందిగా భావించి మంచి మంచి కార్యక్రమాలు చేపట్టడానికి మన ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకొంటున్నారు. ముఖ్యమంత్రి గారిపై ప్రజలకు పరిపూర్ణమైన విశ్వాసం, నమ్మకం ఉంది. రాష్ట్రంలో తాడిత పీడిత వర్గాల ప్రజలు, అన్నమో రామచంద్రా అంటూ అలమటిస్తున్న దరిద్ర నారాయణులు ఎంతో మంది ఉన్నారు. ఈ ప్రభుత్వం ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేస్తుందన్న నమ్మకంతో ప్రజలు మమ్మల్ని ఇక్కడ కూర్చోపెట్టారు. మేము ఎందుకు తప్పు చేస్తాం. మేము తప్పు చేస్తే మీరున్నారన్న భావన మాలో ఉంది. ఆ భావన మీరు పోగొట్టుకోరాదని మేము కోరుకొంటున్నాము. మేము ప్రజాస్వామ్య వాదులం. ప్రజాస్వామ్యం పై మన ముఖ్యమంత్రి డా. రాజశేఖరరెడి గార్కి పూర్తి నమ్మకం ఉంది. శ్రీమతి సోనియా గాంధీ, మన్‌మోహన్ సింగ్ గారి నాయకత్వంలో సుస్థిర ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడింది.

దురదృష్ట వశాత్తు వారు 'గ్రామీణ ఉపాధి పథకాన్ని' కూడా అపహాస్యం చేశారు. గతంలో గ్రామాల నుండి పట్టణాలకు వలస వెళ్లే పరిస్థితి ఉంటే, ఇతర రాష్ట్రాలనుండి మన రాష్ట్రానికి ప్రజలు వలస వచ్చారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ముఖ్యమంత్రి డా. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో 'ఉపాధి హామీ పథకం' సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, ఉపాధి లభిస్తుందనే నమ్మకంతో వారు ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకొంటున్నారని తెలియజేస్తున్నాను. గ్రామాల్లోని ప్రజలు నేడు పట్టణాలకు వలస పోలేదు. గతంలో అపార్ట్‌మెంట్స్ కడుతుంటే, మాకు పనివ్వండి, మాకు పనివ్వండి అంటూ పేద ప్రజానీకం వలస బాట పట్టారు. కానీ నేడు బిల్డర్స్, కూలీకి ఎవరు వస్తారని అడిగే పరిస్థితి వచ్చింది. కూలీలు లభించని సందర్భాల్లో ఇంటి యజమానే తట్ట నెత్తిన పెట్టుకొని సిమెంట్ తీసుకొని వెళ్లి మేస్త్రీకి అందించి ఇళ్లు కట్టుకొనే పరిస్థితి వచ్చింది. నేడు గ్రామాల్లో ఆరోగ్య కరమైన వాతావరణం ఏర్పడింది. 'ఉపాధి హామీ పథకం' మంచి కార్యక్రమం. ప్రజలు

హర్షిస్తున్న కార్యక్రమం. ఈ కార్యక్రమంలో ఏమైనా తప్పులు జరిగితే నిర్మాణాత్మకమైన సలహాలను, సూచనలను ఇచ్చి కార్యక్రమ అమలుకు మరింత చేయూత ఇవ్వాలని మిమ్మల్ని కోరుతున్నాము. ఈ రోజు సభలో మీరు ఒక్కరే ప్రతిపక్షం అనుకొంటే పొరపాటు. ప్రతిపక్షంలో చాలా పార్టీల వారు ఉన్నారు. ప్రజలచేతఎన్నుకోబడి అధికారంలోకి రావాలని, ప్రజల ముందుకి వెళ్లి ఎజండా చెప్పిన పార్టీల వారు ఉన్నారు. వారందరిపైనా నేడు బాధ్యత ఉంది. కొత్తగా వచ్చిన రాజకీయ పార్టీ 'ప్రజా రాజ్యం' మరియు అంతకు ముందు సామాజిక సంస్థగా ఉండి, రాజకీయ సంస్థగా మారిన 'లోక్ సత్తా' వంటి పార్టీల సూచనలు కూడా ఈ ప్రభుత్వానికి కావాలి. 'భారతీయ జనతాపార్టీ' కూడా ప్రతిపక్షంలో ఉంది. తెలుగుదేశం పార్టీ వారు వామపక్షాల గొంతు నొక్కారు. గొంతు ఎందుకు జీర పోయిందో తెలియదు. పోరాటాలే ఊపిరిగా ఉన్న వామపక్షాల గురించి ఏమి మాట్లాడమంటారు అధ్యక్షా. చంద్రబాబు నాయుడు చెంతకు చేరినప్పుడే వారి ఆత్మాభిమానం దెబ్బతిందో లేదో నేను చెప్పలేకపోతున్నాను. కానీ, భారతదేశంలో వామ పక్షాలు ఉనికి కోల్పోయిన పరిస్థితిని వారు గుర్తించాలి. వెస్ట్ బెంగాల్‌లోని నందిగ్రామ్, సింగూర్‌లో జరిగిన సంఘటనలు దేశానికే సిగ్గు చేటైనవి ఉన్నాయి. వెస్ట్ బెంగాల్‌లో అనేక సీట్లు తెచ్చుకొన్న ఘనత కాంగ్రేస్ పార్టీకి, దాని మిత్రపక్షమైన తృణమూల్ కాంగ్రేస్‌కి దక్కాయని తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రాన్ని ఎన్నో రంగాల్లో మనం అభివృద్ధి చేసుకోవాలి. సంక్షేమం, ఉపాధి రంగాలకు పెద్దఎత్తున ప్రాధాన్యత ఇవ్వాలి. ఆనాడు ఉచిత విద్యుత్‌ని ఇస్తామని మా పార్టీ వారు చెపితే అవహేళన చేశారు. అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేసిన వెంటనే రాజశేఖరరెడ్డి గారు తొలి సంతకం ఉచిత విద్యుత్ ఫైల్‌పై చేసి, ఐదు సంవత్సరాల పాటు ఉచిత విద్యుత్‌ని ఇచ్చినా, ఒక్క మారైనా ప్రతిపక్ష పార్టీల వారు అభినందించలేదు. మొన్న తిరిగి ప్రమాణస్వీకారం చేసిన **ము**ఖ్యమంత్రి గారు తొమ్మిది గంటల పాటు ఉచిత విద్యుత్‌ని సరఫరా చేస్తామని చెప్పారు. కిలో బియ్యం రెండు రూపాయల చొప్పున ఇస్తున్న బియ్యం కోటాను 30 కేజీలకు పెంచారు. ఈ ప్రభుత్వం ఇవన్నీ ఒక పేద వాడి కోసం, మధ్యతరగతి కుటుంబీకుని గురించి చేస్తున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఉద్యోగస్థుల గురించి ఆలోచన చేశారు. ఉద్యోగస్థులకు భద్రత కల్పించాలని వారికి కావాల్సిన కార్యక్రమాలను చేయాలని, వారు, వారి కుటుంబాలు బాగున్నప్పుడే సమర్ధవంతమైన పరిపాలన, దక్షత కలిగిన ప్రభుత్వం ముందుకు వెళుతుందని, వారి సహకారం కావాలని ముఖ్యమంత్రి గారు కొన్ని నిర్ణయాలు తీసుకొన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

భారతదేశంలోనే ఎక్కడా కనీ విని ఎరుగని విధంగా ముఖ్యమంత్రిగారు 'పావలా వడ్డీ' కార్యక్రమాన్ని ఈ ఆంధ్ర రాష్ట్రంలో రూపొందించారు. రాష్ట్రంలో ఉన్న మహిళలు, ఆడపడుచుల్లో ఒక పరిపూర్ణమైన విశ్వాసం ఈ కార్యక్రమం ద్వారా ఏర్పడింది. ఈ కుటుంబానికి నేను కూడా బాధ్యురాల్ని, ఈ కుటుంబంలో నాకు కూడా బాధ్యత ఉంది అనే భావాన్ని, బాధ్యతను ముఖ్యమంత్రి గారు వారిలో కల్పించారు. ఈ రోజు మహిళల్లో వారి హక్కుల గురించి, వారి సాధికారత గురించి, వారి చైతన్య వంతులయ్యారని చెప్పినందుకు నేను సంతోషపడుతున్నాను. దీనికి స్ఫూర్తిదాత వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు. మహిళా సంఘాలతో ముఖ్యమంత్రి గారు కార్యక్రమాలు పెట్టడం, సమావేశాలు ఏర్పాటు చేయడం, వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం వంటి వాటిపై ముఖ్యమంత్రి గారు కనబరచిన శ్రద్ధ మాకు తరువాత తెలిసింది. ఆయన ఒక గొప్ప మానవతావాది. మహిళల్లో చైతన్యం రావాలని, ధైర్యం రావాలని కుటుంబానికి అండాగా ఉండే ఒక ఆయుధంగా వారు ఉండాలని, ఒక దయనీయమైన స్థితిలో, నైరాస్యంలతో ఉండరాదని, మహిళలకు హక్కులు

కల్పించడం, మా హక్కు ఇది అని అడగే ఒక గొప్ప సాంప్రదాయాన్ని ఈ రాష్ట్రంలో ప్రారంభించిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికే దక్కింది.

దేశానికి దశ, దిశానిర్దేశించే మహిళ రాష్ట్ర ప్రతిగా ప్రతిభా పాటిల్ గారు ఉండగా, సమరయోధుడు జగ్జీవన్‌రామ్ గారి కుమార్తె మీరా కుమార్ గార్ని తొలి మహిళా లోక్‌సభ స్పీకర్‌గా నియమించారు. ఆడపడుచులకు అర్ధ రాత్రి రక్షణ లేని దయనీయమైన పరిస్థితులు ఉన్నాయని సభ్యులు చేసిన ప్రసంగాలు ఇక్కడ ఉన్నాయి.

ఉ.10.50

ఆడపడచులు గృహ హింసలకు గురవుతున్నారనే పరిస్థితులు ఈ రోజు వున్నాయి, మనం పత్రికలలో వార్తలను కూడా చూస్తున్నాము. మానవ ప్రవృత్తిలో మార్పు రావడం లేదు. ఇటువంటి పరిస్థితులను గమనించే మన ముఖ్య మంత్రి గారు ఒక మహిళా శాసన సభ్యురాలిని మంత్రిగా, హోం మంత్రిగా చేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ విధంగా చేసిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి దక్కిందని నేను చెబుతున్నాను. 5 గురు మహిళలను మంత్రులుగా చేశారు. 5 గురు మహిళలకు మంత్రి పదవులు యిచ్చారు. మొన్న 2009 ఎన్నికలలో ( ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశించి) మీకు ప్రజలు, మహిళలు ఏ విధంగా బుద్ధి చెప్పారోఅందరికీ తెలుసు. మహిళల గురించి ఎక్కువగా మాట్లాడినటువంటి వారు ఈ చరిత్రలో నిలవలేక పోయారు. ఎందుకు నేను యింత ధైర్యంగా మాట్లాడుతున్నానంటే మా స్పీకర్ గారు యిప్పుడే సభలోకి వచ్చారు. అధ్యక్షా, నేను మీకు సవినయంగా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

నేను శాసన సభ్యుడిగా యిక్కడ వున్నప్పుడు, మన నేటి సభాపతి గారు యిక్కడ చీఫ్ విప్‌గా వున్నారు. నేను ఎవరికి కనిపించినా కనిపించకపోయినా వారికి కనిపించి అటెండెన్సు వేయించుకునే వాడిని. ఎందుకంటే వారు చీఫ్ విప్‌గా చాలా సమర్థవంతంగా తమ బాధ్యతలు నిర్వహించారు. సభ్యులందరూ సభకు రావాలి. ప్రొసీడింగ్సు ఏమి జరుగుతున్నాయో అందరూ ఫాలో కావాలి అని వారు అనేవారు. సభలో జరుగుతున్న కార్యకలాపాలు అందరూ తెలుసుకోవాలి అని అనుకునే వారు. అందుకే సభకు వచ్చి ప్రొసీడింగ్సును ఫాలో కావాలని చెప్పి నాకు సూచన చేసిన వ్యక్తి ఎవరైనా వున్నారంటే వారు మాత్రమే. ఆ నాడు మన చీఫ్ విప్‌గా వున్న మన స్పీకరు గారేనని నేను ధైర్యంగా తెలియజేస్తున్నాను. మా నాన్న గారు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ గారు, మన స్పీకర్ గారి తండ్రి గారు అమరనాథ్ రెడ్డి గారికి ఇద్దరికీ మంచి సన్నిహిత సంబంధాలుండేవి. అందుచేత ఆ నాడు నేను శాసన సభ్యుడిగా యిక్కడకు వచ్చినప్పుడు వారు ' నీవు శాసన సభ్యుడిగా యిక్కడకు వచ్చావు, కాబట్టి శాసన సభలో కూర్చుని, యిక్కడ జరుగుతున్న శాసన సభా కార్యక్రమాలన్నింటినీ గమనించమని ' చెప్పారు. అందుకే వారు చెప్పిన విధంగా నేను శాసన సభ నుంచి బయటకు వెళ్లడానికి గాని, సభకు రావడం మానివేయడం గాని చేయడానికి ధైర్యం చేసే వాడిని కాదు. వారు ఆ నాడు శాసన సభ చీఫ్ విప్‌గా సభలోకి వచ్చి సభ్యులు ఎవరు వున్నారు, ఎవరు లేరు అన్నది చూసే వారు. గమనిస్తూ వుండే వారు. ఆ విధంగా నాలో శాసన సభ్యుడిగా నాలో క్రమశిక్షణ పెరిగింది. సభ్యులందరికీ యిది ఒక స్ఫూర్తి దాయకం కావాలి. ఈ రోజు మనకు చీఫ్ విప్‌గా భట్టి విక్రమార్క గారు వచ్చారు. వారి సూచనలను కూడా మేమంతా వింటాం .

అధ్యక్షా, ఈ రోజు ఈ రాష్ట్రంలో కలవర పెడుతున్న సమస్యలను గురించి మనం ఆలోచన చేయాల్సి వుంది. ధరలు విపరీతంగా పెరిగి పోయాయని ఈ రోజు ప్రజలు గగ్గోలు పెట్టే కార్యక్రమం జరుగుతూ వుంటే, ప్రతి పక్షాలు దానికి ఆజ్యం పోసే పరిస్థితులుఈ రోజు వున్నాయి. గడచిన 5 సంవత్సరాలకాలంలో మన రాష్ట్ర ముఖమంత్రి గారు ధరల పెరుగుదలను అరికట్టేందుకు గాను ఎన్నో చర్యలు తీసుకున్న విషయాన్ని మనంఈ సభలో గుర్తు చేసుకోవాలి.

ప్రతిపక్షాల వారు నిర్మాణాత్మకమైన సూచనలు చేయలేరు. ఎందుకంటే వారు రైతుల వద్దకు వెళ్లి మీకు గిట్టుబాటు ధర లేదని చెబుతున్నారు, కూలీల వద్దకు వెళ్లి మీకు సరైన కూలీ లభించడం లేదంటారు. వస్తున్న కూలీ చాలా తక్కువని చెబుతారు. వర్తకుల వద్దకు వెళ్లి మీపై పన్నుల భారం మోపుతున్నారని చెబుతున్నారు. వీరి ఈ పద్ధతి ఎలా వుందంటే, '' అల్లుడు మరణించాలి – కాని కూతురికి వైధవ్యం రాకూడదు '' లాగా వుంది. ఇది ఎక్కడ సాధ్యం అధ్యక్షా! ధరల విషయం అన్నది ప్రజలందరికీ సబంధించిన సమస్య. దీనిని ఒక నిర్మాణాత్మకమైన ప్రశాంత వాతావరణంలో పరిష్కరించుకోవాలి. ఏ రకంగా చేయాలో ఏ వైనా సూచనలు వుంటే ముఖ్యమంత్రి గారికి తెలియజేయాలి.

అందుకే మా ముఖ్య మంత్రి గారు దీని గురించి ఎన్నో రకాలుగా గమనించి, ఆలోచించి, ఎన్నో రాయితీలు కల్పించి,సబ్సిడీలు కల్పించారు. ఈ రోజు రేషన్ డిపోల ద్వారా పప్పు దినుసులు , ఉల్లిపాయలు, చింతపండును యిచ్చేటువంటి ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మాత్రం నేను ఈ సందర్భంగా మనవి జేస్తున్నాను.

ఎందుకంటే గడచిన 5 సంవత్సరాల కాలంలో నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేయగలిగింది కనుక , ఈ ముఖ్యమంత్రి గారు చేయగలిగారు కనుక , ఒక శక్తివంతమైన ముఖ్యమంత్రి , సమర్థవంతమైన నాయకుడు, ప్రజలను ప్రభావితం చేయగలిగినటువంటి ముఖ్యమంత్రి గనుక , నిజానికి ప్రజలను ప్రభావితం చేయడం అంటే అది మామూలు మాట కాదు. అందుకు నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేయాలి. శక్తివంతమైన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేయగలిగితేనే, ప్రజల అభిమానం సంపూర్ణంగా మనం పొందగలుగుతామని నమ్మేటువంటి వ్యక్తి మన ముఖ్య మంత్రి గారు కనుక, ఈ రోజు ఆయనను ఒక గొప్ప వ్యక్తి అని ఈ రోజు ప్రతి ఒక్కరూ కుడా అనగలుగుతున్నారని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఈ రోజు మీరెవరూ వారికి సర్టిఫికేట్ యివ్వక్కరలేదు. ప్రజలే ఒక పెద్ద సర్టిఫికెట్ యిచ్చారు. ఐదు సంవత్సరాల పాలన అందించాం, మరొక ఐదు సంవత్సరాల పాలన మీ చేతిలో పెట్టామని, ఈ రాష్ట్ర భవితవ్యాన్ని మీ చేతిలో పెట్టామని ప్రజలు అంటున్నారు. ప్రజలు మా జీవితాలను మీ చేతిలో పెట్టాము, మా జీవితాలను చక్క దిద్దండి, మా జీవితాలను సన్మార్గంలో పెట్టండని , మా జీవితాలలో వెలుగు నింపండని , మా ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచండని చెప్పే విధంగా ఈ రాష్ట్రంలోని ప్రజలు ఈ రోజు ఎన్నికలలో కాంగ్రెసు పార్టీని గెలిపించి తీర్పునిచ్చారు. ఆ విధంగా ఈ రోజు వారిని ముఖ్యమంత్రిగా కూర్చోపెట్టారని చెప్పడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను.

ఈ రోజు ప్రజలకు ఒకటి కాదు ఎన్నో బాధలున్నాయి. ఈ రోజు వారికి సరైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ ప్రభుత్వం చిత్త శుద్ధితో చేసేటువంటి కార్యక్రమాల గురించి వారు ఆలోచన చేయాల్సి వుంది. భారీ నీటి పారుదల ప్రాజెక్టులను తీసుకోవడం జరిగింది. ఒకప్పుటి ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు

తీసుకున్నటువంటి ప్రాజెక్టులు, నిర్మించిన ఆనకట్టలు ఈ నాడు శిథిలావస్థలో వుంటే , వాటిని ఆధునీకరించేందుకు గాను కోట్లాది రూపాయల నిధులను తీసుకు వచ్చి , వాటికి నిధులు కేటాయించి, బాగు చేయించి, ఆ నీరు వృధాకాకుండా , సాగు నీరు అందరికీ అందేలాగా చర్యలు చేపట్టడం జరిగింది. అలాగే భారీ నీటి ప్రాజెక్టులయిన పోలవరం కానీ, ఇంకా ఇతర ప్రాజెక్టులు గానీ , మా ఉత్తరాంధ్ర సృజల స్రవంతి నీటి ప్రాజెక్టులు కానీయండి , వీటిని చేయడం సామాన్యం అయింది కాదు. వీటిని చేయాలంటే సాహసం కావాలి. ధైర్యం కావాలి. బలహీనతలు వున్న వారు, లోలోపల చితికి పోయి బాధపడేటువంటి వారు , స్వార్థం కోసం పనిచేసేటువంటి విధంగా కాకుండా , నిస్వార్థంగా పని చేద్దామని, పదవి ఎంతకాలం వుంటే అంతకాలం ప్రజలకు సహాయం అందించాలని , ప్రజలు అభిమానిస్తే యిక్కడ కూర్చుందామని , ప్రజలు దురభిమానిసే అక్కడ కూర్చుంటామని నమ్మి మా ముఖ్యమంత్రి గారు 2009 ఎన్నికలలో శ్రీమతి సోనియా గాంధీ గారి నేతృ త్వంలో ఈ రాష్ట్రంలో ఎన్నికలలోకి వెళ్లడం జరిగింది.

ప్రజలు మీ నాయకత్వం వుండాలి, ఈ ప్రభుత్వం మీ నాయకత్వంలోనే ముందుకు నడవాలని కోరుకుంటూ తథాస్తు అన్నారు. అందుచేత మేం యిక్కడ కోర్చోవడం, వారు అక్కడ కూర్చోవడం జరిగింది. అక్కడ వారు యిచ్చిన పథకాలు ప్రజలు ఎక్కడా కుడా స్వీకరించలేదు అధ్యక్షా. ఎందుకు స్వీకరించలేకపోయారంటే, చిత్తశుద్ధి లేనటువంటి ,ఆత్మ పరిశుద్ధత లేని కార్యక్రమాలు, స్వార్థపూరితమైనటువంటి కార్యక్రమాలను ప్రజలు గమనించారు. కాబట్టి ఆ పార్టీని ఎన్ని కూటములుగా చేరినా, ఎన్ని రకాలుగా ప్రజలను మభ్యపెట్టినా , ప్రజలను ప్రక్క దారి పట్టించాలన్నా, ప్రజలలో విద్వేషాలు రగిలించాలన్నా, ప్రజలలో పగలూ, ప్రతీకారాలూ చేపట్టాలని వారు చూసినా కూడా వాటన్నింటినీప్రజలు పటాపంచలు చేశారు. ఈ రోజు ప్రజలు మేమందరం ఏకాగ్రతతో వున్నాము, ఏక నిర్ణయంతో వున్నామని, కాంగ్రెసు ప్రభుత్వాన్ని మళ్లా తీసుకు వస్తామని.......

మిస్టర్ స్పీకర్ : శ్రీనివాస్ గారూ యింకా ఎంత టైం పడుతుంది. మీరు ఇప్పటి వరకూ 1.10 గంటల సమయం తీసుకున్నారు. ఇంకొక 5 నిమిషాలు తీసుకుంటారా? 5 నిమిషాలలో పూర్తి చేయండి. ఇంకా యితరులు వున్నారు కాబట్టి మీరు పూర్తి చేయండి.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస రావు : అధ్యక్షా, ఈ ప్రభుత్వం గురించి మనం కొన్ని విషయాలు చెప్పుకోవాలి. ఈ ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాల గురించి మనం చెప్పగలగాలి. అంతకు ముందు ప్రభుత్వం వారు ఎందుకు చేయలేకపోయారో చెప్పాలంటే ఈ రోజు మనం అంతా అన్ని విషయాలనూ చర్చించుకోలేకపోయినా , కొంత మేరకైనా చర్చించవలసిన అవసరం వుంది. నిజానికి ప్రజలు పరిపాలనలోని అంతరాలను బేరీజు వేసుకుంటున్నారు. రాజశేఖర రెడ్డి గారు 5 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా ఏమిచేశారు? అంతకు ముందు ముఖ్యమంత్రిగా వున్న వారు ఏమి చేశారన్న విషయాలను ప్రజలు బేరీజు వేసుకున్నారు. అది చూసే ప్రజలు తీర్పునిస్తున్నారు అధ్యక్షా. ఎన్నికల్లో మేము ఎవరితో కలసి వెళ్లాం అధ్యక్షా? ఎవరితోనూ కలసి కాంగ్రెసు పార్టీ ఎన్నికల బరిలోకి దిగలేదు అధ్యక్షా! ఏక పార్టీగా ఎన్నికలలోకి వెళ్లింది. కాంగ్రెసు పార్టీ, 123 సంవత్సరాల చరిత్ర గలిగిన పార్టీ, గరీబీ హటావో నినాదమిచ్చిన స్వర్గీయ శ్రీమతీ ఇందిరా గాంధీ గారిని స్ఫూర్తిగా తీసుకుని , పేదరికాన్ని నిర్మూలించాలన్న ఒక దృక్పథంతో ముందుకు నడుస్తున్నది కాంగ్రెసు ప్రభుత్వం. ఆ విధంగా నాడు మన ముఖ్య మంత్రి గారు ఎన్నికల బరిలోకి దిగడం జరిగింది. వారు మామూలుగా ఎన్నికల బరిలోకి దిగలేదు. కార్యక్రమాలు చేసి వెళ్లారు.

వాళ్లు లక్ష్యం చెప్పారు మహాకూటమిగా కలసి. భిన్న ధృవాలు వారు. విభిన్న ఆలోచనలు వారివి.

ఉ. 11.00

విభిన్న లక్ష్యాలు, విభిన్న ఆలోచనలు వారికి ఉన్నాయి. వాళ్ల నాయకులంతా అప్పుడు కూర్చొని చర్చించారు. ఈ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, ప్రగతికి, పురోగతికి, రాష్ట్ర ప్రజలకు ఎన్నో కార్యక్రమాలు చేస్తామని చెప్పలేదు. రాజశేఖరరెడ్డి గారిని గద్దె దించాలని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మట్టి కరిపించాలని వాళ్లు మాట్లాడుకున్నారు. ఇది భావ్యమా? ప్రజలు ఎంతో ఆశించారు. మహాకూటమిగా వారు ఏర్పడ్డారు. రాజశేఖర రెడ్డి గారి కంటే గొప్ప కార్యక్రమాలు చేస్తారని ప్రజలు అనుకున్నారు. నారాయణ గారు, రాఘవులు గారు, కె.సి.ఆర్ గారు, చంద్రబాబు నాయుడు గారు ...... అధ్యక్షా..

మిస్టర్ స్పీకర్: హౌస్‌లో లేని వారి పేర్లను మెన్షన్ చెయ్యొద్దండి. ఇది అందరికీ అప్లై అవుతుంది.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస రావు: నేను కొత్త సభ్యుడిని. ఆ మహాకూటమి నాయకులంతా కూర్చొన్నారు. ప్రజలు మామూలుగా ఆశించలేదు. వామపక్షాలు కూడా వారితో జతకట్టాయి. తొమ్మిది సంవత్సరాలు పరిపాలన చేసిన చంద్రబాబు నాయుడు గారు కూడా ఉన్నారు. మారాను, మారాను అని వారు చెప్పారు. రాజశేఖర రెడ్డి గారిని పదవీచ్యుతుడిని చెయ్యాలని వాళ్ల లక్ష్యం. అదే మా ఏకైక లక్ష్యం అని అన్నారు. 2009 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఓడిపోయింది. ప్రజలు వారిని ప్రతిపక్షంలో కూర్చొపెట్టారు. ముఖ్యమంత్రి గారు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను చివరికి 104,108 సేవలను కూడా అవమానించారు. ఆనాడు కోటి వరాలని చెప్పి అన్నారు. కోటి వరాలు ఎక్కడికి పోయాయి? నగదు బదిలీ పథకాన్ని, ఉచిత కలర్ టీవీలను ప్రజలు నమ్మలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని అభివృద్ధిపరిచేందుకు, రాష్ట్రపురోగతికి పాటుపడుతుందని, అందుకు రాజశేఖరరెడ్డి గారు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేశారన్న సంగతిని గమనించాలని నేను కోరుతున్నాను.

రాష్ట్రంలోని ప్రజలు ఇటీవల ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకోవాలని జయప్రకాశ్ నారాయణ్ గారు నిరంతరం ప్రచారం చేశారు. వారిని ఈ సభ ద్వారా అభినందిస్తున్నాను. ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు దశ, దిశ నిర్దేశిస్తుందని ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు అన్నారు. మొన్నటి ఎన్నికలలో, యువకులు, మహిళలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ఈ రాష్ట్ర పురోగతికి, పురోభివృద్ధికి మీరు పాటు పడండి, మా జీవితాలలో వెలుగును నింపండి అని రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ఎంతో మంది వెనక్కి లాగే ప్రయత్నం చేసినా ప్రజలు మమ్మల్నే విశ్వసించారని అందుకు మరొకసారి వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రతిపక్షాలు ప్రజల పక్షంలో ఉండాలి. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాజశేఖరరెడ్డి గారు వామపక్షాలతో కలిసి విద్యుత్ ఉద్యమం చేయడం జరిగింది. ఎన్నో ప్రాణాలు తుపాకి గుళ్లకు బలైనా వామపక్ష పార్టీలకు బుద్ధి రాలేదు.

(వామపక్ష పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, ఈనాడు ఒక్క రంగం అని కాదు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని రాజశేఖరరెడ్డి గారు భావించారు. ఐ.టి రంగం కేవలం హైదరాబాదుకే పరిమితం కాకూడదని, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలను కూడా అభివృద్ధి పరచాలని ఆయన ఆలోచించారు. ఆనాడు ఐ.టి రంగాన్ని విశాఖపట్నానికి తీసుకొచ్చి, సత్యం, విప్రో వంటి సంస్థలను నెలకొల్పారు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చెయ్యాలని ముఖ్యమంత్రి గారు కృషి చేస్తున్నారు. పేద వాడి కన్నీళ్లను తుడిచి, వాళ్ల కళ్లలో వెలుగుని నింపే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేస్తుంది. ఎవరైతే ఉపాధి లేకుండా ఉన్నారో, వాళ్లకు ఉపాధి కల్పించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. ఆయన ఒక మాట చెప్పారు. ఈ రాష్ట్రాభివృద్ధికి కావలసినంత శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కోరుతున్నానని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను కాపాడేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నానికి అన్ని పార్టీల వారూ సహకరించాలని, ఒక శాసనసభ్యుడిగా గవర్నర్ ప్రసంగం పై ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై మాట్లాడడానికి నాకు అవకాశం కలిపించినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: ఈ హౌస్‌లో లేని వారి పేర్లను దయచేసి మెన్షన్ చేయవద్దు. ఈ హౌస్‌లో ఉన్న వారి పేర్లను మెన్షన్ చేయాలన్నా మీరు ముందుగా నోటీసు ఇవ్వాలి. సభ్యులందరూ ఈ సాంప్రదాయాన్ని పాటించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ హౌస్‌లో మీరు ఎవరి పేరునైనా మెన్షన్ చేయాలంటే ముందుగా నోటీసు ఇవ్వాలి. Tea Break for ten minutes.

(The House then adjourned at 11.10 AM for tea)

**( తేనీటి విరామం అనంతరం సభ ఉదయం 11గంటల 22 నిమిషాలకు సమావేశమయింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

<u>గవర్నరు గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ (కొనసాగింపు)</u>

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర): అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులందరికీ ముందుగా నా నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. గౌరవనీయులైన గవర్నర్ గారు సభనుద్దేశించి చేసిన ప్రసంగ ప్రతిపాదనను సమర్థిస్తూ ఈ 13వ శాసనసభలో మాట్లాడే అవకాశం వచ్చినందుకు సంతోషిస్తున్నాను. గవర్నరు గారు తమ ప్రసంగంలో చెప్పినట్లు రాష్ట్రంలో గడచిన ఐదు సంవత్సరాలలో సుస్థిర పరిపాలన, సమర్థత, ప్రభుత్వ కొనసాగింపు అనే మూడు మాటల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల్లో చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఈ రాష్ట్రంలో వున్న పేద, బడుగు,బలహీన వర్గాలకు చెందిన కోట్లాది మంది

ప్రజల గుండె చప్పుళ్లకు అనుగుణంగా-ఈ రాష్ట్ర పరిపాలన కొనసాగింది. అలాగే ఈ రాష్ట్రంలో అభివృద్ధి గురించి చెప్పవలసివస్తే రాష్ట్ర వార్షిక వృద్ధిరేటు దేశ వార్షిక వృద్ధి రేటు కంటే ముందంజలో వున్నందున ఈప్రభుత్వాన్ని నేనుఅభినందించకుండా వుండలేకపోతున్నాను. ఒకనాడు అన్నపూర్ణంగా వెలుగొందిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఈప్రభుత్వం అధికారంలోకి రాకముందు రుణాంధ్ర ప్రదేశ్గా, ఆత్మహత్యల ఆంధ్రప్రదేశ్గా వున్నటువంటి దయనీయమైన పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో నివసిస్తున్న బడుగు, బలహీన వర్గాల ప్రజలతో పాటు దాదాపు 62 నుంచి 64 శాతం ప్రజానీకం ఆధారపడివున్న వ్యవసాయ రంగం ఏ విధంగా దిక్కుతోచని పరిస్థితుల్లో వుండేదో మనందరికీ తెలిసిందే. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ఈ పార్టీ నాయకుడు డాక్టర్ రాజశేఖర రెడ్డి గారు ఐదు సంవత్సరాలుగా ప్రణాళికా బద్దంగా ఈ రాష్ట్రంలో తీసుకున్న అనేక అభివృద్ధి చర్యల వల్ల ఈనాడు వ్యవసాయపరంగా గాని, పారిశ్రామిక పరంగా గాని, ఐ.టి. రంగంలో కాని సాధించిన పురోగతి తప్పనిసరిగా మనందరం కూడా అభినందించవలసిన విషయమని నేను భావిస్తున్నాను. ఈ దేశంలో జాతీయ వార్షిక వృద్ధి రేటు నాలుగు శాతంగా లక్ష్యాన్ని పెట్టుకొని మనం ముందుకు పోవాలని ప్రతిసారి లక్ష్యాలు నిర్ణయించుకొనే విషయం మనందరికీ తెలిసిందే. మనందరి అదృష్టం కొద్దీ ఈ రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి తీసుకున్న అనేక కార్యక్రమాల వల్ల ఈలక్ష్యం నాలుగు శాతానికి మించి 6.38 శాతం సాధించినందుకు తప్పనిసరిగా ఈ ప్రభుత్వాన్ని అభినందించకుండా వుండలేకపోతున్నాను. అలాగే ఈ రాష్ట్రం యొక్క వార్షిక వృద్ధి రేటు జాతీయ వార్షిక వృద్ధి రేటు కంటే ఎక్కువగా నమోదు అయి దేశంలోనే ఈ రాష్ట్రం ముందంజలో వుందని చెప్పడానికి నేను చాలా సంతోషిస్తున్నాను. పారిశ్రామిక వృద్ధి రేటు కూడా 10.19 శాతం వృద్ధి సాధించి వ్యవసాయంతో పాటుపారిశ్రామికపరంగా కూడా ఈ రాష్ట్రం ముందంజలో వుందని మనకు గవర్నరు గారి ప్రసంగం ద్వారా ఈ రాష్ట్ర ప్రగతి గురించి తెలుస్తోంది. అలాగే రాష్ట్ర పరిపాలన ద్వారా-ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రాష్ట్రంలో వున్న అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రణాళికా బద్దంగా చేసిన అనేక సంక్షేమకార్యక్రమాలు ఈ రోజు రాష్ట్రంలో వున్న ప్రజానీకం అందరికీ, అట్టడుగు స్థాయి వరకు ఆ ఫలాలు అంది రాష్ట్రం సస్యశామలంగా మారి ఈ రాష్ట్రం పురోగతివైపు ప్రయాణం చేస్తున్నదని చెప్పడంలో నాకు ఎటువంటి సందేహం లేదు. మమ్మల్నందర్నీ ప్రజానీకంమొత్తం శాసనసభ్యులుగా ఎన్నుకొని చట్టసభలకు పంపించింది. అర్థవంతమైన చర్చల ద్వారా, ప్రణాళికాబద్దంగా ఈ రాష్ట్రం కోసం ప్రణాళికలు తయారు చేసుకొని అభివృద్ధి చేయమని మనందర్నీ ఇక్కడికి పంపిస్తున్నారు. ఈసభలో వున్న ముఖ్యమంత్రి గారు కాని, లేకపోతే ప్రతిపక్ష నాయకులు కాని, ప్రభుత్వాధినేతలు కాని, ప్రతిపక్షంలో వున్న నేతలు కాని అధికారంలో వున్నప్పుడు లేదా ప్రతిపక్షంలో వున్నప్పుడు మొత్తం మనం ఏం మాట్లాడాము, ఎటువంటి హామీలు ఇచ్చాము, ఇచ్చిన హామీలను ఏ విధంగా నెరవేరుస్తున్నామన్న విషయాన్ని ప్రజలు చాలా శ్రద్ధగా పరిశీలన చేస్తున్నారు. అందుకే ఈనాడు ప్రభుత్వాధినేతగా వున్న ముఖ్యమంత్రి గారు ఆ నాడు ప్రతిపక్షనేతగా వున్నప్పుడు ఈ రాష్ట్రంలో వున్న పరిస్థితులన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ప్రజలు పడుతున్న బాధల్ని, కష్టాల్ని తొలగించడం కోసం, వారిని ఓదార్చడం కోసం ఆనాడు ఆయన చెప్పిన మాటల మీద నమ్మకం పెట్టుకొని ఈ రోజు రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో వారి మీద విశ్వసనీయతతో రాష్ట్ర ప్రజలందరు కూడా ఓట్లు వేసి ఈ ప్రభుత్వాన్ని తిరిగి ప్రజలు అధికారంలోకి తీసుకువచ్చారు. నేను ఈ సందర్భంగా తప్పనిసరిగా ఒక విషయం మీ ద్వారా ఈ సభకు మరియు రాష్ట్ర ప్రజానీకానికి తెలియపరుస్తున్నాను. నిన్న జరిగిన ఎన్నికలలో విశ్వసనీయతకు, వంచనకు, అలాగే అభివృద్ధికి, ఆటంకవాదులకు, అలాగే యజ్ఞపురుషునికి, యజ్ఞ విఘాతకులకు మధ్య జరిగిన ఎన్నికలుగా నేను భావిస్తున్నాను. మనం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలేమిటి, చేసిన పనులేమిటి అనేది ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు.

ఉ.11.30

ఆనాడు ప్రతిపక్షనాయకునిగా వున్న నేటి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రంలో మండుటెండలను సైతం లెక్కచేయకుండా దాదాపు 16వందల కిలోమీటర్లు పాదయాత్ర చేసి, ఆ పాదయాత్రలో అనేక మంది అభాగ్యులను, దాడితులను, పీడితులను, పేదవాళ్లను, వృద్ధులను, వితంతువులను, వికలాంగులను కలిసి, వారి గుండె చప్పుళ్లను విని వారందరికీ కూడా ఆనాడు మాట ఇచ్చారు. నేనున్నాను, మీరు అధైర్యపడవలసిన అవసరం లేదు, నేను అధికారంలోకి వస్తాను, ఈ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్య స్థాపన చేస్తాను, ఈ రాష్ట్రాన్ని తిరిగి హరితాంధ్రప్రదేశ్‌గా చేసి తీరుతాను, ఈ రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్‌ను ఇస్తానని వారందరికీ కొండంత ధైర్యం ఇచ్చారు. ఆ ఇచ్చిన మాటను ఏమాత్రం తప్పకుండా, అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఉచిత విద్యుత్ ఫైలు మీద సంతకం చేశారు. ఇందిరమ్మ రాజ్య స్థాపన చేస్తామని చెప్పిన మాటను మరచిపోకుండా ఈ రాష్ట్రంలో ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల పేరు మీద మొదటి దశ, రెండో దశ, మూడో దశలలో కార్యక్రమాలు తీసుకుని ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పేద ప్రజానీకానికందరికీ, అర్హులైన వారందరికీ కూడా తెల్ల రేషన్ కార్డులు ఇచ్చారు. తెల్ల రేషన్ కార్డుల గురించి ఎందుకు ప్రత్యేకంగా చెబుతున్నానంటే – ఈ రాష్ట్రంలో వున్న దాదాపు 82 శాతం ప్రజానీకం మొత్తానికి ఈ తెల్ల రేషన్‌కార్డులున్నాయి. ఈ కార్డును ఈరోజు ఒక Social Security Card గా ప్రతి ఒక్కరూ, ప్రతి కుటుంబమూ భావిస్తున్నారు. తెల్ల రేషన్ కార్డు వున్న కుటుంబానికి ఇల్లు లేకపోతే వారికి పక్కా గృహాన్ని ఇస్తున్నారు. ఒక తెల్ల రేషన్ కార్డున్న కుటుంబానికి కిలో రెండు రూపాయలకే బియ్యం ఇస్తున్నారు. తెల్ల రేషన్ కార్డున్న కుటుంబంలో ఎవరైనా ఆసరా లేని వృద్ధులుంటే వారికి పెన్షన్స్ ఇస్తున్నారు. తెల్ల రేషన్ కార్డున్న కుటుంబంలో ఎవరైనా పిల్లలు చదువుకుంటుంటే మొదటి తరగతి నుంచి అత్యున్నతమైన యూనివర్శిటీ చదువుల వరకు, చివరికి విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ చేస్తోంది. ఈ తెల్ల రేషన్‌కార్డున్న కుటుంబంలో ఎవరైనా పుట్టిన గ్రామంలోనే పని చేసుకోవడానికి ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీము ద్వారా అక్కడే పనులు కల్పిస్తున్నారు. ఈ తెల్ల రేషన్ కార్డున్న కుటుంబంలో ఎవరైనా వికలాంగులుంటే, వాళ్లు ఆత్మన్యూనతా భావంతో బాధపడకూడదనే ఉద్దేశ్యంతో వాళ్లకు నెలకు రూ. 500 లు పెన్షన్ క్రింద ఇస్తున్నారు. తెల్ల రేషన్‌కార్డున్న కుటుంబంలో ఎవరైనా వితంతువులుంటే వారికి కూడా పెన్షన్స్ ఇస్తున్నారు. ఇవన్నీ చేసిన తర్వాత కూడా ఆ కుటుంబంలో అనుకోని పరిస్థితుల్లో, దురదృష్టకరమైన పరిస్థితుల్లో అనారోగ్యానికి గురై, లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వైద్యం చేయించుకోవలసిన పరిస్థితి ఏర్పడితే, ఆ వైద్యం చేయించుకోలేక రెక్కాడితేగానీ డొక్కాడని పేద ప్రజానీకం, ఆ కుటుంబంలో వున్న తల్లికో, తండ్రికో, అమ్మకో, నాన్నకో, లేక ఒక పసిబిడ్డకో అనారోగ్యం చేస్తే వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో, వీళ్లందరూ కూడా ఇంటి వెనక వున్న వసారాలో చెట్టుక్రింద అనారోగ్యం పాలైన వ్యక్తిని పడుకోబెట్టి – బిడ్డా, అమ్మా! నిన్ను బతికించుకోవాలనే ఆశ మాకుంది గానీ ఆర్థిక స్తోమత లేక నిన్ను బతికించుకోలేకపోతున్నాం, నీకు వైద్యం చేయిస్తే బతుకుతావనే విషయం తెలిసి కూడా నిస్సహాయ స్థితిలో మేము ఉన్నాం – అంటూ చెట్టుకో పుట్టకో దండం పెట్టి ఆ దేవుడి వైపు చూసే సంఘటనలు ఈ రాష్ట్రంలోని పల్లెల్లో చూస్తూ వచ్చాం . ఈయన పరిపాలన చేసే రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబానికి కూడా అటువంటి పరిస్థితి వుండకూడదని, వారి గుండె చప్పుళ్లు విన్నటువంటి ఒక ప్రజానాయకునిగా, ఒక దేవదూతగా వారికి రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డు ఇచ్చి, ఈ రాష్ట్రంలో ప్రతి పేదవానికి అత్యంత ఖరీదైన హాస్పిటల్స్‌లో వైద్యం చేయించుకునే మంచి అవకాశాన్ని కల్పించారు. నేను ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే, రాష్ట్రంలో వున్న దాదాపు 82 శాతం మంది ప్రజానీకానికి ఈ పథకాలన్నీ అమలవుతున్నాయి. 82 శాతం ప్రజానీకం అంటే అత్యధిక శాతం జనాభా వీటన్నింటినీ పొందుతోంది. రాష్ట్రంలోని 82 శాతం ప్రజానీకం యొక్క బాధ్యతలన్నీ రాష్ట్రప్రభుత్వమే తీసుకుని, వారి అవసరాలన్నీ తీరుస్తూ

ఆయన పని చేస్తోంటో, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఈ రాష్ట్ర నాయకున్ని అభినందించకుండా ఉండలేకపోతున్నాను. అంతేగాకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని Socialistic form of Government గా అభివర్ణించడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని నేను భావిస్తున్నాను. అందుకే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారిని నిజమైన సోషలిస్టు అని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను.

ఇవన్నీ అలా వుండగా, ఈరాష్ట్రంలో సంపద సృష్టించే రంగం ఒకటుంది, అది వ్యవసాయ రంగం . దాదాపు రాష్ట్రంలో ఈరంగం మీద దాదాపు 64 శాతం మంది ప్రజానీకం ఆధారపడి తమ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ రంగం నిర్వీర్యమైపోతే, ఇది దండగని బంద్ చేస్తే, దీని మీద ఆధారపడిన ప్రజానీకం మొత్తం కూడా రోడ్లపాలై దిక్కుతోచని పరిస్థితులుంటే, ఈ రంగాన్ని బలోపేతం చేస్తే తప్ప తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు పుట్టగతులుండవని, ఈ రంగం మీద ఆధారపడిన ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడవనే ఆలోచనతో, పెద్ద ఎత్తున జలయజ్ఞం పేరు మీద దాదాపు 84 నీటిపారుదల ప్రాజెక్టులను ఈ రాష్ట్రంలో చేపట్టడం జరిగింది. దీని మూలంగా ఈరోజు రాష్ట్రంలో అత్యధిక శాతం ఆహారధాన్యాల ఉత్పత్తి జరుగుతోంది. ఈ రాష్ట్రమే కాదు, ఈ దేశమే గర్వించే విధంగా నేడు రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి జరుగుతోంది. ఈరాష్ట్రాన్ని తిరిగి పట్టాల మీదకు తీసుకొచ్చి హరితాంధ్రప్రదేశ్‌గా మార్చడమన్నది ఒక్క రోజులో జరిగిన విషయం కాదని చెప్పడంలో ఎటువంటి సందేహంలేదు, గత ఐదు సంవత్సరాలుగా ఎంతో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, పట్టుదలతో కృషి చేయడం మూలంగానే ఇది సాధ్యపడింది. ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపడుతూనే, లాంగ్ టెర్మ్, షార్ట్‌టెర్మ్ గోల్స్ పెట్టుకుని రైతులకు కావలసిన అనేక రకాలైన ఇన్‌పుట్స్ ఖర్చులో సగానికి సగం తగ్గించడం, మినిమమ్ సపోర్ట్ ప్రైస్ విషయంలో రైతులకు వీలైనంత ఎక్కువగా వచ్చేలా చేయడం వల్ల ఈరోజు రాష్ట్రంలో రైతులు సంతోషంగా వున్నారు, వ్యవసాయ రంగం సస్యశ్యామలంగా వుందని చెప్పడానికి నాకెటువంటి సందేహం లేదు. ఉదాహరణకు బిటి విత్తనాలను 50 శాతం సబ్సిడీతో ఇప్పించడం, ఫర్టిలైజర్స్ మీద ఆనాటి నుంచి నేటి వరకు రేట్లు పెరగకుండా చూడడం, రైతులందరికీ మూడు శాతం వడ్డీతో సకాలంలో రుణాలు అందించే విధానం తీసుకోవడం జరిగింది కాబట్టే నేడు రాష్ట్రంలో వ్యవసాయం రంగం నిలదొక్కుకుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇంతకు ముందు నేను ఒక మాట చెప్పాను. ఇటీవల జరిగిన ఎన్నికలు యజ్ఞ పురుషుడికి/యజ్ఞకర్తకు – యజ్ఞ విఘాతకులకు మధ్య జరిగాయని. ఎందుకు చెబుతున్నానంటే, రాష్ట్రంలో వృధాగా వెళ్లి సముద్రంలో కలుస్తున్న నీటిని సద్వినియోగం చేసుకోవడానికి నదుల మీద పెద్ద ఎత్తున ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టాలని ఆలోచన చేసి, లక్ష కోట్లతో కోటి ఎకరాలకు సాగునీరు అందించాలని ఈ ప్రాజెక్టులు చేపడితే ఈ రాష్ట్ర రైతాంగం, కూలీలు, వ్యవసాయాధార పారిశ్రామికవేత్తలందరూ సంతోషించారు. దురదృష్టం, ఈ రాష్ట్రంలో వున్న కొన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు గానీ, రాజకీయ పార్టీలు గానీ ఈ ప్రాజెక్టుల నిర్మాణం జరగకుండా, ముందుకు పోకుండా, ఇవి కట్టకుండా వుండాలనే దురుద్దేశ్యంతో అనేక రకాలైన విఘ్నాలు కలిగించారు. కొంతమంది PILs వేశారు. కొంతమంది పోరాటాలు చేశారు. ఎటువంటి పర్మిషన్స్ లేకుండా ఈ ప్రభుత్వం ప్రాజెక్టులను కడుతోందని అవహేళన చేసే విధంగా మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టులను ఆపడానికి శతవిధాలుగా ప్రయత్నం చేశారు. కానీ ఒక ధీరోదాత్తుడిగా, సంకల్ప బలం, చిత్తశుద్ధి గల నాయకుడు తన రాష్ట్రానికి, తనను నమ్ముకున్న ప్రజలకు ఏమి చేయాలో ముందే నిర్ణయం చేసుకుని , ఆ నిర్ణయానికి అనుగుణంగా ఎవరు ఎటువంటి విఘ్నాలు కల్గించినా మొక్కవోని ధైర్యంతో, మడమ తిప్పకుండా ఈ ప్రాజెక్టులను మొదలుపెట్టి వాటిని కొనసాగిస్తున్న సంగతి ఈ రాష్ట్రం చరిత్రలో, ఈ దేశ చరిత్రలో మనం

చూస్తున్నాం. అందుకే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రజల కోసం పనిచేసే ఒక ధీరోదాత్తుడు అని చెప్పడానికి నాకెటువంటి సందేహం లేదు. అటువంటి పరిస్థితుల్లో ఎన్నికలకు వెళ్లాం . ఈ ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు ఒక ప్రక్కన – ఈ రాష్ట్రంలో వున్న అనేక రాజకీయ పార్టీలు మరొక ప్రక్కన . సిద్ధాంతాలు వేరువేరుగా వున్నాయి, ఆలోచనలు వేరువేరుగా వున్నాయి, ఆశయాలు వేరువేరుగా వున్నాయి, అయినా కూడా వారందరూ కలిశారు. కలిసి ఒకటే ఆలోచన చేశారు. ఈ రాష్ట్రంలో పేదరికం, ఆకలి, దారిద్ర్యం ఉన్నంత కాలం కమ్యూనిస్టు పార్టీలుంటాయి. ఈ ఆకలి, దారిద్ర్యం, పేదరికం తొలగించడం కోసం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి శతవిధాలా ప్రయత్నం చేస్తున్నారు, వాటిలో పురోగతి సాధిస్తున్నారు, ఆయన అవన్నీ చేస్తే మనకు పుట్టగతులుండవనే ఆలోచనతో వాళ్ల సిద్ధాంతాలను పక్కనబెట్టి, అనేక సంవత్సరాలుగా సిద్ధాంత వైరుధ్యాలున్న పార్టీలతో చేతులు కలిపి ఎన్నికలకు పోయారు.

ఉ.11.40

దానికి చిన్న ఉదాహరణ చెబుతాను. ఈ రాష్ట్రంలోని ప్రజలు కాని, ప్రతిపక్షంలోని వారు కాని ప్రభుత్వ అధినేత వద్దకు వచ్చి అయ్యా , మా ప్రజలకు ఇది కావాలని అడిగితే వెంటనే స్పందించి, ఆ సమస్య పరిధికంటే ముందుకు పోయి అభివృద్ధి చేస్తానని రాజశేఖర్ రెడ్డిగారు అన్నారు. ఆ విధంగా స్పందించిన ముఖ్యమంత్రిగారిని రాజకీయ నాయకులు, ఉద్యమకారులు అభినందించి, మీరు చేసే పనికి తోడుగా ఉంటామని చెప్ప వలసి ఉంది. కమ్యూనిస్టు పార్టీల వారు జానెడు జాగా కావాలని అడిగారు. ఈ రాష్ట్రంలో ఏ స్త్రీ కూడా తనకు కాని, తన కుటుంబసభ్యులు నిద్రించడానికి ఇల్లు లేకుండా ఉండకూడదని, గుడిసె లేని ఆంధ్రరాష్ట్రాన్ని తయారు చేద్దామని ముఖ్యమంత్రిగారు అన్నారు. అర్హత గల ఇల్లు లేని వారికి సంబంధించిన లిస్టు ఉంటే ఇవ్వమని ముఖ్యమంత్రిగారు అన్నారు. అటువంటి ముఖ్యమంత్రిని అభినందించవలసింది పోయి బయటకు వచ్చి ఈ ముఖ్యమంత్రిని గద్దె దించుతాం, భూపోరాటాలు చేస్తాము, ఆయనకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామని అన్నారు.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ స్పీకర్: వాటీజ్ ది పాయింట్ ఆఫ్ ఆర్డర్? రూల్ చదవండి.

శ్రీ ఆర్ . చంద్రశేఖర్ రెడ్డి : మీరు ఉదయం ప్రతి పార్టీకి సమయాన్ని కేటాయించారు. కాంగ్రెస్ పార్టీవారు మాట్లాడబట్టి ఇప్పటికి రెండు గంటలైంది.

MR. SPEAKER: Thank you, I know what to do.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని, కాంగ్రెసు పార్టీని గద్దె దించడం ఒక్కటే మా లక్ష్యమని అన్నారు. వారు మార్క్సిజాన్ని, సిద్ధాంతాలను వదలి పెట్టి, వాటికి భిన్నంగా, వ్యతిరేకంగా ఈ ప్రభుత్వ ఆశయాలను ప్రపంచబ్యాంకుకు తాకట్టు పెట్టిన నాయకులతో కలిసి ఎన్నికలకు పోవడం జరిగింది. దానిని ఈ ప్రజానీకం అందరూ ఆలోచన చేయాలి. మీరు చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. మీరు ఇంతకాలం పేదవారి కోసం గాలి పీలుస్తున్నాము, వారి కోసమే బ్రతుకుతున్నాము, పోరాటాలు చేస్తున్నామని అంటున్నారు. కాని వారు వాటికి భిన్నంగా ముందుకు పోయారు. కాని మనందరికోసం ఆలోచన చేసిన ముఖ్యమంత్రిగారే నిజమైన

సోషలిస్టు, కమ్యూనిస్టు, మార్క్సిస్టు. మేమందరం ఆయనకే ఓటు వేస్తామని ప్రజలు ఆయననే గెలిపించారు. అటువంటి ప్రజల ఆశయాలను, కోరికలను గుర్తించాలి.

ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు , ఎన్నికలు అయిన తరువాత ప్రభుత్వ నేతగా వచ్చిన రాజశేఖర్ రెడ్డిగారు వారిచ్చిన హామీలను ఏ విధంగా అమలు పరిచారు అనే విషయాన్ని ప్రతి ఓటరు నిశితంగా పరిశీలించారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన ఇందిరమ్మ రాజ్యంతోబాటు, ఇరిగేషన్ ప్రాజెక్టుతోపాటు, చెప్పని ఆరోగ్య శ్రీ పథకం, కిలో రెండు రూపాయల పథకం మొదలైనవన్నీ అమలు చేశారు. ఆ విధంగా ముఖ్యమంత్రిగారు విశ్వసనీయతను పెంచుకున్నారు. అబ్రహం లింకన్ చెప్పినట్లుగా బానిస బ్రతుకుల జీవన స్థితిగతుల నుండి బయటకు తీసుకువచ్చివారి దాస్య శృంఖలాలను ఛేదించిన ఆయన ఒక మాట చెప్పారు. “You can fool some people some of the time, and all the people some of the time, but you can’t fool all the people all the time.”

దానిని ఈ రాష్ట్ర ప్రజలు పూర్తిగా నమ్మారు. ఈ రాష్ట్రంలో మహా కూటమి ఎన్నికలలో ప్రజలకు అనేక హామీలు, వాగ్దానాలు ఇచ్చారు. 1999లో అధికారంలోకి రాకముందు వెల్ఫేర్ రంగానికి పెద్దయెత్తున నిధులు కేటాయించి, అధికారంలోకి వచ్చిన మరు సంవత్సరమే దానిని 3.4 శాతానికి తగ్గించారు. అధికారంలోకి రాకముందు మధ్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని, వారు అధికారంలోకి వచ్చిన తరువాత మద్యపాన నిషేధం గురించే మరచి పోయారు. కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని కొనసాగిస్తామని చెప్పిన ఆనాటి ప్రభుత్వం కిలో రు.5.50 పైసలు చేశారు. వాటన్నిటిని ప్రజలు మరచి పోలేదు. వ్యవసాయం దండగ అని చెప్పిన విషయాన్ని కూడా వారు మరచిపోలేదు. రాజశేఖర్ రెడ్డిగారు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు ఉచిత విద్యుత్ ఇస్తామని చెబితే ఆ తీగలు బట్టలు ఆరవేసుకోవడానికి పనికి వస్తాయని , ఉచిత విద్యుత్ ఇవ్వలేరని అన్న మాటలను ఈ రాష్ట్ర ప్రజలు మరచిపోలేదు.

నేను గ్రామీణ ప్రాంతం నుండి వచ్చాను. గ్రామాలలో ఒక వ్యక్తికి అవసరం ఉండి రు.1000 లేక రు.2000 అవసరమై అప్పు గురించి వెళితే ఎవరైనా ఆసామి వద్దకు వెళితే, గ్యారాంటార్ వచ్చి నేను హామీగా ఉంటానంటేనే డబ్బులు ఇచ్చేవారు. రెండు వేల రూపాయల నగదు బదిలీ పథకం, కలర్ టివి ఇస్తామని చెబితే కూడా ప్రజలు గుర్తించలేదు, విశ్వసించలేదు. ఆ నేపథ్యంలో వారి బావమరిదిని, మేనల్లుడిని ఊరూరు తిప్పారు. మా మామయ్యకు, మా బావమరిదికి మేము హామీగా ఉంటామని వారు హామీ ఇచ్చినా ప్రజలు పూర్తిగా తిరస్కరించారు. వారు విశ్వసనీయతను కోల్పోయారు. ప్రపంచం బాధ అంతా నా బాధ, పేద ప్రజల బాధంతా నా బాధ అని ఆలోచన చేసిన నాయకుడు రాజశేఖర్ రెడ్డిగారు. రాష్ట్రంలోని మహిళలందరూ లక్షాధికారులు కావాలని, వారి సాధికారత పెరగాలని, ఆయన పరిపాలన చేసినంత కాలం వికలాంగులు బాధ పడకూడదని, నాకు సహాయం చేసే పరిస్థితిలో ఎవరూ లేరని వయస్సు మళ్లిన వృద్ధులు అనుకోకూడదని వారందరికీ అభయ హస్తం ఇచ్చిన మా నాయకుడు రాజశేఖర్ రెడ్డిగారు. తన బాధ అంతా ప్రపంచం బాధ అని చెప్పి అధికారం కోసం ఆలోచన చేసిన నాయకుడు (శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి) ఆయన . ప్రజల కోసం నిత్యం ఆలోచన చేసి, వారి సంక్షేమం కోసం వారి బాగు కోసం ఈ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి కోసం పని చేసిన నాయకులను మరల ఎన్నుకొని ప్రజలు తమ విజ్ఞతను చాటుకున్నారు. తానోడి నన్నోడెనా, నన్నోడి తానోడెనా అనే విధంగా ఎన్నికలకు పోయిన వారు ఓటమి చవి చూశారు. సిపిఎమ్ వారు సహకరించలేదని అందుకే మేము ఓడిపోయామని టిడిపి వాళ్లు, సిపిఎమ్ వారు సహకరించలేదని అందుకే ఓడిపోయామని

సిపిఐ వాళ్లు, ఈ ఇద్దరూ సహకరించలేదని అందుకే ఓడిపోయామని టిఆర్ఎస్ వాళ్లు అంటున్నారు తప్ప ప్రజలు ఓట్లు వేయలేదు వీరిని తిరస్కరించారనే మాట మాత్రం వారు ఒప్పుకోవడం లేదు.
ఉ.11.50

రాష్ట్రంలో ప్రజల మధ్యకు వెళ్లినప్పుడు మనం ఇచ్చిన వాగ్ధానాలను, గతంలో చేసిన ప్రమాణాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఒక ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని సంక్షేమ రాజ్యంగా, శ్రేయోరాజ్యంగా తీర్చిదిద్దాలి. ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి కోట్లాది మంది దళితులు, గిరిజనులు గడచిన అయిదేళ్ల ప్రభుత్వాన్ని గొప్ప ప్రభుత్వంగా అభివర్ణించడాన్ని గవర్నర్ గారు చెబుతుంటే సంతోషపడని వారు ఎవరుంటారని చెబుతున్నాను. నేను ఒక చిన్న ఉదాహరణ చెప్పదలచుకున్నాను. ప్రపంచీకరణ, కంప్యూటరీకరణ వంటివి వస్తున్నాయి. చదువుకున్న విద్యార్థులందరికి బహుళ జాతి సంస్థలలో ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తుంది. దురదృష్టం ఏమిటంటే, వారు ఐ.ఐ.ఐటీలు పెట్టారు. ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ అని పెట్టారు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి కోట్లాది మంది దళితులకు, గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తున్న వారికి రిజర్వేషన్లు లేకుండా చేశారు. ఈనాడు ఈ ముఖ్యమంత్రి గారు ఐ.ఐ.ఐటీలను మారుమూల ప్రాంతాలలో పెట్టారు. గ్రామీణ ప్రాంతాలలో చుదువుకొని బయటకి వస్తున్న విద్యార్థులకు ప్రభుత్వ ఖర్చుతో వారు చదువుకునే విధంగా ప్రతి ఐ.ఐ.ఐటిలో అవకాశం కలిఓంచారు. బహుళ జాతి సంస్థలలో పనిచేసేందుకు ఇంగ్లీషు అవసరమని ముఖ్యమంత్రి గారు గుర్తించారు. జిల్లాపరిషత్ స్కూల్సులో చదువుకొని బయటకి వస్తున్న విద్యార్థులందరూ ఉద్యోగావకాశాలు దొరక్క యాంటీ సోషల్ ఎలిమెంట్స్గా తయారవుతున్నారు. ఈనాడు వందలాది పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంని ప్రవేశపెట్టి దళితులకు, గ్రామీణ విద్యార్థులకు రాజశేఖరరెడ్డి గారు మేలు చేశారని చెప్పడంలో సందేహం లేదు. ప్రజలు గత అయిదు సంవత్సరాల రాష్ట్ర పరిపాలనను గమనించారు. మొన్న రాజశేఖరరెడ్డి గారు కొత్తగా హామీలు ఇవ్వలేదు. వారు మహాకూటమి పేరున పెద్ద పెద్ద హామీలిచ్చారు. ఏవిధమైన హామీ ఇవ్వని రాజశేఖరరెడ్డి గారిని ప్రజలు విశ్వసించారు. అనేక హామీలు ఇచ్చిన వారిని విశ్వసించలేదు. ప్రజల కోసం పోరాటం చేస్తున్న కమ్యూనిస్ట్ పార్టీలను కూడా వారు విశ్వసించలేదు. ప్రజల గుండె చప్పుడుకు అనుగుణంగా ప్రభుత్వం వ్యవహరించాలని, మన గుండె చప్పుడుకు అనుగుణంగా ప్రజలు ఉండాలని కోరుకోవడం పొరపాటని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో దళితులు, గిరిజనులతోబాటు బలహీన వర్గాల వారి పరిస్థితులను మనం మరచిపోకూడదు. గత ప్రభుత్వంలో "ఆదరణ" అనే పథకాన్ని ప్రవేశపెట్టారు. ఎన్నికలు అయిన తరువాత అది నిరాధరణకు గురైంది. ప్రభుత్వం, ఈ రాష్ట్రంలోని బలహీన వర్గాలకు చెందిన పిల్లవాడికి ఉన్నత విశ్వవిద్యాలయాలలో అవకాశం కల్పించి, ఫీజ్ రీయింబర్స్మెంట్ ఇస్తుందనే విషయాన్ని రాష్ట్రప్రజలు గమనించారు. అలాగే గిరిజనులు. గిరిజనుల కోసం ఆయా ప్రాంతాలలో అనేక కార్యక్రమాలు చేపట్టారు. వ్యవసాయం చేసుకునే గిరిజనులకు భూమి హక్కు కల్పించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ముస్లిం మైనారిటీ సోదరులకు ప్రభుత్వం నాలుగు శాతం రిజర్వేషన్ను కల్పించడం జరిగింది. వారికి మాడ్రన్ ఎడ్యుకేషన్కి సంబంధించి పెద్దఎత్తున నిధులు కేటాయించడం జరిగింది. ఇటీవల జరిగిన ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి గారు ఒక హామీ ఇచ్చారు. భారతదేశంలోనే కేవలం ఆంధ్రప్రదేశ్లోనే ముస్లిం మైనారిటీ సోదరులకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని, ఈ విషయాన్ని మరచిపోరాదని మనవిచేస్తున్నాను. నేను ఎందుకు చెబుతున్నానంటే, ప్రజలు విజ్ఞులు. ప్రతి విషయాన్నీ వారు గమనిస్తూనే ఉన్నారు. మన కోసం ఎవరు పనిచేస్తున్నారు, ఈ రాష్ట్రాభివృద్ధికి ఎవరు పాటుపడుతున్నారని వారు గమనిస్తున్నారు. మాయ మాటలు చెప్పి,

పబ్బం గడుపుకొని అధికారంలోకి వచ్చిన తరువాత వాళ్లను వదిలేస్తే, వెంటనే వారు తిరస్కరించే పరిస్థితి మనకు కనబడుతుంది. ఈ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని గురించి గవర్నర్ గారు ప్రసంగించారు. ఈ రాష్ట్రంలో ఇదివరకూ అమలు చేసినటువంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ముందు ముందు ఆంధ్రప్రదేశ్ బాగా అభివృద్ధి చెందాలని, ఆ అభివృద్ధిలో వచ్చిన ఫలాలు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అట్టడుగు స్థాయి మానవుడికి అందించాలని వారు సూచించిన సూచిక స్ఫూర్తి దాయకంగా ఉందని భావిస్తున్నాను.

అధ్యక్షా, నేను మధిర నియోజకవర్గం నుండి వచ్చాను. ఈ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనించారని మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలోని పేదవారికి పెద్ద ఎత్తున పక్కా గృహాలు కట్టిస్తామని ముఖ్యమంత్రి గారంటే వద్దు జానెడు జాగా చాలు, వీళ్లు గుడిసెలలోనే ఉంటారు , మీరు వాళ్లకి పక్కా గృహాలు కట్టిచ్చి, పెన్షన్లు, బియ్యం ఇచ్చి, వారి పిల్లలకు చదువులు చెప్పించి, వికలాంగులకు పెన్షన్లు ఇప్పిస్తే మా జెండాలు ఎవరు మోస్తారని వీరు అన్నారు. పొలిటికల్‌గా ఈ నాయకుడిని, ఈ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని, భూపోరాటాలని బయటకి వచ్చి, పేద వారిని మాయమాటలతో రోడ్డుమీద పడేశారు. ముదిగొండలో అప్పుడు దురదృష్టకరమైన సంఘటన జరిగింది. అక్కడున్నటువంటి ప్రజానీకం పూర్తిగా అర్థం చేసుకున్నారు. అనేక సంవత్సరాలుగా మీరు చెప్పిన మాటలు నమ్మి, ప్రాణాలను త్యాగం చేసి, మీ మీద నమ్మకంతో జెండాలు మోసామని అనుకున్నారు. ఇన్ని సంవత్సరాలుగా మా ఆస్తులను, మా ప్రాణాలను తాకట్టు పెట్టి మీ కోసం జెండాలు మోసాము, ఇప్పుడు వాస్తవాలు తెలుసుకున్నామని అక్కడి ప్రజలు అనుకున్నారు. ముఖ్యమంత్రి గారిని అభినందించాలని వారన్నారు. Marxist పార్టీ మీద నమ్మకంతో, పేద వారి కోసం పనిచేయాలనే ఆలోచనతో ఆస్తులను దారాదత్తం చేసామని అన్నారు. మా జీవితం అంతా పోరాటాలతోనే పనిచేసామని అనుకున్నారు. ఆ నమ్మకాలన్ని ఈరోజు ముఖ్యమంత్రి గారు నిజం చేసారు, మేము నమ్ముకున్న సిద్ధాంతాలను, ఆశయాలను వారు అమలుచేస్తున్నారని అన్నారు.

మ.12.00

(ఇంటరప్షన్)

మేము ఏ ఆశయాలను, సిద్ధాంతాలను నమ్ముకొని ఉన్నామో, ఏ నాయకుల క్రింద పని చేస్తున్నామో, దురదృష్టం ఆ నాయకులు, ఆ ఆశయాలు, ఆ సిద్ధాంతాలు అన్నింటిని వదలి వేశారు. ఇక్కడ వాస్తవం ఉంది, అక్కడ అవాస్తవం ఉంది. అక్కడ నిప్పుకి చెదలు పట్టిందని వారంతా బయటకు వచ్చి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని అభినందించారు. పెద్దయెత్తున ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఈ రాష్ట్ర ప్రజల కోసం పనిచేసే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని అభినందించిన విషయాన్ని కూడా ప్రజలు ఆశీర్వదించి ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని, పేదల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని సమ సమాజ స్థాపన కోసం పనిచేసే ప్రభుత్వాన్ని, సంపద సృష్టించే రంగాల్ని అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని తప్పనిసరిగా ప్రజలు ఆశీర్వదిస్తారు. పదే పదే ఆదుకుంటారు. ప్రజలు అటువంటి ప్రభుత్వంతోనే, అటువంటి పార్టీకి నాయకత్వం వహిస్తున్న నాయకుడితోనే ఉంటామని నిన్న జరిగిన ఎన్నికల్లో నిరూపించారని మీ ద్వారా సభకు తెలియచేస్తూ గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనను నేను సమర్థిస్తున్నాను. నిన్న జరిగిన సిఎల్‌పి మీటింగులో మా నాయకులు ఒక మాట చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : మీటింగులో మాటలు అసెంబ్లీలో వద్దు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : విశ్వసనీయతను పెంచుకోండి. ప్రజలకు సేవచేసే అవకాశం భగవంతుడు ఇచ్చాడు. నేను ఈ ఉదాహరణను ఎందుకు చెప్పదలచుకున్నానంటే మా నాయకుడు ప్రజల కోసం పనిచేసే ఆలోచన ఉన్నటువంటి నాయకుడు. భగవంతుడు అవకాశం ఇచ్చాడు, ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా ఉండి ప్రభుత్వ పరంగా వచ్చిన ప్రతీ ఫలాన్ని ప్రజలకు చేరువ చేసే విధంగా మీరు ప్రయత్నం చేసి మేలు చేయండని చెప్పారు. ఇది ఎందుకు నేను చెబుతున్నానంటే ఎన్నికలు జరిగిన మరుక్షణమే ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్షానికి చెందిన ఒక నాయకుడు కూడా మీటింగు పెట్టి.... ఇది ఆన్ రికార్డు అధ్యక్షా, పేపరులో వచ్చింది, టివిల్లో కూడా వచ్చింది. వారు కూడా చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో మీ అందరికి నేను పెద్దగా మేలు చేయలేక పోయాను, ఈసారి తప్పనిసరిగా అధికారంలోకి వస్తున్నాం, అన్నీ మీద్వారానే జరిపించేలా చేస్తామని చెప్పారు. అదీ మా ప్రభుత్వానికి, మా నాయకుడికి, మీకు ఉన్న తేడా. ఈ తేడాను ప్రజలు నిరంతరం గమనించారు కాబట్టే ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారు. భవిష్యత్తులో కూడా ఈ ప్రభుత్వం నిరంతరం ఈ విధంగా పనిచేస్తుందని ఆశిస్తూ గవర్నరు గారి స్ఫూర్తితో ముందుకు పోతామని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Thank you very much. Congress party has taken two hours five minutes. Now the Leader of the Opposition. తెలుగుదేశం పార్టీకి ఒకటిన్నర గంట సమయం ఉంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, మీరు టైమ్ అనౌన్స్ చేస్తున్నారు. చాలా సంతోషం.

మిస్టర్ స్పీకర్ : టైము అనౌన్స్ చేయడమే కాదు, మనమందరం కలసి మెయిన్‌టెయిన్ కూడా చేద్దాం. We will maintain some discipline from the first day.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : టైము విషయంలో ఒక క్లారిఫికేషన్. ఎందుకంటే గవర్నమెంటు, మినిస్టర్ల రిప్లైలతో కూడుకుని గవర్నమెంటు సమాధానంలో వాళ్ల మెంబర్లతో సమాధానంగా వస్తుంది తప్ప ఇది రెండు గంటలు అది ఎక్స్‌ట్రా కాదు. ఇది పార్లమెంటులో గానీ ఎక్కడైనా సరే.....

మిస్టర్ స్పీకర్ : అవన్నీ పరిగణనలోకి తీసుకొని మీకు టైము చెబుతున్నాను. గవర్నమెంటు టైము సపరేట్‌గా పెట్టాము. అవన్నీ తీసుకున్న తరువాత కాంగ్రెస్ పార్టీకి మూడున్నర గంటల సమయం వస్తుంది. ఇక్కడ ఇచ్చింది రెండు గంటలే. ఒకటిన్నర గంటలు రిప్లై కోసం కేటాయించాం.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : 155 మందికి.......

మిస్టర్ స్పీకర్ : మీరు స్టార్ట్ చేయండి. Please let us not get into the debate.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మీరు క్లారిఫై చేయండి. ట్రాన్స్‌పరెంట్‌గా ఉండండి. మాకేమీ అభ్యంతరం లేదు. మీరు ఏది చెబుతారో ట్రాన్స్‌పరెంట్‌గా చెప్పండి. గొప్ప సాంప్రదాయాలు కూడా Practices and Procedures of Parliament షక్దర్ నుంచి మీరు ఎప్పుడూ కోట్ చేస్తుంటారు. You go through all the records. Including Ministers వాళ్ల మెంబర్ల ప్రకారంగా వాళ్ల టైము వస్తుంది. మా మెంబర్ల

ప్రకారం మాకు టైము వస్తుంది. దాని ప్రకారంగా కూడా మాకు మీరు బీఏసి మీటింగులో హామీ ఇచ్చారు. What I am requesting is మీరు ఒకసారి ఆలోచించి క్లియర్‌గా ఎవరెవరికి ఎంతెంత టైము వస్తుంది, ఏ విధంగా మీరు ఇంప్లిమెంట్ చేస్తారో చెబితే మేము పూర్తిగా సహకరిస్తాం. లేకపోతే ప్రతి రోజు దీనికే సగం టైము అయిపోయే పరిస్థితి వస్తుంది. అది మంచి సాంప్రదాయం కాదు. మీరు ఒక రూలింగ్ ఇస్తారా? బిఏసీలో చెబుతారా? కానీ మొదటి నుంచి మీరు అమలు చేయకపోతే మాత్రం ప్రతిరోజూ మేము అడగటం మీకు ఒక unpleasant atmosphere create చేయటం మంచిది కాదు. అందుకనే నేను క్లియర్‌గా చెబుతున్నాను. ఇప్పుడే మీరు చెప్పిన దాని ప్రకారం మాకు ఒకటిన్నర గంటల సమయం వారికి, మూడున్నర గంటల సమయం అన్నారు. ఇది ఏ రూల్స్ ప్రకారం వస్తుంది?

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు గ్రూప్ లీడర్లకి గవర్నర్స్ అడ్రస్‌లో అర గంటకు మించి మాట్లాడకూడదు. గ్రూప్ లీడర్ కాని వాళ్లకు 15 నిమిషాలు సమయం గవర్నర్స్ అడ్రస్ ప్రకారం ఉంటుంది. కానీ ఇక్కడ పార్టీల బలాన్ని బట్టి సమయాన్ని డివైడ్ చేస్తాం కాబట్టి కొన్ని పార్టీలకు 5 నిమిషాలు, నాలుగు నిమిషాలు, ఒక నిమిషం అట్లా సమయం వస్తుంది. అది మంచిది కాదు కాబట్టి మినిమమ్ పది నుంచి పదిహేను నిమిషాల సమయం పెట్టుకొని అందరికీ అడ్జస్ట్ చేయటం జరిగింది. మీరు Leader of the Opposition. Let us not get into this debate. You please start your speech. I will explain to your people after the session as to how it has come.

(Interruptions)

SRI P.ASHOK GAJAPATHI RAJU: A small submission to the Chair. Sir, Parliamentary practices are very fixed. I do appreciate your problem. We have certain rights that have come under conventions and Rules. In the general Rules and Procedures which govern us, I will just read a very small paragraph. As far as possible, time is divided between the Party in Power and the Opposition in proportion to their strength in the House. Time taken by the Ministers is counted within the time allocated to the party in power. Parliamentary practices are extremely clear. At the cost of us, at the cost of the major Opposition, increasing time for others is not correct. This is my submission to the Chair.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, 1999-2004 మధ్య కాలంలో మీరు కూడా ఈ సభలో ఉన్నారు. అశోక గజపతిరాజు గారు కూడా ఉన్నారు. అధ్యక్షా, అప్పుడు మీరు కూడా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీని ఒక అపోజిషన్‌గా కూడా గుర్తించేవారు కాదు. అసెంబ్లీ వ్యవహారాల మంత్రిగా ఆయన లేచి ఒక కాంగ్రెస్ పార్టీని ఒక గ్రూపు అనేవారు. నీతులు చెప్పడానికే కాదు, పాటించి చూపించి మాట్లాడితే దానికి ఒక క్రెడిబులిటీ ఉంటుంది. అందుకే మనకు ఆ క్రెడిటులిటీ లేదు కాబట్టి ఆకాశాన్ని దించి నేలమీద పెడతామన్నా ప్రజలు మనల్ని నమ్మలేదు. చెప్పడానికి నీతులు చెబుతారు. క్షణం తరువాత ఆచరించడానికి వచ్చేటప్పటికి తప్పి మరలా గోల చేస్తారు. అందుకని నీతులు చెప్పడానికే కాదు ఆచరించడం కూడా చేస్తే క్రెడిబులిటీ ఉంటుంది అని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఒక్క నిమిషం కూర్చోండి. ఈ సభలో రూల్స్‌తో పాటు కన్వెన్షన్లు కూడా పాటిస్తున్నాం. సభలో గానీ, రూల్స్‌లో గానీ Government should be given ample time for reply. గవర్నర్సు అడ్రస్ చాలా ఇంపార్టెంట్ కాబట్టి గవర్నమెంటుకి కూడా యాంపుల్ టైము ఇవ్వాలని మన రూల్స్‌లో కూడా ఉంది. I would like to draw your attention to Rule 24 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly.

Rule 24

The Chief Minister or any other Minister, whether he has previously taken part in the discussion or not shall, on behalf of the Government, have right to explain the position of the Government at the end of the discussion.

కాబట్టి మీరు అడిగిన ప్రశ్నలన్నింటికి కూడా ముఖ్యమంత్రి గారికి గానీ, మంత్రులకు గానీ సరియైన సమయం ఇస్తే ప్రజలకు రెండు ప్రక్కల నుంచి వాదనలు పోతాయని మనం తీసుకోవడం జరుగుతుంది.

మ. 12.10

మిస్టర్ స్పీకర్ ః మీ గొంతెవరూ నొక్కడం లేదు. Please Leader of the Opposition get into the discussion. Thank you.

(INTERRUPTIONS)

Let's not waste the time. You are getting back into old habits….. Please.......... Please......... You start the discussion, let's see after that.

SRI. P. ASHOK GAJAPATHI RAJU : Sir, you have quoted one Rule. The same gambit of Rules say that the debate/ discussion on Governor's Address is confined to the Address. Now you yourself and the world, including this House, including the Leader of the House have heard two Hon'ble Members. One Member proposing the motion and the second one seconding the motion. Sir, how much of their speech has really covered the Governor's Address? If you look at it, the majority of their speeches have been there to find fault with the major opposition and nothing less and nothing more. So, in such a case, our time being sacrificed for people is meant to curse us. Is this what you are going to have as parliamentary democracy? Please understand. Please see that the Government of the day confines within its time.

(INTERRUPTIONS)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, ఎన్నికలు అయిన తరువాత, మొట్టమొదటిసారిగా గవర్నర్ గారు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగం చేయడం, దానిపైన ఈ రోజు మొట్టమొదటిసారిగా చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా ఎన్నికలయిన తరువాత, మొట్టమొదటిసారిగా మనమందరం ఇక్కడ సమావేశమయ్యాం. ఈ సందర్భంగా 2004లో తొలిసారి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ, తిరిగి 2009 ఎన్నికల్లో కూడా ప్రభుత్వం కొనసాగించేందుకు ప్రజలు తీర్పునివ్వడం, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని, అదేమాదిరిగా ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారిని తెలుగుదేశం పార్టీ తరపున అభినందిస్తున్నాను. మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను...

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అదే సందర్భంగా అధ్యక్షా, కొన్ని విషయాలు కూడా గుర్తు పెట్టుకోవాలి. ఈ ఎన్నికల్లో మీరు కూడా అక్కడుండి, కొన్ని విషయాలు చెప్పారు, మీ అబ్జర్వేషన్స్ ఇచ్చారు. అయితే, ఎన్నికల్లో కూడా ఇటీవల ముఖ్యమంత్రి గారు కూడా కొన్నిచోట్ల మాట్లాడుతున్నారు. ఇందులో సమీక్ష చేసుకునేటప్పుడు, రూలింగ్ పార్టీ కూడా ప్రాపర్‌గా సమీక్ష చేసుకుంటే, ఎవరికి ఏ విధంగా ప్రజలు తీర్పునిచ్చారో అర్థమవుతుంది. ఎందుకంటే అధ్యక్షా, ఎన్నికల్లో గెలవడం ముఖ్యం. ఒక్క ఓటు తో గెలిచినా గెలుపే. అందుకే చాలా స్పష్టంగా వాళ్లు గవర్నమెంట్ ఫార్మ్ చేసారు. అందుకే నేను వారికి అభినందనలు తెలియజేసాను. అయితే 36.56 శాతం

ఓట్లతో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తీర్పిచ్చారు. అదే విధంగా వ్యతిరేకంగా 63.44 శాతం అని చెప్పారు. ఇప్పుడు వీళ్లు మాట్లాడినప్పుడు అధ్యక్షా, మీరు ఒక్కటి గుర్తుపెట్టుకోవాలి.....

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడూ...ఒక్క నిమిషముండి. గవర్నర్ అడ్రస్‌కు చాలా వైడ్ స్కోప్ వుంటుంది. Although it is a reply to the Governor's Address, ఎలక్షన్లు ఇప్పుడే అయ్యాయి కాబట్టి మీరు కూడా కొంచెం ఉద్రేకంగా మాట్లాడారు, let him go into the statistics, దాని తరువాత please get into the Governor's Address.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : తప్పకుండా అధ్యక్షా. నేను ఒక్కటే చెబుతున్నాను అధ్యక్షా. 1999, నవంబరు 12 న ఇదే ముఖ్యమంత్రి గారు ఆ రోజు ప్రతిపక్ష నాయకుడిగా ఏం మాట్లాడారో ఒక్కసారి మీరు రికార్డులు చూస్తే మీకు అర్థమవుతుంది. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ గెలిచింది 1.8 శాతం ఓట్లతో గెలిచారు. ఆ రోజు తెలుగుదేశం పార్టీ గెలిచింది 6 శాతం ఓట్లు కాంగ్రెస్ కంటే ఎక్కువగా వచ్చినప్పుడు, 43 శాతం ఓట్లు కాంగ్రెస్‌కు వస్తే, తెలుగుదేశానికి 49 శాతం ఓట్లు వచ్చాయి. అయినా కూడా ముఖ్యమంత్రిగారు ఫస్ట్ మీటింగ్‌లోనే చాలా విషయాలు, చాలా విమర్శనాత్మకంగా స్టాటిస్టికల్ ఫిగర్స్ అన్నీ ఇచ్చి మాట్లాడారు. నేను ఆ విధంగా కూడా వారిని విమర్శించాలని విమర్శించడం లేదు. కానీ, వాస్తవాలను ప్రజలకు కూడా ఈ సభ ద్వారా తెలియజేయాల్సిన అవసరముంది. అదీ గాకుండా ఇది ఇర్రెలవెంట్ కూడా కాదు. ఎందుకంటే ప్రభుత్వ కొనసాగింపు, సుస్థిరత, పనితీరు కోసం నిర్ణయాత్మకంగా ఓటు చేయడంలోనూ, అన్ని రకాల ప్రలోభాలను, వేర్పాటు వాద, వ్యతిరేక వాద రాజకీయాలను సంపూర్ణంగా నిరాకరించడంలోనూ, ప్రజలు పరిపక్వ స్థాయికి చేరుకోవడం పట్ల నేను ఆశ్చర్యపడుతున్నానని గవర్నర్ గారు చెప్పారు.

అధ్యక్షా, గవర్నర్ గారి అడ్రసు మనకందరికీ తెలుసు. ఇది కూడా క్యాబినెట్ అప్రూవ్ చేసి పంపించేదే కాబట్టి, వారు చెప్పినదానికి నేను ఇవన్నీ మీకు చెప్పాల్సి వస్తోంది. ఇంకొకపక్క, 2004లో మీరొకసారి చూస్తే, కాంగ్రెస్ పార్టీకి వచ్చింది 48.64 శాతం ఓట్లు వచ్చాయి. ఈ రోజు వచ్చింది 36.56 శాతం. అంటే దగ్గరదగ్గరగా 12 శాతం ఓట్లు అప్పటికీ ఇప్పటికి... అంటే అప్పుడు మీరు కూటమిగా వున్నదానికి, ఇప్పటికి తగ్గే పరిస్థితి వచ్చింది. 2004 లో తెలుగుదేశం పార్టీకి 37.60 శాతం ఓట్లు వస్తే, 2009 లో మీకు వచ్చింది 36.56 శాతం. 2004 లో మాకు వచ్చిన దాని కంటే తక్కువ ఓట్లు వచ్చి, ఈ రోజు మీరు గవర్నమెంట్ ఫార్మ్ చేసారు. దానికి అనేక కారణాలున్నాయి.

అదేవిధంగా ఇంకొకపక్క చూస్తే, మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్రంలో 1978లో త్రిముఖ పోటీ జరిగింది. మళ్లీ 2009 లో త్రిముఖ పోటీ జరిగింది. ఆ రోజు జనతాపార్టీ, రెడ్డి కాంగ్రెస్, ఇందిరా కాంగ్రెస్ వీళ్లందరూ పోరాడితే, 39 శాతం ఓట్లతో 175 సీట్లు ఆ రోజు గెలిచారు. ఇంకొకపక్క నిన్నైతే, 36.56 శాతం ఓట్లతో 156 సీట్లు వీళ్లు గెలిచారు. అధ్యక్షా, ఈ రోజు మీరొక్కసారి ఆలోచిస్తే, ప్రజలు 47 మంది వుండే మెంబర్లను, 92 మందిని గెలిపించారు. మహాకూటమి నుంచి 107 మందిని గెలిపించారు. మీరు 156 మంది గెలిచారు. ఇంకొకపక్క గెలుపు ఓటములను మనం చూస్తే, ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ మొట్టమొదటిసారిగా 1983 లో వచ్చిన తరువాత చూస్తే, కాంగ్రెస్ పార్టీకి ధీటైనటువంటి ఒక ప్రతిపక్షంగా, ఒక ఆల్టర్‌నేటివ్‌గా మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్రంలో రావడం జరిగింది. అంతకుముందు చరిత్ర చూస్తే, ఎప్పుడూ కూడా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఏ పార్టీ కూడా వుండేది కాదు. ఆ విధంగా మీరు కూడా నిన్న మీ తండ్రి గారి రాజకీయ జీవితం గురించి చెప్పారు. ఆ విధంగా ఆలోచించినప్పుడు, మొట్టమొదటిసారిగా 1983

లో కాంగ్రెస్ పార్టీకి ధీటుగా తెలుగుదేశం పార్టీ రావడం, మొట్టమొదటిసారిగా 203 సీట్లతో గెలిస్తే, కాంగ్రెస్ పార్టీకి 60 సీట్లు వచ్చాయి. 1985 లో మొత్తం..

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

ఎందుకంటే చరిత్ర కూడా ఒకసారి చూడాలి. ఈ రోజు మీరు మాట్లాడినప్పుడు, అది కూడా విశ్వసనీయత గురించి మాట్లాడుతున్నాను. అదేమాదిరిగా, 1985 లో చూస్తే, 202 సీట్లు తెలుగుదేశం పార్టీకి వస్తే, 50 సీట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. 1989 లో 74 సీట్లు తెలుగుదేశం పార్టీకి వస్తే, 181 సీట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. 1994 లో 216 సీట్లు తెలుగుదేశం పార్టీకి వచ్చి, 34 సీట్లు మిత్రపక్షాలకు వచ్చి, 26 సీట్లు మాత్రం కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. ఆ రోజు ప్రధాన ప్రతిపక్షంగా కూడా కాంగ్రెస్ పార్టీ లేకుండా పోయే పరిస్థితి వచ్చింది. 1999 లో 180 సీట్లు తెలుగుదేశం పార్టీ గెలిచి, 12 సీట్లు ఆ రోజు మిత్రపక్షమైనటువంటి బి.జె.పి. గెలిచింది. 2004 లో కాంగ్రెస్ పార్టీ చూస్తే, మిత్రపక్షాలతో కలిసి కూటమిగా ఆ రోజు 230 సీట్లు మీరు గెలిస్తే, మేము 47 సీట్లు గెలిచాం. ఈ రోజు మీరు 156 సీట్లు గెలిస్తే, మేము 107 సీట్లు గెలిచే అవకాశమొచ్చింది. దీన్ని బట్టి అనేక సందర్భాల్లో మీరు చూస్తే, మొత్తం 7 సార్లు ఎన్నికలు జరిగితే, 4 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిస్తే, 3 ఎన్నికల్లో మీరు గెలిచారు తప్ప, ఈ రోజు ఏదో ఓడిపోయినంత మాత్రాన ప్రజల మ్యాన్‌డేట్ లేదనే విధంగా మాట్లాడటం కరెక్టు కాదు. ఆ విషయాన్నే నేను చాలా స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. ఈ సందర్భంగా చాలా స్పష్టంగా నేను ఈ హౌస్‌లో ప్రజలకు కూడా హామీనిస్తున్నాను. తెలుగుదేశం పార్టీ ఒక ప్రతిపక్షంగా, నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఎక్కడికక్కడ ప్రజల సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తాం, ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువస్తాం.

మ.12.20

ఎప్పటికప్పుడు మీరు చేసే మంచి పనులకు పూర్తిగా సహకరిస్తాం. మీరు కేంద్రం నుంచి ఫండ్స్ తీసుకు రావాలంటే మా వంతు కర్తవ్యాన్ని కూడా మేము నెరవేరుస్తాం. అదేమాదిరిగా, మీరు చేసే ప్రజా వ్యతిరేక విధానాలుంటే, ఎక్కడికక్కడ చెప్పడం, మీ మీద ఒత్తిడి తీసుకురావడం, మా ప్రధానమైన బాధ్యతని కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

అనేక సందర్భాలలో మనం చూస్తున్నాం. సాంప్రదాయాల గురించి మాట్లాడుతున్నారు. అదేమాదిరిగా, ఇంకోప్రక్క చూస్తే, విలువల గురించి మాట్లాడుకుంటున్నాం. ఈ హౌస్‌లో ఒక్కసారి మనం ఆలోచిస్తే, ఎప్పుడు కూడా ఒక సాంప్రదాయం ఉంది. ఎవరైతే సీనియర్ మోస్ట్ మెంబర్ ఉంటారో, వారిని ప్రొటెం స్పీకర్‌గా పెట్టే ఆనవాయితీ, ఇప్పుడు కాదు అధ్యక్షా, ఎప్పటినుంచో వస్తోంది. ఏ రాజకీయ పార్టీలోనైనా ఇది ఉంది.

MR. SPEAKER : Chandra Babu Naidu garu… let us get into the subject.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

One minute. One minute. Don’t get excited. Please sit down. I will tell you. This is not the first time to have appointed Protem Speaker who had not served maximum terms as a Member. ఒక్క నిమిషమండి. Even during the Telugu Desam time 3 or 4 times swearing- in జరిగినప్పుడు కాంగ్రెస్ వాళ్లు ఎక్కువ టెరమ్స్ సభ్యులుగా ఉన్నా కూడా తెలుగు దేశం పార్టీకి

సంబంధించిన వారినే ప్రొటెం స్పీకర్‌గా పెట్టారు. Please don't get into a controversy. It is not required at all. If you require, I will send you list of people who are seniors but they have not been made Protem Speakers. Let us not get into controversy. గవర్నర్ ప్రసంగంపై లీడర్ ఆఫ్ ది అపోజిషన్ చర్చించాలని కోరుతున్నాను.

(INTERRUPTIONS)

Let us not waste time. I know my duties, i know my functions. Now, please Leader of the Opposition.............

(అంతరాయం)

SRI MALLU BHATTI VIKRAMARKA : I am on Point of order.

(INTERRUPTIONS)

MR. SPEAKER : Let me see what he wants to say. One minute......

SRI MALLU BHATTI VIKRAMARKA : Chapter V, Page No.9 , Rule No.18.....

> "The Speaker shall in consultation with the Business Advisory Committee allot time for the discussion of the matters referred to in the Governor's address to the House under Article 176 (1) of the Constitution."

According to this Rule, the allot tee should not deviate from the subject.

MR. SPEAKER: Leader of the Opposition.....

(INTERRUPTIONS)

Please let your leader speak.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, డెమొక్రసీలో ఏ రాజకీయ పార్టీ అయినా, వారి యొక్క అభిప్రాయాలను స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం ఉంది. ఇదే హౌస్‌లో కొన్ని చర్చకు వచ్చినప్పుడు ఆ అంశాలపైన మా అభిప్రాయాలను కూడా ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. ఆ ఉద్దేశంతోనే నేను ఇవన్నీ చెబుతున్నానుగాని మరొకటి కాదు. నేను కూడా బ్రీఫ్‌గానే ఇవన్నీ చెప్పబోతున్నాను.

ఈరోజు, ప్రొటెం స్పీకర్ విషయంలో, సరే మీకు అధికారం ఉంది గనుక మీరు మార్చుకున్నారు. అది జరిగింది, అది ఒక విషయం. తరువాత, ఈ రోజు మన దేశంలో చూస్తున్నాం. సాంప్రదాయాల గురించి మాట్లాడుతున్నారు. ఈ రోజు కూడా, ఈ హౌస్‌లో చర్చ జరిగింది. నేనేదో మీకు అగౌరవంగా లేకపోతే, మిమ్మల్ని తీసుకురావడంలో గాని సహకరించలేదని చెప్పి కూడా మాట్లాడారు.

(అధికార పక్ష సభ్యులచే అంతరాయం )

అవును, వాస్తవం కాబట్టే చెబుతున్నాను. నేను విభేదాలకు పోవడం లేదుగాని, మా వ్యూ మేము చెప్పాల్సిన అవసరముంది.

(అంతరాయం )

సభ సాంప్రదాయాలను గౌరవించడం గాని, అదేమాదిరిగా ఏ విధంగా హౌస్‌లో ఒక పద్ధతి ప్రకారం ఏమి చేయాలో అది చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. కాని ఒక్క విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి. ఏ సాంప్రదాయమైనా వన్ సైడ్ ఉండదు. రెండు ప్రక్కల ఉంటుంది. దీనికి ఎక్కువ బాధ్యత అధికారపక్షంపైన ఉంటుంది. దానిని గౌరవించే బాధ్యత ప్రధాన ప్రతిపక్షం పైన ఉంటుంది. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోకుండా, మేము ఏం చేసినా, ప్రధాన ప్రతిపక్షం మేము చెప్పినట్లు చేయాలి. మేము చెప్పిందే జరగాలి, అనే ఆటిట్యూడ్ ఉన్నప్పుడు, తప్పకుండా ప్రధాన ప్రతిపక్షంగా ప్రజాస్వామ్యంలో ఏం చేయాలో అది చేసే హక్కు కూడా తెలుగు దేశం పార్టీకి ఉందని, ఈ సందర్భంగా మీ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదేవిధంగా, ప్రొటెం స్పీకర్, స్పీకర్ ఎంపిక విషయంలోగాని చర్చ జరిగినప్పుడు మీరు క్లారిఫికేషన్ బీఏసీలో ఇస్తే, నేను కూడా మీకు చెప్పాను. మేము కూడా పూర్తిగా సహకరిస్తామని చెప్పి, డిప్యూటీ స్పీకర్ విషయం వస్తే, ఇంకా ఒక అడుగు ముందుకు వచ్చి, నామినేషన్ వేయకుండా మేము సహకరించిన విషయం మీరు మర్చిపోరనే విషయం కూడా నేను గుర్తుచేస్తున్నాను. కాబట్టి, ఈ విషయాలన్నింటినీ మనం ఆలోచించినప్పుడు ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఒక్క రాజశేఖర్ రెడ్డిగారి మార్క్ ప్రజాస్వామ్యం కాదు. చాలా చోట్ల ప్రజాస్వామ్యాలున్నాయి, హౌసులున్నాయి. ప్రధానంగా పార్లమెంట్ ఉంది. ఈ విషయాలను మనం గుర్తుపెట్టుకొని, సాంప్రదాయాలనుగాని, కన్వెన్షన్స్‌గాని, ట్రెడిషన్స్‌గాని గౌరవిస్తే, తిరిగి గౌరవించడానికి తెలుగు దేశం పార్టీ అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, విశ్వసనీయత గురించి మాట్లాడాలి. ఎందుకంటే, ముఖ్యమంత్రిగారు, నేను ఒకేసారి రాజకీయాల్లోకి వచ్చాము. ఎందుకంటే, విశ్వసనీయత గురించి మాట్లాడినప్పుడు అందరం కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. ఎవరెవరి విశ్వసనీయత ఏమిటి అనే దాని మీద డా.రాజశేఖర్ రెడ్డిగారికి, నేను కొన్ని సూచనలను కూడా చేయదల్చుకున్నాను. ఈరోజు ముఖ్యమంత్రిగారు ఒక్క విషయం గురించి ఆలోచించాలి. విశ్వసనీయత గురించి ఇప్పుడు కూడా మీ వాళ్లు చెప్పారు. నన్ను గురించి ఇంతకు ముందు కూడా మాట్లాడారు. విశ్వసనీయత గురించి ప్రతిరోజూ చెబుతున్నారు.

ఈరోజు హౌస్‌లో ఒక్కసారి చూస్తే, తెలంగాణా అంశాన్ని ఒక ఉదాహరణగా తీసుకుందాం. ఎవరెవరి విశ్వసనీయత ఎంత అనేది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ అధ్యక్షా, కరెంట్ సబ్జెక్ట్ కూడా అది. ఈ విషయంలో 2004లో మీరు తెలంగాణా ఇస్తామని చెప్పి, టి.ఆర్.ఎస్ తో పొత్తు పెట్టుకొని, ఆరోజు ఎన్నికలకు వెళ్లారు.

(ఈ సందర్భంలో అధికార, విపక్ష సభ్యులు వాగ్వాదానికి దిగడంతో సభకు అంతరాయం)

MR.SPEAKER: Please sit down.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇది విశ్వసనీయతకు సంబంధించిన విషయం. ముఖ్యమంత్రిగా ఉండే ఒక వ్యక్తికి విశ్వసనీయత పెరిగితే, దానివల్ల రాష్ట్రానికి మేలు జరుగుతుంది. ప్రజలకు మేలు జరుగుతుంది. అదేమాదిరిగా ప్రతిపక్ష నాయకుడిగా, నేను కూడా విశ్వసనీయతను పెంచుకోవాల్సిన అవసరముంది. ఎప్పుడైతే, అటువంటి విశ్వసనీయత పెంచుకుంటామో, అప్పుడు మనకు గౌరవం పెరుగుతుంది. సభ హుందాతనం పెరుగుతుంది. రాష్ట్ర ప్రజలకు కూడా ఆదర్శంగా ఉంటాం. చెప్పేదొకటి,

చేసేదొకటి అన్నట్లుగా చేస్తే, అది కరెక్ట్ కాదు అధ్యక్షా. అందుకనే ముఖ్యమంత్రిగారికి ఒక సూచన చేస్తున్నాను. వారి రిప్లైలో చెప్పమనండి. నా విశ్వసనీయత ఇది కాదు, నేను ఇంకా బాగా ఉన్నాను, నీవే పొరబడుతున్నావు, ప్రజలు పొరబడుతున్నారని వారిని చెప్పమనండి. మేము కరెక్ట్ చేసుకుంటాం. దీంట్లో ఏమీ బాధ లేదు.
మ.12.30

అధ్యక్షా, ఈ రోజు తెలంగాణా అంశానికి సంబంధించి ఇదే ముఖ్యమంత్రి గాని, కాంగ్రెస్ పార్టీ గాని ప్రణబ్ ముఖర్జీ కమిటీ వేశారు. దానికి సంబంధించి యిక్కడ మీ పార్టీ కనీసం ఒక ఉత్తరం కూడా ఇవ్వలేదు. ఏం చెప్పాలో వారి ఒపీనియన్ కూడా చెప్పలేదు. Except కాంగ్రెస్ పార్టీ అన్ని రాజకీయ పార్టీలు చెప్పాయే తప్ప కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ దాని అభిప్రాయం చెప్పలేదు. అది అయిన తర్వాత ఎన్నికల కంటే ముందు, ఆ తర్వాత ఏం జరిగింది? మీరు ఏం చేశారు? రేపు రాబోయే సంవత్సరాలలో మళ్లీ అలాంటి పనులు చేయకూడదనే ఉద్దేశంతో చెబుతున్నాను. ఇక్కడ టి.ఆర్.యస్ పార్టీని ఏ విధంగా స్ప్లిట్ చేశారో చూశాము.

**(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)**

MR.SPEAKER:- Please do not get into controversies. Let us go into the subject. Please finish the subject. All of you have objected when they spoke about N.T.Rama Rao's division. So, please do not get into subject, get into debate. Please finish the Governor's Address. Thank you.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః- అధ్యక్షా, మీ దగ్గర కాపీ వుంటే తెప్పించుకోండి లేదంటే ఒకసారి నేను ఆ కాపీని పంపిస్తాను మీరు చూడండి. ఇదే హౌజ్‌లో 12.11.1999 నాడు ఈ ముఖ్యమంత్రిగారు అపోజిషన్ లీడర్‌గా ఏం మాట్లాడారో ఒకసారి చూడండి అధ్యక్షా. నేను ఆ విధంగా harsh గా కూడా ఎక్కడా పోవడం లేదు. వ్యక్తిగత విమర్శలకు కూడా పోవడం లేదు. కేవలం వాస్తవాలు మాత్రమే చెబుతున్నాను.

"ప్రభుత్వ కొనసాగింపు సుస్థిరత, పనితీరు కోసం నిర్ణయాత్మకంగా ఓటు చేయడంలోను అన్ని రకాల ప్రలోభాలు, వేర్పాటువాద, వ్యతిరేకవాద రాజకీయాలు సంపూర్ణంగా నిరాకరించడంలోను ప్రజల పరిపక్వ స్థాయికి నేను ఆశ్చర్యపోతున్నాను" అని గవర్నర్ గారు చెప్పారు. ఈ విశ్వసనీయనత చూసిన తర్వాత ఆశ్చర్య పోయేది ఆయన కాదు, ప్రజలు ఆశ్చర్యపోతున్నారని నేను చెబుతున్నాను.

ఎన్నికల కంటే ముందు ఇదే కాంగ్రెస్ పార్టీ చెప్పింది ఏమిటి? తెలంగాణ వస్తే మాతోనే వస్తుంది, మేమే తీసుకు వస్తామని చెప్పారు. కాంగ్రెస్ నాయకులంతా ఊరు ఊరా ఆ మాట చెప్పినది వాస్తవం . అదే విధంగా ఎన్నికలు అయ్యాయి , ఫేజ్-I అయింది, ఫేజ్-II వచ్చింది, ఫేజ్-II వస్తూనే ముఖ్యమంత్రి గారు వెంటనే నంద్యాలకు వెళ్లి మాట మార్చేసి ముఖ్యమంత్రి గారు చెప్పింది ఏమిటంటే, " ప్రజలారా జాగ్రత్త. తెలంగాణ విడిపోతే ఆంధ్ర ప్రాంతంవారు హైదరాబాదులో వ్యాపారాలు మరియు ఇతర పనులు చేసుకోకుండా తెరాస చంద్రశేఖర్ రావు కోత పెడతారు. హైదరాబాదు మన రాష్ట్రంలో లేకుండా పోతుంది. అక్కడికి వెళితే విదేశీయులం అవుతాము అని చెప్పారు". ఆ విధంగా ముఖ్యమంత్రిగారు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. అదే మాదిరిగా వారు చెప్పింది ఏమిటంటే హైదరాబాదు వెళ్లాలంటేనే వీసా తీసుకోవాలనే విధంగా

వారు మాట్లాడే పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రిగారి కుటుంబ సభ్యులు బెంగుళూరులో వ్యాపారాలు చేస్తున్నారు. మరి బెంగుళూరు మన రాష్ట్రంలో లేదు. బెంగుళూరు వెళ్తూ వ్యాపారాలు చేస్తూ వారు వీసాలు తీసుకుంటున్నారా చెప్పవలసిందిగా నేను అడుగుతున్నాను.

**(ఇంటరప్షన్స్)**

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు, వారు అన్ని కన్‌క్లూజన్స్ చెబుతారు. Let the leader of the opposition finish it.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, గవర్నర్స్ అడ్రస్‌లో వేర్పాటు వాదాన్ని తిరస్కరించారని ఒక ప్రక్క చెబుతూనే మళ్లా రోశయ్య గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేశాం, ఆ కమిటి రిపోర్టు వచ్చిన తర్వాత ఏం చర్యలు తీసుకోవాలో తీసుకుంటామని వారు చివరికి చెప్పారు. అంటే ఇన్ని సార్లు మాట మారిన దానికి విశ్వసనీయత ఏమిటో ముఖ్యమంత్రి గారే చెప్పాల్సిన అవసరం ఎంతైనా వున్నది.

రెండవది ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ విశ్వసనీయత గురించి నన్ను విమర్శిస్తూ మాట్లాడుతుంటారు. ముఖ్యమంత్రిగారు 1978 సంవత్సరంలో ఏపార్టీ నుండి గెలిచారు? రెడ్డి కాంగ్రెస్‌లో గెలిచారు. ఇందిరా కాంగ్రెస్‌లో గెలవలేదు. మూడు నెలలు కాగానే రెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి ఇందిరా కాంగ్రెస్ పార్టీకి వచ్చారు. ఆ సమయంలో నేనూ కాంగ్రెస్ పార్టీలోనే వున్నాను. ఆ రోజు శ్రీమతి ఇందిరా గాంధీ ఆంధ్ర ప్రదేశ్‌కు వస్తే బట్టలు మార్చుకోవాలంటే రూం ఇవ్వకుండా అడ్డు పడిన పార్టీ రెడ్డి కాంగ్రెస్. గెస్ట్ హౌజ్ కూడా ఇవ్వకుండా బట్టలు కూడా మార్చుకోవడానికి సహరించకుండా చేశారు. అయితే అధ్యక్షా, ముఖ్యమంత్రి మొదటి నుంచి ఇందిరా కాంగ్రెస్‌లో వున్నట్లు, ఆ పార్టీని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినట్లు మాట్లాడటం ఇదేనా మీ విశ్వసనీయత అని నేను అడుగుతున్నాను.

మూడవది 1999 ఎన్నికల గురించి వారికి గుర్తు చేస్తున్నాను. రాబోయే రోజులలో విశ్వసనీయత కోసం ప్రయత్నం చేస్తారేమో. మనం ఒక రోజు ఒక మాట చెప్పాం, ఆ మాట తప్పితే మనం విశ్వసనీయతను కోల్పోతామనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి గారికి అప్పుడప్పుడు నేను రిమైండ్ చేస్తుంటాను. ఇప్పుడు రిమైండ్ చేస్తున్నాను. 1999 ఎన్నికలలో ముఖ్యమంత్రి గారు మొత్తం బాధ్యతలు తీసుకుని ఒక మాట చెప్పారు. ఈ ఎన్నికలలో మేం గెలవకపోతే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటానని అప్పుడు చెప్పారు. ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ తమది మాట తప్పే వంశం కాదని చెబుతుంటారు, ఇప్పుడు కూడా అంటూనే వున్నారు. నేను దాన్ని గురించి కూడా అడుగడం లేదు. ఆ విషయాన్ని వారి విజ్ఞతకు, విశ్వసనీయతకు వదిలి పెడుతున్నాను.

అధ్యక్షా, నిన్న సి.ఎల్.పి మీటింగులో మాట్లాడుతూ 1996 సంవత్సరంలో నేను కొంత మంది........ …

**(ఇంటరప్షన్స్)**

మిస్టర్ స్పీకర్ః- మీ పార్టీ మీటింగులలో వాళ్ల పార్టీ మీటింగులలో జరిగిన విషయాల గురించి అసెంబ్లీలో మాట్లాడ వద్దండి. Let us get into subject. వాళ్లకు కూడా అదే చెప్పాను. దయాకర్ రెడ్డి గారు కూర్చోండి. సి.ఎల్.పి మీటింగులో టి.డి.ఎల్.పి మీటింగులో లేకుంటే ప్రజా రాజ్యం పార్టీ మీటింగులో చెప్పినవి అసెంబ్లీలో అవసరం లేదు. Please get into the subject.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః- స్పీకర్ గారు మనమందరం కూడా బయట ఏం జరిగిందో అవే విషయాలు మాట్లాడుతున్నాం . దాన్ని ఆధారంగా తీసుకుని హౌజ్‌లో మాట్లాడుతున్నాం. పొలిటికల్ డెవలప్‌మెంట్సు కూడా బయటికి వచ్చే విధంగా మనం ఇక్కడ మాట్లాడే పరిస్థితిలోకి తెచ్చాం. ఎందుకంటే ఒక వ్యక్తి విశ్వసనీయత గాని క్యారెక్టర్ గురించి గాని మాట్లాడినప్పుడు..............

**(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)**

MR.SPEAKER:- Please sit down. Please don't disturb the Leader of the Opposition. Please sit down.

శ్రీ దానం నాగేందర్ః- అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగం మీద మాట్లాడే సందర్భంలో Rule-19 ని అశోక్ గజపతి రాజు గారిని ఒక్కసారి చూసుకోమనండి. గౌరవ ముఖ్యమంత్రి గారు 1978 సంవత్సరంలో ఆయన ఏ పార్టీలో గెలిచారని చెప్పారు. వాళ్ల సభ్యుడే స్పీకర్ ఎలక్షన్స్ విషయంలో ఒక సభ్యుడైన ప్రసన్న కుమార్ రెడ్డిగారు ఒక మాట చెప్పడం జరిగింది. అది ఏమిటంటే మీరు ప్రవర్తించిన తీరు ఎంత అసహ్యంగా వుందనే దాని గురించి చెప్పారు. అలాంటి వీరు ఈ రోజు నీతులు చెబుతున్నారు. దయ్యాలు వేదాలు వల్లించే విధంగా వారు మాట్లాడుతున్నారు. వారు మాట్లాడే ముందు ఏది మాట్లాడినా వారిని ముందు ఆత్మ ప్రక్షాళన చేసుకోమని చెప్పండి.

MR.SPEAKER:- Let us get in to the subject Sri D.Nagender. Whatever the opinion of the MLA is in your mind that is fine. This Assembly does not require that.

మ. 12.40

మిస్టర్ స్పీకర్: నాగేందర్ గారు,

శ్రీ దానం నాగేందర్: సార్, రూల్ 19 ను గురించి శ్రీ అశోక్ గజపతి రాజు గారిని ఒకసారి చూసుకోమని చెప్పండి. గౌరవ గవర్నర్ గారి మోషన్ మీద ఏదైతే వారు మాట్లాడిన సందర్భంగా. గౌరవ ముఖ్యమంత్రిగారి విషయంలో, ఆయన ఏ పార్టీ నుండి 1975వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు గెలిచారనే విషయాన్ని ప్రస్తావించారు. ప్రతిపక్ష పార్టీలో ప్రస్తుతమున్న ఒక సభ్యుడైన శ్రీ యన్. ప్రసన్న కుమార్ రెడ్డి గారు స్పీకర్ విషయంలో ఒక మాటను చెప్పడం జరిగింది. మీరు సభలో ప్రవర్తించినటువంటి తీరు ఏ విధంగా, ఎంత అసహ్యంగా వుందంటే, ప్రజల....... No, No, Let me complete Sir. I have not completed.. సార్, ఈరోజు వాళ్లు నీతులు చెబుతున్నారు. ''దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా'' వారు మాట్లాడుతున్నారు. నేను

ఏమి డీవియేట్ అవడం లేదు. వారు మాట్లాడేముందు ఏమి మాట్లాడింది వారిని ఆత్మ పరిశీలన చేసుకోమనండి సార్.

మిస్టర్ స్పీకర్: నాగేందర్ గారు, ప్లీజ్ సిట్‌డౌన్. లీడర్ ఆఫ్ ది అపోజిషన్. ఇప్పుడు Let's get in to the subject Mr. Nagender. ఇప్పుడు whatever is opinion of the M.L.A., is in your mind, that is fine. Assembly does not required that. Yes, Assembly does not required that. Thank you.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Speaker Sir, One submission there are Rules and conventions with regard to Governor's Address. Sir there is a thing called Spirit of the Rules and there is a thing called Letter of the Rules. Now, the Letter of the Rules are being violated and the Spirit of the Rules were also being violated . Sir, we as Members of the Hon'ble Legislators are supposed to be hearing either the Leader of the House or the Leader of the opposition in total silence. Unfortunately, the Ministers in Government themselves forget other Members and violate the things. Then we require your indulgence,

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: యస్, నౌ, లీడర్ ఆఫ్ ది అపోజిషన్. All the Members, I request you when the Leader of the House and Leader of the Opposition is speaking there should be no disturbance. Please co-operate, specially, I require more co-operation from the Ministers.

(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఒకటే, నేను ముఖ్యమంత్రిగారికి విశ్వసనీయత గురించి కొన్ని సలహాలు ఇస్తాను. ఆయన విశ్వసనీయత పెంచుకోవాలి. నేను కూడా విశ్వసనీయత పెంచుకోవాలి. అందుకే వారికి నేను కొన్ని సూచనలిస్తున్నాను. మీరు అన్యథా భావించకూడదు.

(అంతరాయం)

ఎందుకంటే, నిన్న ఉదయం జరిగిన సంఘటన. అధ్యక్షా, మీకు తెలుసు. అధికార పార్టీలో వారు తిట్టినా తిట్టించుకోవాలి. లేకుంటే వారు ఏమి చెప్పినా వినాలి. అందుకే నేను ఏమి మాట్లాడడం లేదు. వాటిని వదలి వేస్తున్నాను. మీరు కూడా ప్రయత్నం చేస్తున్నారు, మీ ప్రయత్నం ప్రకారమే వాటిని వదలి పెడతాం. Yesterday, ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఏమిటంటే 1996వ సంవత్సరంలో నేను వ్యతిరేకంగా పనిచేశాను. తరువాత స్వంత పార్టీ అభ్యర్థులపైన. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు వస్తే నేను కూడా ఓడిపోయే పరిస్థితి వచ్చింది. నేను చేశాను ఆరోజు, ~~ఈరోజు~~ మీరు చేయెద్దని మిగిలిన వాళ్లకు హితవు చెప్పారు. అది వారి విశ్వసనీయత. అంటే వాళ్ల పార్టీ స్వంత అభ్యర్థులనే ఓడించేందుకు నేను ప్రయత్నం చేశాను, నాకు కూడా ఇబ్బంది వచ్చింది, మీరు చేయెద్దని చెప్పే పరిస్థితికి వచ్చారు. అది వారి విశ్వసనీయత. అధ్యక్షా, నిన్నటి విషయం ఏమిటంటే, మొన్న సాధారణ ఎన్నికలు జరిగాయి. సరే మేము కూడా గెలుస్తామని అనుకున్నాం. 2004వ సంవత్సరంలో మీరు ఊహించినట్టుగానే,

మేము కూడా ఇప్పుడు అదే మాదిరిగానే ఊహించాం. మీరు కూడా 2004లో గెలవమనే ఉద్దేశంతో ఇడు పులపాయకు, బెంగుళూరుకు వెళ్లారు. ఎలాగు గెలిచారు. ఎట్లా గెలిచారో మీకే అర్థం కాని పరిస్థితి వచ్చింది. ఆశ్చర్యకరమైన రిజల్ట్స్ వచ్చాయి.

(సభలో నవ్వులు, చప్పట్లు)

దాని పైన మీరు కూడా ఆశ్చర్యపోయారు. ఇది వాస్తవం. సరే, అధ్యక్షా, కొన్ని కొన్ని జరిగిన సంఘట నల గురించి నేను చెప్పనక్కర్లేదు. వాస్తవంగా చూస్తే, గెలిచిన తరువాత ముఖ్యమంత్రి గారు ఒక మాట అన్నారు. నిన్న, మొన్న మీరు చూసి వుంటారు. రాజశేఖరరెడ్డి గారు మారారా? మారుతున్నారు, చాలా మార్పు వచ్చింది. అధికారులు ఎమ్మెల్యేలకు చెప్పారని, మీరు ఎక్కడ అవినీతికి పాల్పడకూడదు, మీరు గట్టిగా వుండాలి అని వాళ్లకి హితవు చెప్పడం, అధికారుల విషయంలో మాత్రం, ఎ.సి.బి. వాళ్లకు చెప్పి ఎవరు తప్పు చేసినా action తీసుకోమని అక్కడ వాళ్లకు చెప్పడం, ఇంకో మాట అధ్యక్షా, నేను కూడా అనుకున్నాను, రెండవ సారి అధికారం వచ్చింది, ముఖ్యమంత్రి గారు చాలా మారినట్టు వున్నారని, ఆయనలో చాలా మార్పు వచ్చినట్టుందని అనుకున్నాను. అయితే, ముందు రోజు ఒక మాట అన్నారు. ఏమిటంటే, అధికారం వచ్చిన ప్పుడు, ''ఎంత అధికారం వస్తే, అంత ఒదిగి వుండాలి''. అది నాకు చాలా బాగా నచ్చింది. ముఖ్యమంత్రి గారు చాలా బాగా చెప్పారని అనుకున్నాను.

(సభలో సభ్యుల వైపు నుండి నవ్వులు, చప్పట్లు వినిపించాయి).

(అంతరాయం)

MR.SPEAKER: It is very good to praise. Each of you should praise each other. It is very good for the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: యస్ సార్, అందుకనే అధ్యక్షా నేను కూడా చెబుతున్నాను. Next day, ఇరవై నాలుగు గంటలు గడిచాక, శ్రీ యస్.యస్.పి. యాదవ్ గారిని తీసుకువచ్చి మళ్లీ డి.జి.పి. స్థానంలో పెట్టారు. అదే మాదిరిగా శ్రీ నాగిరెడ్డి గారిని ఎన్నికల కమీషన్ మారిస్తే, మళ్లీ ఆయన్ని అక్కడ పెట్టారు. అంటే ఇరవైనాలుగు గంటల్లోనే ఆ విధంగా జరిగిపోయాయి. ఆ తరుణంలో డి.జి.పి. ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టారు. ఆయన మాట్లాడుతూ, చూశారా, నేను ఎప్పుడో అనుకున్నాను. నేను డి.జి.పి.ని అవుతాను, అని ముందే చెప్పాను, తప్పకుండా డి.జి.పి.గా అవుతాననుకున్నాను, అయ్యాను, ఇప్పటికైనా గుర్తుపెట్టుకోమని ఆయన చెప్పే పరిస్థితి వచ్చింది.

MR. SPEAKER: See, Chandra Babu Naidu Garu, It is not a good tredition to talk about Officers in this House. I request you, A person who cannot defend himself in the House, it is not proper specially in the case of D.G.P. or other higher Officers, I don't think we should mention their names. You can vaguely refer an issue or a Senior Officer but don't refer their names because they cannot come and defend here.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఓ.కె. అధ్యక్షా, డి.జి.పి. మరియు యస్.పి. ఈస్ట్ గోదావరి జిల్లా. మీరు సభాధ్యక్షులు కాబట్టి. మాకేమి అభ్యంతరం లేదు. అంటే ముఖ్యమంత్రిగారు గుర్తుపెట్టుకోవాల్సింది. ముఖ్యమంత్రి గారు, నేను కొన్ని ఉదాహరణలు మాత్రమే చెప్పాను. ఇలాంటివి చాలా వున్నాయి. విశ్వసనీయత

అనేది అవతలి వ్యక్తులకు కాదు, మనకు కూడా వుండాలి. మీరు కూడా సీరియస్‌గా ఆలోచించండి. ఎప్పుడైనా మనస్సాక్షితో ఆలోచించి, విశ్వసనీయతను ఏ విధంగా పెంచుకోవాలో మీరు కూడా ప్రయత్నం చేయండి. తప్ప కుండా నేను కూడా ప్రయత్నం చేస్తాను రాజశేఖరరెడ్డి గారు. దాంట్లో పోటీ పడదాం. పోటీ పడి, మీరు ఏమైనా వుంటే, దాన్ని ఇదే మాదిరిగా స్పోర్టివ్‌గా తీసుకోండి. ఇదే హౌస్‌లో మేం చెబుతాం. మా తప్పులు ఏమైనా వుంటే మీరు చెప్పండి. అపోజిషన్‌లో వుండే వాళ్లు ఎక్కువ తప్పులు చేయలేరు, రూలింగ్‌లో వుండే వాళ్లు ఎక్కువ తప్పులు చేయడానికి ఆస్కారం వుంది కాబట్టి, మీ తప్పులను ఎప్పటికప్పుడు మేం చెప్పడం, దాన్ని నేను బాధ్యతగా తీసుకుని, ముఖ్యమంత్రి గారు, తప్పకుండా అలాంటి విషయాలను మీకు చెబుతుంటానని మీకు తెలియజేస్తున్నాను.

(సభలో చప్పట్లు)

ఇది నిర్మాణాత్మకమైనటువంటి ప్రతిపక్షం. Positive, Constructive Opposition. మీ మాదిరిగా ఏదంటే అది నేను మాట్లాడడం లేదు. వాస్తవాలే మాట్లాడుతున్నాను.

అధ్యక్షా, ఇదే హౌస్‌లో 1999వ సంవత్సరంలో, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, నాగార్జున సాగర్ ప్రాజెక్టు కట్టినప్పటినుండి ఎవరు కట్టారో మొత్తం విషయాల్ని చెప్పారు. మేము కూడా విన్నాం. అయితే, ఒక విషయం వారు గుర్తు పెట్టుకోవాలి. ఈరోజు వారు బడ్జెట్‌లో పెట్టినప్పుడు, గవర్నర్స్ అడ్రస్ పెట్టినప్పుడు వారు ఒక విషయం చెప్పారు. ఏమిటంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైన ఎక్కువ డబ్బులు ఖర్చు పెడితే, దాని వల్ల గ్రోత్ పెరుగుతుంది. గ్రోత్ ఎక్కువ పెరిగితే, ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. ఇది మేము చేశామనే విధంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. ఈరోజు అభివృద్ధి కార్యక్రమాల్ని మీరు చూస్తే, ఆరోజుల్లో శ్రీ పి.వి.నరసింహ రావు గారు ఆర్థిక సంస్కరణలను తీసుకువస్తే, సెకెండ్ జనరేషన్ రిఫార్మ్స్ తీసుకువచ్చిన ఘనత దేశంలో తెలుగు దేశం పార్టీదనే విషయాన్ని మరచిపోలేం.

(సభలో చప్పట్లు)

ఎందుకంటున్నానంటే, ఈ రోజు మీరు ఏమైంది, దేని వల్ల వచ్చారు, ఆరోజు పెట్టినటువంటి ఎక్కడి రోడ్లు గానీ, పోర్టులు గానీ, ఎయిర్‌పోర్ట్ గానీ, ఆరోజు చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో మీరు క్రొత్తగా సాధించింది ఏమి లేదు. ఆరోజున మేము ఫల వృక్షాల్ని పెడితే, అవి పెరిగి ఫలాలు వచ్చినప్పుడు మీరు అధికారంలోకి వచ్చి ఎంజాయ్ చేశారు తప్ప, ఇది మీ ఘనత అని చెప్పుకోవడం మాత్రం పొరబాటు. ఆ విషయం కూడా కొంతవ రకు మేము ఆరోజు చేసిన పనుల వల్ల ఫలితాలు వచ్చినాయి. మీరు వాటిని కంటిన్యూ చేస్తున్నారు. ఆ విష యాన్ని మేము ఎప్పుడు కాదనడం లేదు. అందులో తప్పులు జరిగితే ఎప్పటికప్పుడు ఎదిరిస్తాం. మంచి చేస్తే ఎప్పటికప్పుడు అభినందిస్తాం. దాంట్లో ఏ మాత్రం కూడా ఆలోచన లేదు. ఇంకో ప్రక్క, ఈ రోజు ఆదాయం పెరిగింది. 2008-09వ సంవత్సరంలో చూస్తే ఒక లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టి యనభై వేల కోట్ల రూపా యలు మాత్రం ఫుల్‌ఫిల్ చేశారు. అంటే, ఈ రోజు మెరిట్ వస్తే, ఏదో మొత్తం నాలుగు సంవత్సరాలు మీరేదో చేశారని చెప్పి అనుకుంటున్నారు. కంటిన్యూగా ఆర్థిక సంస్కరణలు పెట్టిన తరువాత, అభివృద్ధి కార్యక్రమాలు చేసిన తరువాత మనం తీసుకున్న చొరవ వల్ల ఆదాయం పెరిగింది, సంపద వచ్చింది. అధ్యక్షా, అయితే, ఈరోజు ప్రపంచమంతా ఆర్థిక మాంద్యం వచ్చినప్పుడు, ఇక్కడ కూడా ఇబ్బందులు వున్నాయని మీరు చెబుతు న్నారు. ఈ ఇబ్బందులు ఎంత వరకు వాస్తవమో, ఆరోజు అభివృద్ధి కార్యక్రమాలు కూడా అదే మాదిరిగా వాస్తవం. 2009-10 వ సంవత్సరానికి ఒక లక్షా ఐదు వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను మీరు పెట్టారు. అవన్నీ ఇప్పుడు మీరు తగ్గించే పరిస్థితికి వచ్చారు. అవన్నీ మీకు తెలుసు. ఆర్థిక మాంద్యం వుందని చెప్పి మీకు తెలుసు.

కానీ, ఆరోజు ఎన్నికల సమయానికి ముందు ఏదో పెట్టాలని పెట్టి, ఆ విధంగా ప్రజల్లోకి పోవాలని పోయారు. 18% ఆదాయం పెరిగింది కంటిన్యూగా అని గొప్పగా చెప్పుకుంటున్నారు, నేను కాదనడం లేదు. నిజమే పెరి గింది. వ్యాట్ వచ్చింది. ఇంకో ప్రక్క పెట్రోల్ వచ్చింది. పెట్రోల్‌లో అయితే 33% దేశంలో ఎక్కడ వేయనటువంటి ట్యాక్స్ మీరు వేశారు. ఆ విధంగా కూడా పెరిగింది. వనరులు పెంచుకోవడానికి మీరు ప్రయత్నం చేశారు. ఇంకో ప్రక్క ఎక్సైజ్ విషయానికి వస్తే, మూడు వేల కోట్ల రూపాయల ఆదాయం వున్నటువంటి ఎక్సైజ్‌ను ఈరోజున పన్నెండు వేల కోట్ల రూపాయలకు పెంచారు. అంటే రాష్ట్రం మొత్తం పేద వాళ్లందరినీ త్రాగించి, ఈరోజు మూడు వేల కోట్ల రూపాయల ఆదాయం నుండి పన్నెండు వేల కోట్ల రూపాయలకు ఆదాయాన్ని పెంచారు.

(సభలో చప్పట్లు)

నేను ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. ఏమిటంటే, ఎన్నికలు అయిపోయినాయి, సమాజం ముఖ్యం, ప్రజలు ముఖ్యం, పేద వాళ్ల ఆరోగ్యం ముఖ్యం, వాళ్ల కుటుంబాల ఆర్థిక పరిస్థితి ముఖ్యం, ఈరోజుకైనా మీరు ఆలోచించండి. బెల్టు షాపులను తీసివేయించండి. అదే మాదిరిగా ఎక్సైజ్ పైన నియంత్రణ పెట్టండి. ఎందుకంటే, పేదవారిని ఎక్కడికక్కడ మనం ఈ యొక్క త్రాగుడుకు బానిసలను చేయొద్దని మాత్రం ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా దానికి సానుకూలంగా స్పందిస్తారని చెప్పి నేను ఆశిస్తున్నాను.

మ.12.50

బెల్టు షాపులు తీసివేయండి, ఎక్సైజ్‌పైన నియంత్రణ పెట్టండి, ఎందుకంటే పేద వారిని మనం త్రాగుడుకు బానిస చేయవద్దు అని చెప్పి నేను ముఖ్యామంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందిస్తారని నేను ఆశిస్తున్నాను. మేము ఏదోఇంప్రాక్టికల్‌గా మొత్తం బెల్టుషాపులు తీసివేయమని చెప్పడంలేదు. ముఖ్యమంత్రిగారు ఆలోచించండి. మీరు నవ్వుతున్నారంటే అర్థం అవుతుంది, మా ఆదాయంపోతే ఏమి చేస్తామని నవ్వుతున్నారు. ఏమి బాధలేదు, నేను ఒక్కటే అడుగుతున్నాను మిమ్ములను, ముఖ్యమంత్రిగారు ఒకటి గమనించారో లేదో, ఎన్నికల కమీషన్ వారు ఒక పనిచేశారు. చూసిన బెల్టు షాపులు అన్ని క్లోజ్‌చేసి నియంత్రణ పెట్టారు. మీరు ఎన్నికలకు పోయారు, నేను ఎన్నికలకు వచ్చాను అన్ని ఎన్నికల్లో మనల్ని కదలనీయకుండా త్రాగేసి చేసే వాళ్లు . ఈ సారి మీ వారు కాని, మా వారు కాని ఆల్కహాల్ ఎక్కడ కూడా అందుబాటులో లేకుండా పోయిన దానివల్ల ఫ్రీగా మనం ఎలక్షన్లు చేయగల్గాము, మీటింగ్‌లో అడ్రస్ చేయగల్గాము, ఇది వాస్తవం దయచేసి ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. కొంచెము మానవత్వంతో ఆలోచించండి, పేద వాళ్ల ఆరోగ్యం గురించి ఆలోచించండి, ఆడపడుచుల గురించి మీరు మాట్లాడుతున్నారు. మంగళ సూత్రాలు ఉండడానికి ఆలోచించండి. ఇక్కడ కూడా చాలా మంది ఆడపడుచులు ఉన్నారు, అమ్మా మీరు కూడా చెప్పండి, ఇది న్యాయమా? 12 వేల కోట్ల రూపాయల ఆదాయం కోసం విచ్చలవిడిగా బెల్టు షాపులు పెట్టి త్రాగించడం మంచిది కాదు. జాతి నిర్వీర్యం అయిపోతుంది, ఆరోగ్యాలు చెడిపోతున్నాయి. దయచేసి ముఖ్యమంత్రిగారు ఆలోచించి దీనిపైన నిర్ణయం తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను. తాను తప్పు చేస్తున్నానని ముఖ్యమంత్రిగారి మనస్సులో కూడ వుంది. ఆయన కూడా మనిషే , మహిళా మంత్రులు ఎవ్వరు మాట్లాడడంలేదు, వాళ్లకు అర్థం అయిపోయింది. మిగతా మంత్రులు మాత్రం చాలా హుషారుగా వున్నారు, మంచిది కాదు. అక్బర్‌ఉద్దీన్ ఓవైసీ తప్పకుండా ఆల్కహాల్ విషయంలో సహకరిస్తాడు, ఎందుకంటే వాళ్లు త్రాగ కూడదని రిలిజియన్‌లో వుంది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు పాజిటివ్‌గా స్పందిస్తారని నేను కోరుకుంటున్నాను. ఇంకొక ప్రక్కన ఆదాయం పెంచుకోడానికి చాలా పనులు చేశారు. మోటారు

వెహికల్సు ట్యాక్సేషన్ పెంచారు. స్టాంప్సు అండ్ రిజిస్ట్రేషన్ చార్జిలు పెంచారు. ఎక్కడ ప్రభుత్వ భూమి దొరికితే ఆ భూములు అన్నీ అమ్మివేశారు. ఈ రోజు ప్రభుత్వ అవసరాలకు భూమి లేకుండా చేశారు. ముఖ్యమంత్రి గారు ఇప్పుడైనా ఆలోచించండి ప్రభుత్వ భూములు అమ్మడం మానివేయండి. పేదవాడి ఇంటికి కాని స్కూలుకు కాని ఆఫీసులకు కాని భూమి కావలసిన అవసరం వుంది ఆ విధంగా ప్రభుత్వ అవసరాలకు అవసరం కాబట్టి భూమి అమ్మివేయడం మానివేస్తారని చెప్పి నేను ఆశిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు కొత్త డెఫినిషన్ పెట్టారు. భూమి అనేది నిరర్ధకమైన ఆస్థి అని , నిరర్ధకమైన ఆస్థిలో డబ్బులు వస్తున్నాయి, ముఖ్యమంత్రిగారికి అది గొప్ప విషయం . మీరు చాలా పెద్ద ఎకానిమిస్టు, మీరు ఎకానిమి చేయలేదు కాని డాక్టర్ చేసి ఈ రోజు ఎకానిమిలో మాత్రం ఎక్కడ డబ్బులు వస్తాయి బ్రహ్మాండమైన తెలివితేటలు మీకు ఉన్నాయి నేను కాదనడంలేదు . అందు కని దయచేసి ప్రభుత్వ భూమి అమ్మవద్దు అని ముఖ్యమంత్రిగారిని నేను కోరుకుంటున్నాను. ఇప్పటికైన అందరికి ఇంటి జాగాలు ఇస్తామన్నారు టాప్‌ప్రయారిటి పెట్టండి, పేద వాళ్లకు ఇంటికి జాగా ఇద్దాము, ఇళ్లు కట్టి ఇద్దాము. మీరు నిన్నే, మొన్నే హైద్రాబాదులో తిరిగారు, వెంటనే ఇళ్ల పట్టాలు ఇవ్వమన్నారు, చాలా సంతోషం పేద వాళ్లపైన కొంచెము కనికరం చూపిస్తున్నారు. ఇప్ప టికైనా ముఖ్యమంత్రిగారి చెడ్డ పేరు పోవాలంటే భీమ్‌రా వ్‌బాడలో పేద వాళ్లకి అక్కడే ఇళ్లు కట్టించండి, పిసిసి ఆఫీసు కావాలంటే ఇంకొచోట కట్టుకోండి, ఒక 5 ఎకరాలు తీసుకోండి కాని వాళ్లకి అక్కడ ఇళ్లు కట్టిస్తే మీరు చేసిన పాపాలు కొంతపోయాయి.

(అంతరాయం )

ఇక్కడే కాకుండా పేదవాళ్లు నివాసంవుండే స్థలాల్ని పెద్దవాళ్లకు ఇవ్వడానికి ప్రొక్లయిన్లతో కూలగొడుతున్నారు అది మానండి. ఎన్నో సంవత్సరాలుగా వాళ్లు కాపరాలు వుంటున్నారు, వాళ్లకి అక్కడనే పట్టాలు ఇవ్వండి, దీనివల్ల వాళ్ల కి కూడా న్యాయం జరుగుతుంది. పేద వాడికి 60 గజాలు స్థలం ఇస్తే అది విలువ వున్న ఒక ఆస్థిగా తయారు అవుతుంది భద్రత వుంటుంది. ఈ విషయంకూడా ఆలోచించమని చెప్పి నేను కోరుతున్నాను. ఈ 5 సంవత్స రాలలో ఎక్కడపడితే అక్కడ అప్పులు చేశారు, ముఖ్యమంత్రిగారు ఇకనైనా తగ్గించండి. నిన్న కూడా గవర్నర్ గారి ప్రసంగంలో రేటింగ్ పెరిగిందని ఒక మాట అన్నారు. రేటింగ్ పెరిగింది కాబట్టి అప్పులు చేయడానికి అవ కాశం ఎక్కువ వచ్చిందనిరెచ్చిపోతున్నారు మీరు. కొంచెము సంయమనం పాటించండి, 5 సంవత్సరాలలో 62 వేల కోట్లరూపాయలు అప్పులు తీసుకొచ్చారు . సంవత్సరానికి 12,400 కోట్ల రూపాయలు అప్పులు తీసుకొ చ్చారు. 8వేల కోట్ల రూపాయలు అప్పులు కాని వడ్డీలు కాని కడుతున్నారు. ఇంకొక 2,3 సంవత్సరాలు పోతే అప్పులు కట్టడానికి అప్పులు తెచ్చే పరిస్థితి వస్తుంది. ఆ పరిస్థితి రాష్ట్రానికి రానీయవద్దు అని ముఖ్యమంత్రిగా రిని కోరుతున్నాను. అది ఒక బాధ్యతతో మీరు ప్రవర్తిస్థారని చెప్పి నేను ఆశిస్థున్నాను. ఈ రోజు అప్పులు చూస్తే ప్రతి ఒక్కరిపైన పెద్దఎత్తున అప్పులు ఉన్నాయి. ఆ అప్పులు చూసినప్పుడు నేను ఎప్పటికప్పుడు రెక్టిఫికేషన్ కోసం కొన్నిసూచనలు ఇస్తున్నాను. మీరు ఎటూ ఇవ్వలేరు ముఖ్యమంత్రిగారిని చూస్తే కొంచెము భయపడు తున్నారు. ప్రతిపక్షంగా కొన్ని సూచనలు అయిన ఇవ్వనీయండి. ఈ వ్యవసాయం గురించి చూస్తే 5 సంవత్సరా లలో ఖర్చు పెరగలేదు, కాని పంటల కనీస మద్దతు ధర 80 శాతం పెరిగిందని మీరు చెప్పారు. ఇది వాస్తవం కాదు. ఎందుకంటే ఖర్చులు పెరిగాయి, డీజల్ ధరలు, పురుగుల మందుల ధర 150 పెరిగింది. అదే మాదిరి 150 నుంచి 300 శాతం పెరిగింది. రసాయినిక ఎరువులు 50 శాతం నుంచి 100 శాతం పెరిగాయి.కూలి రేట్లు కూడా గణనీయంగా పెరిగిపోయాయి. ధాన్యానికి 930 రూపాయలు మద్దతు ధర ఇవ్వాలి, గోధుమలకు వెయ్యి రూపాయలు ఇస్తున్నారు, ధాన్యానికి వెయ్యి రూపాయలు ఇవ్వాలని చెప్పి మనం పోరాడుతున్నాము. పిఎ సి, చైర్మన్ రికమెండ్ చేసినా ఇంకా వెయ్యిరూపాయలు రావడంలేదు. వెయ్యి రూపాయలు ఇవ్వడానికి మీరు

ప్రయత్నం చేయండి, మేము పూర్తిగా సహకరిస్తాము. ఈ రోజు 930 రూపాయలు కనీస మద్దతు ధర ఇవ్వాల్సి వస్తే 800 రూపాయలు కూడా ఇవ్వడంలేదు. వర్షాలు రాకమునుపు 7 లక్షల మెట్రిక్‌టన్నులు ధాన్యం ప్రొక్యూరు చేయలేకపోయారు. ఎక్కడ చూసిన వర్షాలు పడడం మొత్తం ధాన్యం తడిచిపోవడం, దీనివల్ల రైతులు పూర్తిగా నష్టపోయారు. మన రాష్ట్రంలోచూస్తే బఫర్ క్రాపు వస్తుందని ఉద్దేశ్యంతోనే 30 లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా గోడౌన్ కెపాసిటి క్రియేట్ చేయాలని కేంద్రంపైన ఎఫ్‌సిఐ ద్వారా ఒత్తిడి తీసుకొచ్చి 30 లక్షల మెట్రిక్ టన్నులు అదనపు కెపాసిటి క్రియేట్ చేశాము. ఈ రోజు నార్త్ ఇండియాలో గోదుమలు ఎక్కువగా పండాయి కాబట్టి నేరుగా ఆ గోదుమలను మన గోడౌన్సులో పెట్టివేసి మనం పండించిన ధాన్యానికి స్పేస్ లేకుండా చేసే పరిస్థితి వచ్చింది. మీరు పోరారండి, మేము కూడా కావాలంటే మేము కూడా సహకరిస్తాము. వాళ్ల కోసం మనం త్యాగం చేయవలసిన పనిలేదు. మన రాష్ట్ర రైతాంగం పూర్తిగా నష్టపోతున్నారు.

మ.1.00

అధ్యక్షా, దయచేసి వెంటనే ఆ గోడౌన్ స్థలం కాని, తడిసిన ధాన్యాన్ని కూడా కొని రైతులను ఆదుకోవాల్సిన అవసరం వుందని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ రోజు కొత్తగా మీరు ఒక కాన్సెప్ట్ తీసుకొని వచ్చారు. ఆ కాన్సెప్ట్ చూస్తే, ముఖ్యమంత్రి గారు చెప్పింది, చైనా, ఇజ్రాయిల్ తరహాలో కో - ఆపరేటివ్ మూమెంట్ పెడుతున్నారు. దీనికి మేము కూడా సాక్షి కుప్పంలో సేమ్ తరహా ఇజ్రాయిల్ టెక్నాలజీ పెట్టాం. అనేక కారణాల వల్ల ఏమి జరిగిందో నాకు తెలియదు కాని, ఈ రోజు అది పులివెందులకు తీసుకొని పోతామని అంటున్నారు, కాని, అది పెట్టారో, పెట్ట లేదో నాకు తెలియదు కాని, అది వున్నప్పుడు ఏ విధంగా జరిగిందో అది ఒకసారి మీరు ఎనలైజ్ చేసుకోవలసిన అవసరం వుంది. ప్రయోగాలు చేయడంలో తప్పు లేదు. ప్రయోగాల పేరుతో ఒక గ్రామములో పెట్టింది, మీరు దాన్ని విమర్శించి, దానిలో ఇంకా మోడిఫై చేశాం. మీరు కో - ఆపరేటివ్ మూమెంట్ అంటున్నారు. ఈ దేశంలో కో - ఆపరేటివ్ మూమెంట్ విజయవంతం కాలేదని మీరే ఒప్పుకున్నారు. ఫైనల్‌గా అందులో జరిగింది బౌండరీస్ అని కూడా ఏ మాత్రం రిమూవ్ చేయకనే ఇజ్రాయిల్ టెక్నాలజీ ఇండియాలో పెట్టే అవకాశం వుంది. డ్రిప్ ఇరిగేషన్ పెట్టి, వాటర్ సేవింగ్ పెట్టి, ఏవైతే ఫెర్టిలైజర్స్ కాని, పెస్టిసైడ్స్ ఇవి అన్నియూ కూడా సైంటిఫిక్‌గా అప్లయ్ చేయవచ్చు. అది మీరు ఆలోచించి, మిస్‌లీడ్ చేసే అవకాశం వుంది కనుక మీరు మరల చైనా, ఇజ్రాయిల్ ఇవన్నియు లేనిపోని కొత్త ప్రయోగాలు అవుతాయి, చాలా సమస్యలు వస్తాయి. ఆ విషయం కూడా ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తారని నేను కోరుతున్నాను. ఇంకొక్క ప్రక్క ఈ రోజు మీరు చూస్తే, ప్యాడీకి, బియ్యానికి సంబంధించి ఒక విషయం ముఖ్యమంత్రి గారు ఆలోచించాలి 800 రూపాయలు కూడా క్వింటాలుకు మనం ఇవ్వలేకపోతున్నాం. అయితే బియ్యం ధర మాత్రం 35 రూపాయలు వుంది. ఎందుకు కేజీ బియ్యం ఇక్కడ 35 రూపాయలు వుంది? అక్కడ క్వింటాలు ప్యాడీకి 800 రూపాయలు ఎందుకు ఇవ్వలేకపోతున్నాం. దీనిని ఆలోచించాల్సినటువంటి అవసరం వుంది. అక్కడనే మీరు చెప్పినట్లు మీ సమర్థవంతమైన పరిపాలన, మీ అడ్మినిస్ట్రేషన్‌కు నిదర్శనం అవుతుంది. ఈ రెండింటిని బ్యాలెన్స్ చేయవలసిన అవసరం వుంది. అది చేయడం కోసం అన్ని విధాల ప్రయత్నం చేస్తారని నేను ఆశిస్తున్నాను. పోయిన సంవత్సరం విత్తనాలు కాని, ఎరువులు కాని, పురుగు మందులు గాని వీటన్నిటి విషయంలో చాలా ఇబ్బందులు వచ్చాయి. ఇప్పుడు కూడా ఆ ఇబ్బందులు మరల ప్రారంభం అయినాయి. మీరు ముందు చూపుతో ఇవి అన్నియూ చేయవలసిన అవసరం వుంది. వ్యవసాయ మంత్రి గారు అయితే లేరు. గాని, ఆయన ఆ శాఖ తప్ప అన్ని శాఖలలో ఎక్కువ పని చేస్తా వుంటారు. ఆయనను కూడా కోరుతున్నాను.

MR. Speaker: He is in the Council.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నో ప్రాబ్లమ్. నేను ముఖ్యమంత్రి గారిని కోరేది ఈ సంవత్సరం ఇవి అన్ని కూడా ప్రాపర్‌గా చేసి, అన్ని విధాల రైతులను ఆదుకోవడం కోసం ముందుకు పోవల్సిన అవసరం వుంది. ఏ రైతు కూడా ఆనందంగా లేడు. రైతులు ఆనందంగా వుంటే, రైతులు ఆత్మహత్యలు చేసుకోవల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పారు. కేంద్రంలో మీ ప్రభుత్వం వచ్చింది, రాష్ట్రంలో మీ ప్రభుత్వం వచ్చింది. దేశంలో ఎక్కువ ఆత్మహత్యలు జరిగే రాష్ట్రాలు మహారాష్ట్ర, తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ఈ విషయం మీరు గుర్తు పెట్టుకోవల్సిన అవసరం వుంది. ముఖ్యమంత్రి గారు కూడా ఆ రోజు చాలా స్పష్టంగా చెప్పారు. ఒక ఎకరా భూమి కూడా ఎండనివ్వను, నా పాలనలో ఒక రైతు కూడా ఆత్మహత్యలు చేసుకోవడానికి వీలు లేదు. అంతేకాకుండా హెల్ప్ లైన్‌లు పెడుతాం, మొత్తం పూర్తిగా ఆదుకుంటామని చెప్పారు. మీరు చెప్పిన తర్వాత 5,800 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ విషయం కూడా మనం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం వుంది. నేను పేర్లతో సహా ఇస్తాను. మీరు కావాలంటే ఒక హౌస్ కమిటీ వేద్దాం, పోయి పరామర్శించండి. తర్వాత ఆత్మహత్యలు జరుగకుండా ఏమి చేయాలనో మనందరం కలిసి ఆలోచిద్దాం. ఇంకొక్కప్రక్క మీరు ఈ రోజు అగ్రికల్చర్ క్లినిక్స్ పెడుతా వున్నారు. మొబైల్ వేహికిల్స్ పెడుతా వున్నారు. 104 మరియు 108 తరహాలో పెట్టి రైతులను ఆదుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి గారిలో ఇప్పటికైనా మార్పు వస్తుందని ఆశిస్తున్నాను. ఎందుకంటే, వారు మారిన మనిషి కాబట్టి, డిఫరెంట్ రాజశేఖర రెడ్డి గారిని నేను చూడాలని అనుకుంటున్నాను. తప్పకుండా చూస్తానని ఆశిస్తున్నాను. ముఖ్యమంత్రి గారు మీరు ఆదర్శ రైతులను పెట్టారు. వ్యవసాయ శాఖలో వుండే 7,800 మంది అగ్రికల్చర్ ఆఫీసర్స్ అందరిని తీసివేసి, 55,000 మందిని మీరు ఆదర్శ రైతులను పెట్టారు. ఈ ఆదర్శ రైతులకు ఒకొక్కరికి నెలకు 2,000 రూపాయలు ఇస్తున్నారు. ఒకప్పుడు ఆదర్శ రైతులకు ఒక్కొక్కరికి నెలకు 1,000 రూపాయలు అని అనుకున్నారు. ఇప్పుడు ఆదర్శ రైతులకు ఒక్కొక్కరికి నెలకు 2,000 రూపాయలు ఇస్తున్నారు. నెలకు 11 కోట్ల రూపాయల చొప్పున, 130 కోట్ల రూపాయలు వారికి ఇచ్చే పరిస్థితి వుంది. నేను ఒకటి అడుగుతున్నాను, ముఖ్యమంత్రి గారు ఇప్పటికైనా రియలైజ్ అయి వారిని తీసివేసి, క్వాలిఫైడ్ పర్సన్స్‌ను, ఏవరైతే అగ్రికల్చరర్‌లో బియస్సీ చేశారో, అలాంటి అనుభవం వున్నటువంటి వ్యక్తులను పెట్టి మళ్లీ ఎక్స్‌టెన్షన్‌ను స్ట్రీములైన్ చేయాల్సిందిగా, వ్యవసాయంలో విస్తరణకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవల్సిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను, అది చేస్తారని ఆశిస్తున్నాను. ఇంకొక ప్రక్క మీ ప్రభుత్వం కేంద్రంలో ఈ రోజు స్వామినాథన్ కమిటీని వేశారు. ఈ రోజు ఒక విషయం మీరు ఆలోచించండి, ఏ పని చేసి అయినా ఇతరులు డబ్బులు సంపాదించగలుగుతున్నారు తప్ప, రైతులు మాత్రం డబ్బులు సంపాదించలేకపోతున్నారు. పిల్లలను చదివించలేకపోతున్నారు, అనారోగ్య సమస్యలు వస్తున్నాయి, డబ్బులు పెట్టుకోలేక పోతున్నారు. ఏ రైతు కూడా వ్యవసాయం చేసి, ఒక కోటి రూపాయలు, యాభయి లక్షల రూపాయలు సంపాదిస్తాడా అంటే అంటువంటి రైతు ఎక్కడా లేడు. చిన్న కారు కాని, పెద్ద కారు కాని ఎవరైనా సరే ఎక్కడ లేని పరిస్థితి వస్తూ వుంది. గిట్టుబాటు ధర ఇవ్వకపోతే, ఆహార భద్రతకు కూడా ముప్పు వచ్చే పరిస్థితి వుంది. ప్రపంచం మొత్తం చాలా దేశాలలో 136, 147 దేశాలలో ఆహార ధాన్యాల కొరత వచ్చింది. ఆహార ధాన్యాల

భద్రతకు ముప్పు వచ్చింది. ప్రపంచం మొత్తం ఆర్థిక మాంద్యం వచ్చింది. అన్ని ధరలు తగ్గిపోయినా నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం తగ్గడం లేదు. ఈ విషయంలో మనం గుర్తు పెట్టుకోవాల్సింది మనం ఎన్ని చెప్పినా రైతుకు గిట్టుబాటు ధర రాకపోతే రైతు వ్యవసాయం చేసే పరిస్థితి లేదు. ఆ విషయంలో ప్రభుత్వం ముందుకు వచ్చి, స్వామినాథన్ కమిటీ రిపోర్టు ఏదైతే ఇచ్చారో, మీ గవర్నమెంట్‌యే కేంద్రంలో వేశారు. మీరు

కూడా వత్తిడి తీసుకొని రండి. అవసరం అయితే ఈ హౌస్‌లో ఒక తీర్మానం పాస్ చేద్దాం, స్వామినాథన్ కమిటీ రిపోర్టును ఆమోదించి తద్వారా రైతులకు మేలు జరిగే విధంగా అన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది. దీనికి పూర్తిగా ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకోవాల్సిందిగా నేను కోరుతున్నాను. ఇంకొక్క ప్రక్క సాగు నీటి ప్రాజెక్టులు, జలయజ్ఞ గురించి మాట్లాడారు. నిన్న కూడా టాప్ ప్రయారిటీ అన్నారు. అందులో కూడా 26 ప్రాజెక్టులు 46,000 కోట్ల రూపాయలతో ప్రారంభం అయింది. ఈ రోజు 81 ప్రాజెక్టులు 1,000,76 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఇప్పటి వరకు మీరు పెట్టింది 40,000 కోట్ల రూపాయలు మాత్రమే పెట్టారు. ఈ రోజు మన రాష్ట్రం నుంచి చూస్తే, ఈ రోజు 33 మంది కాంగ్రెస్ ఎంపీలను మన రాష్ట్రం నుంచి గెలిపించారు. పోయిన ప్రభుత్వంలో కూడా ఆంధ్రప్రదేశ్ నుంచి పోయిన ఎంపీ ల వల్లనే కేంద్రంలో యుపీఏ ప్రభుత్వం వచ్చింది. ఈ రోజు ఈ రాష్ట్రానికి కూడా కేంద్రం అన్ని విధాల సహకరించవల్సిన అవసరం వుంది. మీకు అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం వుంది, మీకు అక్కడ ఇన్‌ఫ్లూయెన్స్ వుంది. మీ మాట కాదని అనరు. ఎందుకంటే ఈ రోజు ఎక్కువ సీట్లు సంపాదించిన ముఖ్యమంత్రిగా ఢిల్లీలో మిమ్ముల్ని గౌరవించే పరిస్థితి వచ్చింది. ఆ గౌరవాన్ని మా కోసం కాదు, మీ స్వార్థం కోసం కాదు. పేద ప్రజల కోసం, రైతుల కోసం పొలవరం, ప్రాణహిత చెవేళ్ళ, దుమ్మగూడెం, సాగర్, టేల్ ఎండ్ ఏదైతే నేషనల్ ప్రాజెక్ట్స్‌గా చేసి, ఆ రోజు మీరు డబ్బులు తీసుకొని వచ్చి ఇక్కడ ఖర్చు పెడుతే, ఆ రోజు కేంద్రానికి 33 మంది ఎంపీ లను ఇచ్చిన దానికి మన రాష్ట్రంలో న్యాయం జరుగుతుంది. కాని, మేము మాత్రం నిన్నే చూశాం అధ్యక్షా, కేంద్రంలో చూస్తే మంత్రి పదవులు కూడా సక్రమంగా పంపిణీ కాలేదు. సరే, మంత్రి పదవులు అయితే రాలేదు, రాష్ట్రానికి అధిక నిధులు ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకుంటారని ఆశిస్తున్నాం. దాని కోసం ఎవరైతే ఇప్పుడు నేను చెప్పింది, అవసరం అవుతే కాంగ్రెస్ ఎంఎల్ఏలు అందరూ రండి. మేము కూడా వస్తాం, అవసరం అయితే అందరం కలిసి ఢిల్లీకి పోదాం. ఈ 5 ప్రాజెక్టులను నేషనల్ ప్రాజెక్టులుగా తీసుకునే వరకు మేము మీకు సహకరిస్తాం. మేము వస్తామని అఫర్ ఇచ్చాం, మా ముఖ్యమంత్రి గారే పోతారు, తెస్తారని అంటే మాకు ఏమీ బాధ లేదు. మరల అయిదేళ్ళకు ఎన్నికలు వస్తాయి, ప్రజలు కూడా వాచ్ చేస్తున్నారు. ఎవరు ఏవిధంగా చేస్తారో, అధ్యక్షా, ఒకటి గుర్తు పెట్టుకోవాలి. గత 7 ఎన్నికలలో మూడుసార్లు మీరు గెలిస్తే, నాలుగు సార్లు మేము గెలిచాం. ఒక విషయం మీరు గుర్తు పెట్టుకొండి, ఈ మాత్రం మీకు ఢిల్లీలో గౌరవం వుందంటే, తెలుగు దేశం పార్టీ వల్ల మీకు గౌరవం తప్ప, లేకపోతే మీకు పలుకరించే వాళ్లు కూడా ఢిల్లీలో వుండరు. ఆ విషయం కూడా మీరు గుర్తు పెట్టుకోవాలి. ఎందుకంటే ఈ దేశంలో తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచం మొత్తం చాటి చెప్పింది ఎన్‌టి రామారావు గారు ఆ విషయం మరిచిపోవద్దు.

మ.1.10

ప్రాజెక్టులన్నింటిని ప్రయారిటైజ్ చేయండి. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి. ఇక్కడ మీ గవర్నమెంటు ఉంది. మహారాష్ట్రలో కూడా మీ గవర్నమెంట్ ఉంది. ఢిల్లీలో మళ్లీ మీ గవర్నమెంటే వచ్చింది. బాబ్లీ పైన ఇప్పటికే పన్నెండు ప్రాజెక్టులు కట్టారు. ఇంకా కడుతున్నారు. బాబ్లీ పైన ఈ ప్రాజెక్టులన్నీ కడితే మొత్తం ఎస్.ఆర్.ఎస్.పి. పూర్తిగా ఎండిపోయి, ఉత్తర తెలంగాణ ఎడారిగా మారిపోతుంది. ఇది ప్రమాదకరమైన పరిస్థితి. ఈ సీజన్‌లో నాలుగు రోజులు వర్షాలు పడకపోతే చాలా సమస్యలు వస్తాయి. ముఖ్యమంత్రి గారు, వరుణ దేవుడు వారి పార్టీలో ఉన్నారని, తప్పకుండా వర్షాలు కురిపిస్తారని పదే పదే చెప్పారు. ఇప్పటి పరిస్థితి చూస్తే వరుణదేవుడు వారిని చూసి అలిగి పారిపోయినట్లుగా ఉంది. ఈ సంవత్సరం

అది కూడా చూడాలి. నేను మీ ద్వారా రాష్ట్ర ప్రజల ద్వారా మూడు, నాలుగు విషయాలను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మరొక ఆందోళనకరమైన విషయం బాబ్లీ. బాబ్లీని మీరు అడ్డుకోకపోతే, మనం ఎన్ని ప్రాజెక్టులు కట్టినా నీరు వచ్చే పరిస్థితి లేదు. నీళ్లు రాకపోతే మనం కట్టిన ప్రాజెక్టులన్నీ వృధా అవుతాయి. రెండవ అంశము కృష్ణా ట్రిబ్యునల్ అవార్డ్. ఇటీవల పేపర్లో చూస్తున్నాం. అడ్వకేట్లు సరిగా ఆర్గ్యూ చేయకుండా ఉండటు వల్ల మన హక్కులు కూడా పూర్తిగా పోతాయని పేపర్లలో వస్తున్నాయి. నేను ముఖ్యమంత్రి గారిని కాషన్ చేస్తున్నాను. మీరు పర్సనల్ ఇంటరెస్ట్ తీసుకోండి. మంచి అడ్వకేట్స్‌ను పెట్టండి. మన హక్కులు కాపాడండి. గవర్నర్స్ అడ్రస్‌లో మహబూబ్‌నగర్, నల్గొండ, ప్రకాశం, కర్నూలు మరియు రాయలసీమలో నాలుగు జిల్లాలు అనగా మొత్తం ఎనిమిది జిల్లాలకు ఇరవై అయిదు లక్షల ఎకరాలకు అదనంగా కృష్ణా బేసిన్‌లో కృష్ణా వాటర్‌తో ప్రాజెక్టులు కడతామని మీరు హామీ ఇచ్చారు. మనకు నీరే రాకపోతే ఏమి ప్రాజెక్టులు కడతారో నాకు తెలియదు. దయచేసి అటువంటి విషయాలపై శ్రద్ధ చూపించండి. అవసరమయితే అన్ని పార్టీలను మీటింగుకు పిలవండి. మీటింగులో అందరికీ వివరించండి. మేము కూడా మా ఆలోచనలతో సూచనలు ఇస్తాం. మనందరం కలసి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవలసిన అవసరం ఉంది. భావి తరాల ప్రయోజనాలను మనం కాపాడకపోతే చాలా ప్రమాదం వస్తుంది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారు సీరియస్‌గా తీసుకోవలసిందిగా వారిని కోరుతున్నాను. ఒరిస్సాలోని బహుదా నదిపైన డామ్‌ను కడుతున్నారు. 95 అడుగులు ఎత్తు ఉన్న దానిని 109 అడుగులకు పెంచారు. అవి కూడా నీరు అంతటిని డైవర్ట్ చేసే పరిస్థితి వస్తోంది. అదే విధంగా వంశధార పూర్తిగా దెబ్బ తినే పరిస్థితి వస్తోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రిగారు, సంబంధిత మంత్రులు తగినటువంటి జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. మన హక్కులను కాపాడుకోకుండా ఎన్ని ప్రాజెక్టులను కట్టినా, చివరకు నీరు లేకపోతే మనం పెట్టిన పెట్టుబడి కూడా వృధా అయ్యే పరిస్థితి వస్తుంది. ఈ విషయంలో చొరవ తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

మరొక ముఖ్యమైన అంశం రోడ్లు. మన రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. హైదరాబాదు నుంచి విజయవాడ రోడ్డుపై ప్రయాణం చేసే ప్రజలు ఐదు సంవత్సరాలు చాలా అవస్థ పడ్డారు. అటువంటి రోడ్డుకు రావలసిన డబ్బులు తమిళనాడుకు తీసుకువెళ్లారు. ఇప్పుడు వారి పార్టీ నేత కమలనాథ్ మంత్రిగా ఉన్నారు. ఇంతకు మునుపు అన్యాయం జరిగింది. కనీసం ఇప్పుడైనా అన్యాయం జరగకుండా చూడండి. రూరల్ రోడ్లు పూర్తిగా అధ్వాన్నంగా ఉన్నాయి. చాలా బాధాకరంగా ఉంది. రూరల్ రోడ్లు, మెయిన్ రోడ్లకు కేంద్రం నుంచి రావలసిన డబ్బులు మీరు రాబట్టవలసిన అవసరం ఉంది. ఈ రోజు మనం పెట్రోల్‌పైన, డీజిల్ పైన టాక్స్ కడుతున్నాం . రోడ్లకన్నిటికీ రాయల్టీ క్రింద డబ్బులు పే చేస్తున్నాం. సెస్ పే చేస్తున్నాం. మనం కట్టిన సెస్ అంతా తీసుకువచ్చి మన రాష్ట్ర రోడ్లకే పెట్టవలసిన అవసరం ఉంది. తమిళనాడులో టోల్ ఫ్రీ రోడ్లన్నీ వాళ్లు వేసుకొని మన దగ్గర మాత్రం టోల్ పెట్టి బి.వో.టి క్రింద ఇచ్చే పరిస్థితికి వస్తున్నారు. ఇది కరెక్ట్ కాదు. మనకు రావలసిన పైకం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

మరొక ముఖ్య అంశం మహిళా సాధికారిత. ఈ అంశం గురించి గవర్నర్స్ అడ్రస్‌లో పెడతారని నేను ఆశించాను. మహిళలకు ఇచ్చే రిజర్వేషన్ల రేటులో మనందరం వత్తిడిని తీసుకువస్తే తప్ప ఈ బిల్లు పాస్ అయ్యే పరిస్థితి లేదు. దేశంలో మొట్టమొదటి సారిగా 1987 సంవత్సరంలో ఎన్.టి.రామారావు గారు స్థానిక సంస్థలలో ఎనిమిది శాతం రిజర్వేషన్లు పెట్టారు. రాజీవ్‌గాంధీ గారు అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థలలో రిజర్వేషన్స్‌ను 33 శాతానికి పెంచారు. 1997 సంవత్సరంలో ఇదే శాసనసభలో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్స్ కావాలని తీర్మానం చేసి పంపాము. యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంటు వచ్చిన తర్వాత బిల్లు

కూడా తయారు చేసి ఆ రోజు ప్రవేశపెట్టారు. కాని దురదృష్టవశాత్తు అప్పటి నుండి గవర్నమెంట్లు మారినా మహిళా రిజర్వేషన్లకు మాత్రం ఏ మాత్రం మోక్షం రావడం లేదు. ఇప్పుడు మళ్లీ కదలిక వచ్చింది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కోసం తెలుగుదేశం పార్టీ తరపున అన్ని విధాల సహకరిస్తామని హామీ ఇస్తున్నాను. ఈ అంశంపై మీరు ఎందుకు పెట్టలేదో తెలియదు కానీ, మా పార్టీ తరపున కట్ మోషన్లు పెట్టాం. దానిలో ఒక తీర్మానం పెడదాం. ఆ తీర్మానాన్ని అమెండ్‌మెంట్ కోసం పెట్టాం . వారు దానికి ఒప్పుకుంటారా? లేకపోతే దానిపై ఒక తీర్మానం పెట్టి మనం పంపిద్దామని కూడా నేను ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాను. దానివల్ల శాసనసభలో సాలిడారిటీ వస్తుంది. అందరూ కూడా యునానిమస్‌గా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మహిళల రిజర్వేషన్ల కోసం ముక్త కంఠంతో సపోర్ట్ చేస్తుందనే మెసేజ్ పోతే దేశంలో కూడా ఇది ఒక ట్రెండ్ సెట్ అయ్యే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని ముందుకు తీసుకువెళ్లవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. స్థానిక సంస్థలలో 50 శాతం రిజర్వేషన్ పెడతామన్నారు. చాలా సంతోషం. 50 శాతానికి మేము కూడా స్వాగతిస్తాం. బిల్లును తీసుకురండి. కాన్సిస్ట్యూషన్ అమెండ్‌మెంట్‌లో దానిని అమలు చేయండి. లేకపోతే మున్సిపల్ ఎలక్షన్స్‌లో కనుక మీరు పెట్టగలిగితే మనం అడిగే అవకాశం ఉంది. ఇటీవల కాలంలో బీహార్‌లో స్థానిక సంస్థలలో 50 శాతం పెట్టారు. మీరు కూడా దీనిని మున్సిపల్ ఎలక్షన్స్‌లో తీసుకువస్తే 50 శాతం రిజర్వేషన్లు పెట్టి ముందుకు పోయే అవకాశం ఉంది. బిల్లు తీసుకురావలసిందిగా, దానికి మేము పూర్తిగా సహకరిస్తామని కూడా ఈ సందర్భంగా ప్రభుత్వానికి హామీ ఇస్తున్నాను.

డ్వాక్రా సంఘానికి పావలా వడ్డీ తీసుకువచ్చారు. చాలా సంతోషం. రివాల్వింగ్ ఫండ్ కూడా ఇప్పించండి. రివాల్వింగ్ ఫండ్ వల్ల వారికి ఎకనామిక్ యాక్టివిటీకి పనికి వస్తుంది. ఒక్క పావలా వడ్డీతోనే పూర్తిగా వారు పైకి వచ్చే అవకాశం ఉండదు. అది కూడా కన్సిడర్ చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మరొక అంశం గ్యాస్. 2004 సంవత్సరంలో జరిగిన ఎన్నికల సమయంలో కూడా గ్యాస్‌పై 100 రూ. తగ్గిస్తామని వారు చెప్పారు. కారణాలు ఏమయినప్పటికీ మీరు ఇవ్వలేక పోయారు. ఇప్పుడు గ్యాస్ ఉంది. సగం ధరకే గ్యాస్ వచ్చే అవకాశం ఉంది. ప్రతి ఒక్క మహిళకు మీరు గ్యాస్ ఇవ్వగలిగితే వంట చేసుకొనుటకు వారికి చాలా సులభమవుతుంది. మేము చెప్పాం కాబట్టి వారు ఇవ్వకూడదు అనుకోకుండా, వారు పూర్తిగా బాధ్యతగా ఆలోచించి రాష్ట్రంలో ప్రతి ఒక్క మహిళకు వంట గ్యాస్ సిలిడర్ సగం ధరకే ఇచ్చే అవకాశం ఉంది. అవి ఇవ్వవలసిందిగా ముఖ్యమంత్రిగారిని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మరొక అంశం ఎలక్ట్రిసిటీ . దేశంలో మొట్టమొదటి సారిగా ఎలక్ట్రిసిటీ విషయంలో రిఫార్మ్ తీసుకువచ్చింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ఒరిస్సాలో ఈ రిఫార్మ్ తీసుకు వచ్చి ఫెయిల్ అయ్యారు. ఒరిస్సాలో నాలుగు శాతం అగ్రికల్చర్ ఉంది. కాని రిఫార్మ్ తీసుకువచ్చి సరిగా ఇంప్లిమెంట్ చేయలేకుండా ఒరిస్సాలో ఫెయిల్ అయ్యారు. కాని ఆంధ్రప్రదేశ్ లో మాత్రం మనం రిఫార్మ్ తీసుకువచ్చాం. అది దేశానికే ఆదర్శం అయ్యింది. అది మనకు చాలా వరకు ఉపయోగపడింది. వారు తొమ్మిది గంటల నుండి పన్నెండు గంటలవరకు కరెంట్ ఇస్తామన్నాం. ఎందుకంటే మనకు గ్యాస్ వస్తోంది. అందువల్ల పన్నెండు గంటలు కరెంటు ఇచ్చే అవకాశం ఉంది. వారు తొమ్మిది గంటలు కరెంటు ఇచ్చినా, 12 గంటలు కరెంటు ఇచ్చినా రైతు ఒకే కరెంటు వాడుకుంటాడు. తొమ్మిది గంటలు కరెంటు ఇస్తామన్నారు. దానిని మేము స్వాగతిస్తున్నాం. ఇచ్చే కరెంటును రాత్రి పూట కాకుండా పగలు పూట ఇవ్వండి. చాలా సమస్యలు ఉన్నాయి. చాలా మంది రైతులు రాత్రులు కరెంటు వేయడానికి వెళ్లి పాము కరిచి చనిపోవడం, షాక్ కొట్టి చనిపోవడం జరుగుతోంది. ఈ రోజు డిస్ట్రిబ్యూషన్ కూడా చాలా అస్తవ్యస్తంగా ఉంది. దానిని కూడా బాగు చేయండి. చాలా ప్రమాదంగా ఉంది.

కొన్ని సార్లు రాత్రులు పోతే నైర్లు పడిపోవడం వల్ల చాలా మంది చనిపోయే ప్రమాదం ఉంది. అది కూడా మీరు గుర్తు పెట్టుకుని స్ట్రీమ్‌లైన్ చేయవలసిందిగా కోరుతున్నాను. వారు అధికారంలోకి వచ్చిన ఐదు సంవత్సరాలలో జనరేషన్ రెండు యూనిట్లు వస్తాయంటున్నారు. విజయవాడ, భూపాలపల్లి రెండు యూనిట్లు వస్తాయంటున్నారు. ఆ రోజు ప్రవేశపెట్టిన ప్రాజెక్టులన్నింటికి ప్రస్తుతం గ్యాస్ వచ్చింది కాబట్టి అవి ఫంక్షన్ చేసి కొంతవరకు ఆదుకుంటున్నాయి. మొత్తం 24 లిఫ్ట్ ఇరిగేషన్లు ఉన్నాయి. వాటికి మొత్తం 11,0000 మెగావాట్లు కావాలి. మీరు అనుకున్న అన్నీ లిఫ్ట్ ఇరిగేషన్లు ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామంటున్నారు. ఐదు సంవత్సరాలలో కనుక మీరు లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేస్తే ఎంత పవర్ అవుతుందో మీరు ఆలోచించండి. దీనికి తగిన విధంగా డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ గాని, జనరేషన్ కాని మీరు ఒక్కసారి ఫైనలైజ్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు చేయకపోయినా ఇప్పుడయినా ప్రణాళిక వేసుకోక పోతే చాలా ఇబ్బందులు వస్తాయి. వాటిపై కూడా సరైన చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

**ఎం.1.20**

**అధ్యక్షా, ఇందిరమ్మ ఇళ్లు. ఎందుకో గాని ఈ ఇందిరమ్మ ఇళ్లు వచ్చినప్పటి నుంచి కాంట్రాక్టర్లు. లెక్కల్లో కాంట్రాక్టర్, బెనిఫిషరీస్‌లో కాంట్రాక్టర్, ఎక్కడి కక్కడ అవకతవకలు జరుగుతున్నాయి. ఈ రోజు ఒకసారి చూస్తే, వీళ్లు చెప్పింది, రాష్ట్రం ఏర్పడిన ప్పటి నుంచి 47 లక్షల ఇళ్లు కడితే 5 ఏళ్లలో 45 లక్షల ఇళ్ల నిర్మాణం జరిగిపోయిందని సిఎం గారూ, మీ లెక్కల ప్రకారం చెప్పారు. అదనంగా 25 లక్షలు కడుతున్నారని అంటే 68 లక్షలు. మీరు అనుకున్నది 85 లక్షలు కడతామని చెబుతున్నారు. నిన్న గవర్నర్ అడ్రసు పెట్టారు. దానిలో 3 దశల్లో 58 లక్షల 8 వేల 46 ఇళ్లు మంజూరు కాగా పునాదులు వేసింది 38 లక్షల 63 వేలు. అందులో 21 లక్షల 33 వేల ఇళ్లు కడుతున్నారు. ఇది స్టాటిస్టిక్సు. వేరియస్ రిపోర్టులో వచ్చాయి. ఐదు నెలల క్రితం కూడా గవర్నర్ అడ్రస్ చేశారు. ఆ రిపోర్టు, ఈ రిపోర్టు ఒకసారి చూడండి. ఆ రిపోర్టులో 21 లక్షల ఇళ్లు పూర్తి అయ్యాయన్నారు. అప్పుడు 21 లక్షల ఇళ్లు 5 నెలలకు మళ్ళీ పూర్తి అయితే , కలెక్టర్సు కాన్ఫరెన్సులో మీరు మాట్లాడుతూ ఒక మాట చెప్పారు, ఎలెక్షన్ కమిషన్ డబ్బులివ్వలేదు, అందువల్ల మేము నష్టపోయాము అన్నారు. ఆ విధంగా కూడా ఇళ్లకు బిల్లు లివ్వలేదని మీరే ఒప్పుకున్నారు. అంటే ఈ మధ్య కాలంలో 21 లక్షల నుంచి 48లక్షలు అంటే, 27 లక్షలు పెరిగే అవకాశం ఎక్కడా లేదు. చాలా సార్లు అన్యాయాలు జరిగాయని, అవకతవకలు జరిగాయని, బెనిఫిషరీస్ కాకుండా వేరే ఎవరో ఇళ్లు కట్టుకున్నారని చాలా రిపోర్ట్సు వస్తున్నాయి.**

**నేను ఒకటే చెబుతున్నాను ముఖ్యమంత్రి గారికి . కమిటీలు వేస్తామంటున్నారు. మళ్లీ మీ వాళ్లనే లబ్ధిదారుల పేరుతో కమిటీల్లో వేసుకుంటే జరిగేదేమీ వుండదు. ఆల్ పార్టీస్‌తో కమిటీ వేయండి. ఎక్కడి కక్కడ బెనిఫిషరీస్‌కు ఇళ్లు వెళ్లేలా చూద్దాం. పేదవాడు ఇల్లు కట్టుకునేలా చూద్దాం. రెండవ విషయం కూడా ఆలోచించండి. మీరిచ్చే డబ్బు ఏ మూలకూ చాలదు. సిమెంటు రేటు పెరిగింది, స్టీలు రేటు పెరిగింది, ఇటుక పెరిగింది, కంకర పెరిగింది, కూలి రేట్లు పెరిగాయి. అన్ని రేట్లూ పెరిగాయి. మనం ఇచ్చే డబ్బు మేస్త్రీకి సరిపోయే పరిస్థితి లేదు. ఒక లక్ష రూపాయలిచ్చి మంచి ఇళ్లు కట్టించేందుకు మీరు ముందుకు రండి. ఆ ఒక లక్షా కూడా గ్రాంటివ్వండి. ఉచితంగా కట్టివ్వండి. ఏం తప్పు లేదు. పేదవాడికెంత చేసినా తక్కువ కాదని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.**

ఇంకో పక్క గ్రామీణ ఉపాధి హామీ పథకం. ఇది కూడా మంచి ఉద్దేశంతో కేంద్రం ఇంట్రడ్యూస్ చేసింది. మూడు సంవత్సరాలలో 45 కోట్ల పని దినాలను కల్పించారు. అంటే సంవత్సరానికి 15 లక్షల పని దినాలను కల్పించారు. దీనిని బట్టి చూస్తే 10 శాతం కూలీలకు మాత్రమే పని దొరుకుతోంది. కాని మీరు మాట్లాడేటప్పుడు అగ్రికల్చర్ వర్కర్సు అందరకూ చాలా చోట్ల పని వచ్చింది అని చెప్పారు. ఇంకో పక్క ఆశ్చర్యకరమైన విషయం మీరిచ్చిన దానిలో చూస్తే, ఇప్పుడు అందరికీ ఉపాధి వచ్చింది, వేరే రాష్ట్రాల నుంచి కూడా పని కోసం మన రాష్ట్రానికి వస్తున్నారని గవర్నరు అడ్రసులో చెప్పారు. ఇది వాస్తవానికి చాలా దూరం. మహబూబునగరు, ప్రకాశం, విజయనగరం, శ్రీకాకుళం, కర్నూలు అన్ని జిల్లాలలో పట్టణాలకు పేదవారు వలస పోతున్నారు, గల్ఫ్ దేశాలకు, కూడా పోతున్నారు. అక్కడ చాలా సమస్యలు ఫేస్ చేస్తున్నారు. అక్కడ చాలా ఇబ్బందుల పాలవుతున్నారు. వాటిపైన కూడా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఒక ఉదాహరణ మాత్రమే చెబుతున్నాను. ఆదిలాబాదు జిల్లాలో మంచిర్యాల దగ్గ పాలమ్మురుకు చెందిన కూలీలు పన్నెండు మంది మట్టి పెళ్లలు పడి చనిపోయారు. ఆదిలాబాదుకి పాలమ్మురు వాళ్లు వెళ్లారంటే ఇది వలస కాక ఇంకేమిటి అధ్యక్షా. ఇది కూడా గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. మహబూబునగరు జిల్లా నుంచి 2005లో 8 లక్షల 50 వేలు; 2006లో 10 లక్షలు; 2007లో 9 లక్షల 27 వేలు; 2008లో 10 లక్షల 50 వేలు మంది వలస పోయారు. ఇది వాస్తవం. ఇలాంటి వలసలను నివారించడానికి ఏం చర్యలు తీసుకోవాలో ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఈ రోజు మన రాష్ట్రంలో టెక్నికల్ ఎడ్యుకేషన్ బాగా డెవలప్ అయింది అధ్యక్షా. ఐ.టి. ద్వారా ఉపాధి అవకాశాలు ప్రపంచం మొత్తం వచ్చే అవకాశం ఉంది. చాలా మంది 200 దేశాలకు వెళ్లడం జరిగింది. ఈ రోజు ఆర్థిక మాంద్యం వచ్చింది. దాని వల్ల ఇబ్బందులు వచ్చాయి. దానిని గురించి మీరేదైనా ప్రణాళిక తయారు చేసుకున్నారా? ఎక్కడికక్కడ ఉద్యోగుల్ని రిట్రెంచ్ చేస్తున్నారు. దీనికి ఒక ప్రణాళిక తయారు చేసుకోవడం అవసరం. ప్రస్తుతం ఒక్క ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్సే లక్షా 50 వేల మంది బయటకు వచ్చే పరిస్థితి ఉంది. దేశంలో ఎక్కువ కాలేజీలు మన రాష్ట్రంలోనే ఉన్నాయి. అందువల్ల ఉపాధి అవకాశాల గురించి కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది.

ఇవన్నీ ఒక ఎత్తు అయితే మరొకటి ధరల పెరుగుదల. ఈ రోజు ముఖ్యమంత్రి గారైతే ధరల గురించి పూర్తిగా వదలిపెట్టినట్టుంది. మీరొకసారి కాన్‌సెంట్రేట్ చేయండి. బియ్యం సూపర్‌ఫైన్ 2004 మార్చికి, 2009 మే నెలకి చూస్తే విపరీతంగా పెరిగిపోయింది. రూ.13 కేజి ఉండేది రూ.39కి పెరిగింది. ఇంకో పక్క కందిపప్పు రూ.20 నుంచి రూ.54 అయింది. 170 శాతం పెరిగింది. అలాగే చింతపండు రూ.20 నుంచి 54కి పెరిగింది. ఉల్లిపాయలు రూ.4 నుంచి రూ.10 అయింది. 150 శాతం పెరిగింది. బెల్లం రూ.11 నుంచి రూ.36 అయింది. 227 శాతం పెరిగింది. అన్ని నిత్యావసర వస్తువుల ధరలూ పెరిగిపోయాయి. నేను ఎప్పటి రేట్లో చెప్పడం లేదు. మే నెల ఫిగర్సు చెబుతున్నాను. జూన్‌లో కూడా పరిస్థితి డిఫరెంటుగా లేదు. నేను ముఖ్యమంత్రి గారిని, ఈ ప్రభుత్వాన్ని కోరేది, పేద వారందరూ ఈ నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడం వల్ల ఎంతో ఇబ్బంది పడుతున్నారు. వారిని ఆదుకోవలసిన

అవసరం ఉంది. ఈ రోజు మీరు 2 కోట్ల 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. ఎన్నికల ముందు చాలా ఫ్రీగా ఇచ్చారు. అడిగిన వారందరికీ ఇచ్చారు. 2 కోట్ల 5 లక్షలు ఎలా ఇచ్చామని మీరే అన్నారు. 80 శాతం కార్డులు ఎలా ఇచ్చామని మీరు చెప్పే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు బయో మెట్రిక్ తెస్తామని చెబుతున్నారు. ఎన్ని రోజుల తర్వాత వస్తుందో తెలియదు. 30 కేజీల బియ్యం ఇస్తామన్నారు 2 రూపాయలకు. అక్టోబరు తర్వాత ఇస్తామంటున్నారు. ఇవన్నీ చూస్తే ఎన్నికల ముందు కార్డులు ఇవ్వడంలో చూపిన ఉత్సాహం ఈ రోజు నిత్యావసర వస్తువులు అందజేయడంలో ఆ ఉత్సాహం చూపించడం లేదు. ముఖ్యమంత్రి గారు ఆలోచించండి, ఏ విధంగా మీరు సరి చేయగలుగుతారనేది. పేదవారి జీవితాలను కొంతవరకు అయినా ఆదుకోవలసిన అవసరం వుంది. నిత్యావసర వస్తువులతోబాటు పట్టణాలలో ఇళ్ల అద్దెలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి. వెయ్యి నుంచి రెండు వేల రూపాయలయ్యే పరిస్థితి వచ్చింది. ఇళ్లు కూడా ఎక్కువ కట్టించాల్సిన అవసరం వుంది.

ఇంకో పక్క విద్య. ఎందుకోగాని అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు గాని, మంత్రులు గాని ప్రైమరీ ఎడ్యుకేషన్ మీద కాన్సన్ట్రేట్ చేసినట్లు నాకనిపించలేదు. ఎందుకంటే 5 ఏళ్లలో టీచరు పోస్టులు ఒక సారి తప్ప ఎక్కడా ఇచ్చే పరిస్థితి లేదు. డబ్బు లేని పేదవాళ్లంతా గవర్నమెంటు స్కూళ్లల్లో చదువుకుంటారు. డబ్బులున్న వారి పిల్లలంతా ప్రైవేటు స్కూళ్లలో చదువుకుంటారు. గవర్నమెంటు స్కూల్సు బాగా పని చేయకపోతే బాగా సఫర్ అయ్యేది పేద పిల్లలే. రాష్ట్రం మొత్తం పాఠశాలల పరిస్థితి చూస్తే, మొత్తం 1 కోటి 36 లక్షల మంది పిల్లలు వుంటే 79 వేల 747 స్కూల్సు ద్వారా గవర్నమెంటులో 89 లక్షల మంది చదువుకుంటున్నారు. 17,558 ప్రైవేటు పాఠశాలల ద్వారా 48 లక్షల మంది చదువుకుంటున్నారు. దగ్గర దగ్గర 60 శాతం ప్రైవేటు స్కూల్సులో చదువుకుంటున్నారు. చదువుకోని వారు వ్యవసాయ కూలీలుగా మారిపోతున్నారు. చైల్డ్ లేబరుగా మారిపోతున్నారు. దీనిపైన మీరు శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉంది. మధ్యాహ్న భోజనం పెట్టి, అదే మాదిరిగా అనేక సదుపాయాలు ఇస్తామని చెప్పినప్పటికీ కూడా 60 శాతం మంది పిల్లలు ప్రైవేటు స్కూల్సులో చదువుతున్నారంటే, దీనిని చాలా సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ దిశగా కూడా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇంకో పక్క న్యూ ఢిల్లీలో నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ అడ్మినిస్ట్రేషన్ తాజాగా ఒక సర్వే చేసి, ఆ సర్వేలో వారు చెప్పింది, ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చేరడం ఎక్కువైందని ధృవీకరించారు. ఇంకో పక్క స్కాలర్‌షిప్పుల గురించి చెప్పారు. చాలా సంతోషం. కొంతమందైతే అందరికీ ఇస్తున్నామని చెప్పారు. ఈ సారి మీరు చాలా రెస్ట్రిక్షన్సు పెడుతున్నారు. నేను చెప్పేది, ఆ కాలేజీలో ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఉందా? లేకపోతే ఎప్పుడివ్వాలి? అ విధంగా రెస్ట్రిక్షన్సు పెట్టిన తర్వాత కూడా వారికి ఇవ్వకుండా చేయడం వల్లంగా విద్యార్థులు చాలా ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చింది అధ్యక్షా. ఇంకో పక్క స్కాలర్‌షిప్పులు సరిగా రావడం లేదు. చాలా ఇబ్బందులు దీని వల్ల కూడా వస్తున్నాయి. రెండవది, మీరు చాలా యూనివర్సిటీలు పెట్టామంటున్నారు. రూ.700 కోట్లు మీరు యూనివర్సిటీలకు ఇవ్వాల్సినవి మీరు ఇవ్వలేదు. ముఖ్యమంత్రి గారెప్పుడూ ఇడుపులపాయలో వుండే ట్రిపుల్ ఐటిని ఎక్కువ రివ్యూ చేయడమే కాని రాష్ట్రంలో వుండే అన్ని యూనివర్సిటీలను ఒకసారి రివ్యూ చేయండి. 18 యూనివర్సిటీలు పెట్టామన్నారు. 18 యూనివర్సిటీలూ పేపర్ల మీద ఉన్నాయి తప్ప ఎక్కడా బిల్డింగ్సు లేవు. ఇది వాస్తవం. దయచేసి ఒకసారి సమీక్ష చేయమని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఎక్కడ పెట్టారో సమీక్ష చేయండి. మీరు కూడా ఎమ్మెల్యేలు ఉన్నారు. మీ జిల్లాలలో యూనివర్సిటీలను సమీక్ష చేయండి. ఒకసారి

**మీరు ఏ ఉఖ్యఏ ంత్రి గారి ఇడుపులపాయఁకు పోండి, అక్కడెంత పెట్టారో, ఇక్కడెంత పెట్టారో చూసుకుని మీ య్టనిఏ ర్సిటీలఏ ం ఏ విధంగా స్ట్రీమ్‌లైన్ చేయఁ ాలో చేస్తే బాగుంటుంది.**

మ.1.30

ఇటీవల అస్ట్రేలియలో విద్యార్థులపైన దాడులు జరుగుతున్నాయి. ఈ అంశాన్ని గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరుస్తారని అనుకొన్నాను. భారతీయులు ప్రపంచం లోని వివిధ దేశాలకు వెళుతున్నారు. అమెరికా కంటే ఆస్ట్రేలియాలో తక్కువ ఖర్చుతో విద్యనభ్యసించడానికి ఉంటుందని చాలా మంది మన విద్యార్థులు అక్కడకు వెళుతున్నారు. వీరి వల్ల ఆ దేశం యొక్క జి.డి.పి. పెరిగింది. వారికి ఆదాయం వస్తోంది. మన వారి తెలివితేటలు వల్లనో లేక జాతి వివక్షత వల్లలో, మన వారిపైన నేడు అక్కడ దాడులు జరుగుతున్నాయి. అవి ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మనం దీన్ని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉంది. ఈ సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టి కేంద్రానికి పంపిస్తే వారిపైన ప్రజర్ వస్తుందని నేను ముఖ్యమంత్రి గార్కి తెలియజేస్తున్నాను. తెలుగువారిపై ఆస్ట్రేలియాలో ఎక్కువగా దాడులు జరుగుతున్నందున, ఈ శాసన సభ సమావేశాలు ముగిసిన వెంటనే ఒక బృందాన్ని ఆస్ట్రేలియాకు పంపి అక్కడ ఉంటున్న భారతీయుల్లో కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయాలి. వారిని ఆదుకొంటామన్న భరోసా ఇవ్వాల్సిన అవసరం మనపైన ఉంది. గల్ఫ్ దేశంలో కూడా ఆంధ్రా వారు సఫర్ అవుతున్నారు. ముఖ్యమంత్రి గారి జిల్లాకి సంబంధించిన వారు చాలా మంది అక్కడ ఉన్నారు. గల్ఫ్‌లో బాధపడుతున్న మన వారిని ఏ విధంగా ఆదుకోవాలా అన్నది ఆలోచించాలి. శ్రీధర్ బాబుగార్ని గల్ఫ్ మరియు ఇతర దేశాల్లో మన వారి సమస్యలను అధ్యయనం చేయడానికి నియమించారని ఇటీవల పేప ర్స్‌లో చూశాను. కనీసం మీరైనా యాక్టివ్‌గా ఉండి వారి ఇబ్బందులను, వారిని ఏ విధంగా ఆదుకోవాలి అన్న విషయాల పై అధ్యయనం చేసి ఆదుకోవాలని కోరుతున్నాను.

ప్రజారోగ్యం విషయానికి వస్తే, ' ఆరోగ్య శ్రీ' పథకం సర్వరోగ నివారిణిగా మీరు ఆలోచించారు. కానీ సూపర్ స్పెషాలిటీ వంటి కొన్ని జబ్బుల వరకే దీన్ని పెట్టారు. క్లినికల్, పోస్ట్ ఆపరేటీవ్ ఎక్స్‌పెండీచర్, కమ్యునికబుల్ డీసీజస్ వంటివి ఇందులో లేవు. రాష్ట్రంలో డాక్టర్స్ లేక ప్రాథమిక ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రి గారు ఒక విషయం ఆలోచించాలి. కడపలో ఉన్న మీ మెడికల్ కాలేజీ, ఆసుపత్రి లోని డాక్టర్లకు ఒక లక్ష రూపాయల జీతం ఇస్తున్నారు. అదే ఏజన్సీ మారుమూల ప్రాంతాలైన అనంతపూర్, అదిలాబాద్, విశాఖపట్టణంలో ఉండే డాక్టర్స్‌కి పది వేలు, ఎనిమిది వేల రూపాయలు ఇచ్చే పరిస్థితి ఉంది. మారు మూల ప్రాంతాల్లో పనిచేసే డాక్టర్స్‌కి ఎక్కువగా జీతాలు ఇస్తే, వారు అక్కడే ఉండి పనిచేసే అవకాశం ఉంటుంది. జీతం ఎక్కువగా ఇవ్వకపోతే వారు అక్కడకి వెళ్లి పనిచేయని పరిస్థితులు ఏర్పడతాయి. ఒకప్పుడు ఏజన్సీ లో ప్రత్యేకమైన
సర్వీస్ రూల్స్ పెట్టాము. స్పెషల్ సర్వీసెస్ పెట్టి అక్కడ రిక్రూట్ చేసిన వారిని ట్రాన్స్‌ఫర్ చేయకుండా చూశాము. ఈ రోజు అవన్నీ దెబ్బతిన్నాయి. నేడు అక్కడ కమ్యునికబుల్ డిసీజెస్ తీవ్రంగా పెరిగాయి. టైఫాయిడ్, కలరా, ఆంత్రాక్స్ వంటి జబ్బులు వచ్చాయి. మొన్నీమధ్య భోలక్‌పూర్‌లో డ్రింకింగ్ వాటర్, సీవరేజీ పైప్ లైన్స్‌తో కలిసిన వాటర్ వస్తే, ఆ కలుషితమైన నీటిని త్రాగి 12 మంది చనిపోయారు. చిన్న చిన్న పిల్లలకు ఇన్‌ఫెక్షన్స్ వచ్చాయి. కలరాగా మారే పరిస్థితి కూడా ఏర్పడింది. ఏజన్సీ ఏరియాలో ఆంత్రాక్స్, కలరా, మలేరియా, టైఫాయిడ్, అతిసార వ్యాధులు విపరీతంగా ప్రబలుతున్నాయి. ఆ ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో డాక్టర్స్ కూడా ఉండే పరిస్థితి లేదన్న విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. ఈ హైదరాబాద్‌కి కలరా, స్వైన్‌ఫ్లూ వచ్చింది. ఇప్పటికే ఆరు స్వైన్ ఫ్లూ కేసులు బయట పడ్డాయి. ఇంకా ఎంత మందికి వస్తుందో తెలియదు. వీటి

విషయంలో శ్రద్ధ చూపించాలని కోరుతున్నాను. ఇటువంటి పరిస్థితులు రాష్ట్రంలో ఉంటే, వాస్తవాలపై శ్రద్ధ చూపించకుండా మీరు వెళుతున్నారు. గవర్నర్స్ అడ్రస్ లోని పేజీనెం. 5, 10 లో కొన్ని విషయాలు చెప్పారు. "Employment access for every citizen, food and health care security to 80% of people are unheard of in any part of the world." ప్రపంచంలో ఎక్కడా లేనిది ఇక్కడ జరుగుతున్నట్లు, ఫుడ్, ఆరోగ్యం ఇక్కడ ఉన్నట్లు చెప్పారు. ఇది వాస్తవం కాదు. వాస్తవానికి దూరంగా ఉంది. దీన్ని మీరు అనలైజ్ చేసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలి. అలాగే పేజీ నెం. 5లో ఏమి చెప్పారంటే "All these have contributed to improving the quality of life of a large number of people in the State like never before in history." అని చెప్పారు. ఈ రోజు మాల్ న్యూట్రీషన్‌తో ఆకలి చావులు సంభవిస్తున్నాయి. ట్రైబల్ ఏరియాల్లో అనీమియా వస్తోంది. కొన్నిప్రాంతాల్లో ఆకలితో చనిపోయే పరిస్థితి ప్రజలకు వస్తోంది. చేనేత కార్మికుడు ఎంత బలహీనంగా ఉన్నాడంటే అం త బలహీనంగా ఉన్నాడు. అవాస్తవాలు గవర్నర్ అడ్రెస్‌లో చెప్పుకొంటే అవి వాస్తవాలైపోవు. దయచేసి దీనిపైన మీరు శ్రద్ధ చూపాలని కోరుతున్నాను. ట్రైబల్ ల్యాండ్స్ ఉన్నాయి. ట్రైబల్స్ పట్టాల కోసం ఎంతో కాలం పోరాడారు. ఇటీవల కాలంలో ట్రైబల్స్‌కి పట్టాలు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకొంది. ఇది శుభదాయకం. ఇంకా ల్యాండ్స్ ఎక్కువగా ఉన్నాయి. వాటిని కూడా సర్వే చేసి, పూర్తిగా వారికి అండగా ఉండి, వారికి పూర్తిగా నిధులు కేటాయించి వారు గార్డెన్స్ పెట్టుకొంటామన్నా, ఏ పంటలు వేసుకొంటామన్నా వారికి నీటి సౌకర్యాల వంటివి కల్పించాలని కోరుతున్నాను. లంబాడ తండాలు, ట్రైబల్ గూడెంలను ప్రత్యేక పంచాయితీలుగా చేస్తామని చాలాసార్లు హామీలు ఇచ్చాము. ఈ రోజు ముఖ్యమంత్రి గార్ని కోరేదేమంటే, 500 మంది జనాభా ఉండే లంబాడ తండాలను గానీ, గూడెంలను ప్రత్యేక పంచాయితీలుగా చేసి వారికి నిధులు ఇచ్చి పూర్తిగా ఆదుకోవాలని కోరుతున్నాను.

మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు పెట్టాము. ఐదు శాతం చేయాలని ఆ రోజు మేమూ చెప్పాము, వారూ చెప్పారు. ఈ నాలుగు, ఐదు శాతం రిజర్వేషన్ ఒక్క స్కూల్స్ కాలేజీల్లోనే కాకుండా రాజకీయంగా రిజర్వేన్స్ ని మీరు పెట్టండి. స్థానిక సంస్థల్లో మీరు వీరికి రిజర్వేషన్స్ పెట్టండి. ఆ విధంగా బిల్ తీసుకురండి. మేము పూర్తిగా సహకరిస్తామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రపంచీకరణ వల్ల కుల వృత్తుల వారు, చేతి వృత్తుల వారు దెబ్బతిన్నారు. మీరు కొన్ని నిర్ణయాలు తీసుకొన్నారు. గౌడ కులానికి సంబంధించిన గీత కార్మికులు, చేనేత కార్మికులు, గొర్రెల కాపరులు, కమ్మరి, కుమ్మరి వీరంతా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. వీరికి భూములు లేవు. ఆస్తులు లేవు. ఉపాధి లేదు. వీరు కేవలం చేతివృత్తులపైన కుల వృత్తులపైన ఆధారపడి ఉన్నారు. వీరికి ఆధునికమైన పనిముట్లు ఇచ్చి గౌరవవించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. అన్ని విధాల వీరిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. స్వర్ణ కారులపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించి వారిని చాలా బాధ పెడుతున్నారు. వీరిని కూడా ఆదుకోవాలని కోరుతున్నాను.

ఉద్యోగస్తుల విషయానికి వస్తే, వీరికి పే రివిజన్ చేయాల్సి ఉంది. ఇప్పటికే ఆరు నెలలు లేట్ అయిందని మేము చెప్పాము. అలాగే మీరు కూడా చెప్పారు. తప్పకుండా వెంటనే పి.ఆర్.సి. నివేదికను తీసుకురావాల్సిన అవసరం ఉంది. పి.ఆర్.సి. ఇవ్వాలి. అతి ముఖ్యమైనటువంటి ఉద్యోగుల సమస్యను కూడా ఇక్కడ తీసుకొంటారని అనుకొన్నాను. కానీ తీసుకోలేదు. ఉద్యోగులకు పి.ఆర్.సి.ని వర్తింపజేసి వారిని వెంటనే ఆదుకోవాల్సిన అవసరం ఉంది. టీచర్స్‌కి సంబంధించిన ఏకీకృత రూల్స్‌లో చాలా ఇబ్బందులు ఉన్నాయి. అది కూడా మీరు చేయలేకపోతున్నారు. దీని విషయంలో మీరు కాన్‌సెన్‌ట్రేషన్ పెట్టి, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాను

ఒప్పించి తప్పకుండా ఈ ఏకీకృత సర్వీసు రూల్స్‌ని తెచ్చి వారిని కూడా ఆదుకోవాలని కోరుతున్నాను. ఉద్యోగులకు నిన్ననే హౌస్ సైట్స్ ఇస్తామని అన్నారు. అవి స్టేట్‌మెంట్‌కే పరిమితం చేయకుండా, ఈ ఉద్యోగస్థులందరికీ వీలైనంత తొందరలో హౌస్ సైట్స్ ఇచ్చే విధంగా ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేయండి. ఈ ఉద్యోగస్థులందరూ ఇంకా బాగా పనిచేయాలంటే, వీలైతే వారాని ఐదు రోజులే పని దినాలుగా పెట్టండి. ఇంకా సమర్థత పెరుగుతుంది. అది చేయగల్గితే మంచి ఆలోచన మీరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ఇందిరమ్మ కార్యక్రమంకి సంబంధించిన పేజీ నెం. 10, 11లో ఒకసారి ఐదు సంవత్సరాలని అన్నారు, మరో మారు మూడు సంవత్సరాలని అన్నారు. మీరు ఈ కార్యక్రమం విషయంలో కాన్‌సన్‌ట్రేషన్ చేసినట్లు లేదు. ఇది పవిత్రమైన మీ పాలసీ డాక్యుమెంట్. కాబట్టి ఇటువంటివి పెట్టినప్పుడు ఇంకా శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. లోకల్ బాడీస్‌కి అధికారాలు ఇస్తామని అన్నారు. రాజ్యాంగంలోని 73,74 అధికరణలకు సవరణలను రాజీవ్ గాంధీ గారు తీసుకు వచ్చారు. వీరు గొప్పలు చెపుతున్నారు. ఐదు సంవత్సరాలైనా మీరేమీ చేయలేదు. మేము ఇచ్చిన అధికారాలను కూడా మీరు తీసుకొన్నారు. ఇప్పటికైనా ఫేజ్డ్ మ్యానర్‌లో కాకుండా పూర్తిగా అధికారాలు ఇవ్వడానికి అన్ని విధాలా నిర్ణయం చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వెంటనే ఇవ్వాలని కోరుకొంటున్నాను.

హైదరాబాద్‌లోని ఔటర్ రింగు రోడ్డు ఎన్ని వంకర్లు తిరిగిందో తెలియదు. సి.బి.ఐ. రిపోర్టు ఏమైందో తెలియదు. ఆ రిపోర్టుని పెట్టండి. తప్పులు ఉంటే కొంత మందిపై యాక్షన్ తీసుకొంటే మిగిలిన వారికి భయం ఉంటుంది. ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ ప్రాజెక్టు ఉంది. దీనికి పి.వి. నర్సింహారావు గారి పేరు పెట్టారు. కానీ మీరు ఆపేరు చెప్పాలంటేనే ఎందుకో భయపడుతున్నారు. పి.వి. ప్రాజెక్ట్ అని పెట్టారు. అలా కాకుండా పి.వి.నర్సింహారావు పేరు ఇందులో వ్రాయడానికి కూడా మీరు సంకోచిస్తున్నారు. ఆర్థిక సంస్కరణలను ఈ దేశంలో పి.వి. నర్సింహారావు గారు ప్రారంభించారు. ఆ సంస్కరణలకు ఫలితాలు కూడా వస్తున్నాయి. ఎందుకో మీరు పి.వి. నర్సింహారావు గారి పేరు పెట్టలేదు. కాబట్టి అది కూడా పెట్టాలని నేను రిమైండ్ చేస్తున్నాను.

**మ. 1.40**

ఇంకో ప్రక్క మెట్రోరైల్ ప్రాజెక్టు. ఒక విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. మైటాస్‌కు యిచ్చారు. నేను ఆ రోజు ముఖ్య మంత్రిగా వున్నప్పుడు 3 ప్రాజెక్టులు వచ్చాయి. ఒకటి హైదరాబాద్, రెండు బెంగుళూరు, మూడు అహమ్మదాబాద్. మూడూ ఒకటేసారి ప్రారంభమయ్యాయి. ఈ రోజు బెంగుళూరు అయితే అడ్వాన్స్‌డ్ స్టేజ్‌కి వెళ్లిపోయారు. మనది మాత్రం యింకా ప్రాబ్లెమ్స్ నుంచి బయటపడే పరిస్థితి లేదు. దీనిని కూడా చేయకపోతే మనం పూర్తిగా ట్రాఫిక్ నుంచి బయట పడే పరిస్థితి లేదు. పొల్యూషన్‌ను కంట్రోల్ చేసే పరిస్థితిలేదు. దీనిని కూడా మనం ఆలోచించవలసిన పరిస్థితి వుంది.

హైదరాబాదులో డ్రింకింగ్ వాటర్ వుంది. కృష్ణా వాటర్‌ను తీసుకువచ్చాము. అయినప్పటికీ ఇంటింటికీ వాటర్ యిచ్చే పరిస్థితిలో మనం లేము. ఇమ్మీడియట్‌గా ఇంటింటికీ నీళ్లు యిచ్చే ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. రెండో లైను వేశామన్నారు. ఇంకా నీళ్లు పూర్తిగా యివ్వలేదు. గోదావరి నీరు విశాఖపట్నం తీసుకుపోతే, అదే మాదిరిగా కృష్ణా నీరు హైదరాబాదుకు తీసుకు వస్తే అదే మాదిరి కనీసం ఇంటింటికీ నీరు యివ్వడానికి జాప్యం చేసే పరిస్థితి వుంది. 5 ఏళ్లు అయింది ఇంకా ఎన్నేళ్లు కావాలో ఆలోచించండి. హైదరాబాదులో హౌసింగ్ మీద కాన్సన్‌ట్రేట్ చేయండి. హౌస్ సైట్సు మీద కాన్‌సన్‌ట్రేట్

చేయండి. రోడ్స్ మీద కాన్‌సన్‌ట్రేట్ చేయండి. డ్రైనేజీ పెద్ద సమస్య వుంది. వర్షం పడితే డ్రైనేజ్ పూర్తిగా ఆఫ్ అయ్యే పరిస్థితి వుంది. దాని మీద కూడా మీరు యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది. ఒకప్పుడు హైదరాబాదు క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా వుండేది. ఈ రోజు మనం చూస్తే అధ్వాన్నమైన పరిస్థితి మళ్లా వస్తున్నది. ఓల్డు సిటీకి మీరు 3 నుంచి 4 వేల కోట్ల రూపాయలు యిస్తున్నారు. ఎంత యిచ్చారో ఒకసారి ఆలోచించండి. ఆ డబ్బులు కూడా యివ్వండి. ఓల్డు సిటీని అభివృద్ధి చేస్తే హైదరాబాదు సమగ్రంగా అభివృద్ధి ఆవుతుంది. అది కూడా చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఎక్కడా అన్నిటి గురించి మాట్లాడలేదు. కాని నిన్నా మొన్నా మాత్రం అందరికీ ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చారనీ, మంత్రులూ, ఎమ్మెల్యేలూ ఇన్వాల్వ్ కాకూడదని బయట న్యూస్ పేపర్లలో వస్తోంది తప్ప యిక్కడ మాత్రం ఎక్కడా రాలేదు. అలాంటి ముఖ్యమైన సమస్యలు మనం మాట్లాడకపోతే ప్రజలకు రాంగ్ సిగ్నల్స్ వెడతాయి. అవినీతిని పూర్తిగా నిరోధిస్తే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు. సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా పేదవాళ్లకు చేరవు. ఈ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరంవుంది.

ఈ రోజు మీరు ఇండస్ట్రీస్ గురించి మాట్లాడారు. ఏదో మీ దగ్గర వుండే ఇద్దరు ముగ్గురు ఇండస్ట్రీస్ పెడితే రాష్ట్రం మొత్తం అంతా ఇండస్ట్రీస్ వచ్చినట్లు మాట్లాడారు. బాక్సైటో, స్టీలు ఫ్యాక్టరీయో వస్తే రాష్ట్రం అంతా ఫ్యాక్టరీస్ వచ్చినట్లు మాట్లాడారు. ఇంకో ప్రక్క 566లో 101 మన రాష్ట్రంలో వచ్చాయి. నేను అడుగుతున్నాను ఈ రోజు ముఖ్యమంత్రి గారిని. 5 సంవత్సరాలు అయింది. మీ పీరియడ్‌లో వచ్చిన ఇండస్ట్రీస్ ద్వారా ఎంత మందికి ఉపాధి వచ్చింది? ప్రభుత్వానికి ఎంత ఆదాయం పెరిగింది? ఇదేమన్నా ఎసెస్‌మెంట్ చేశారా? చేసి వుంటే ఆ వివరాలు కూడా చెప్పండి. 101 సెజ్‌లు పెట్టారు. ఒకాయన అన్నారు, మా ఊరిలో సెజ్ పెట్టారు, ఉపాధి యిస్తామన్నారు. ఉద్యోగాలు మాకు యివ్వలేదు. కనీసం పని ప్రారంభించలేదు అని. ఆ రైతు అడిగింది, కనీసం ఈ సెజ్‌లో ఆ భూమి నాకు యివ్వండి. నేను వ్యవసాయం చేసుకుంటాను. వ్యవసాయం చేసుకుంటూ వాళ్లు ఎప్పుడు ఇండస్ట్రీ పెడితే అప్పుడు వాళ్లకే తిరిగి హ్యాండోవర్ చేస్తాను అని కూడా అక్కడ రైతులు అంటున్నారు. అది కూడా మీరు ఆలోచించండి. రెండవది, సెజ్‌లు పెట్టినప్పుడు రైతులకు న్యాయం జరగవలసిన అవసరం వుంది. ఇరిగేషన్ ప్రాజెక్టులలో గాని, సెజ్‌లలో గాని, ఇండస్ట్రీస్‌లో గాని ఎక్కడికక్కడ రైతులకు సరైన ప్యాకేజీ యిచ్చి రిహెబిలిటేషన్ గాని, నష్ట పరిహారంగాని పూర్తిగా యివ్వాల్సిన అవసరం వుంది.

ఇంకో ప్రక్క లా అండ్ ఆర్డర్. దీనిని గురించి ఒక్క పేజీలో చెప్పేశారు. లా అండ్ ఆర్డర్ చాలా బాగుందని చెప్పేశారు. అమెరికాలో వుండే అమెరికన్ ఫారిన్ ఎఫైర్స్ మినిస్టర్ చాలా క్లియర్‌గా చెప్పారు, ఇండియాలో ఇన్వెస్ట్‌మెంట్ పెట్టొద్దని చెప్పే పరిస్థితికి వస్తున్నారు. లా అండ్ ఆర్డరును మీరు ఛాలెంజ్‌గా తీసుకోవలసిన అవసరం వుంది. మీరు చాలా వరకూ దీనిని సింప్లిఫై చేస్తున్నారు. మహిళలపైన యాసిడ్ దాడులు జరుగుతున్నాయి. అత్యాచారాలు గణనీయంగా జరిగిపోయాయి. ఇంకోపక్క చూస్తే హైదరాబాదులో మక్కామసీదులో గాని, లుంబినీ పార్కులో గానీ, గోకుల్ ఛాట్‌లో గానీ ఒకటి రెండు సంఘటనలు జరిగాయి. నిన్నా మొన్నా మీరంతా ఎక్కడికక్కడ చెకింగులు స్ట్రెంగ్తెన్ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ఇవన్నీ చూసినప్పుడు లా అండ్ ఆర్డరు మీరు మరింత పకడ్బందీగా చేయకపోతే చాలా సమస్యలు వస్తాయని. ఈ విషయం కూడా మీరు ఆలోచించాలి.

ఇక పోతే రాజకీయ కక్షలు. నేను ఒకటే ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. పోయిన 5 సంవత్సరాలలో 156మంది తెలుగు దేశం పార్టీనాయకులు, కార్యకర్తలు బలైపోయారు. ఆ విధంగా 418 మంది పైన దాడులు జరిగాయి. ఆస్తి ధ్వంశం 749 మంది విషయంలో జరిగింది. తప్పుడు కేసులు 140 పెట్టారు. ఎస్సి, ఎస్టి ఎట్రాసిటీ కేసులు పెడుతున్నారు. ఎక్కడికక్కడ ఎటెమ్ట్ టు మర్డరు కేసులు పెడుతున్నారు. దయచేసి ఆలోచించండి. ఇది కరెక్టు కాదు. ఎన్నికలు అయిన తర్వాత ఇప్పటికి ఆరు మందిని చంపేశారు. 23 వ తారీకున సత్య భానును రాజమండ్రిలో చంపేశారు. 29 న పాశం ఏడుకొండలును గుంటూరు జిల్లాలో చంపారు. 2 వ తేదీన ధర్మవరంలోఒకరిని చంపారు. ఫక్రుద్దీన్ అనే అతనిని కర్నూలులో 19 న చంపారు. రామ్మోహన రెడ్డిని పఠాను పల్లిలో చంపేరు. మురళీ కృష్ణ యాదవ్ అనే అతనిని ముఖ్యమంత్రి గారి జిల్లా ప్రొద్దుటూరులో చంపారు. 6 మందిని ఈ నెలలో చంపే పరిస్థితి వచ్చింది. నేను ఒకటే ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. రాజకీయాలలో వుంటాము. కక్షలూ కార్పణ్యాలూ మంచివి కాదు. దీని వల్ల లాభం వుండదు అధ్యక్షా. రాజకీయాలలో వున్నప్పుడు ముఖ్యమంత్రి గారు ఒక సిగ్నల్ యివ్వవలసిన అవసరం వుంది. అన్ని రాజకీయ పార్టీల కార్యకర్తలనూ కాపాడే బాధ్యత, రాజకీయ నాయకులను, ఎమ్మెల్యేలను కాపాడే బాధ్యత పూర్తిగా ముఖ్యమంత్రి గారు తీసుకోవాలి. పోయిన అసెంబ్లీలో మేము పెద్ద ఎత్తున పోరాడాము. ఇప్పుడు మళ్లీ జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి గారిని కోరేది, పోలీసులకు ఒక డైరెక్షన్ యివ్వండి. ఎక్కడా కూడా పొలిటికల్‌గా రాజకీయ కక్షలు లేకుండా ఎవరైనా హత్యలు చేస్తే ఏ మాత్రం వారిని రాజకీయంగా ప్రొటెక్టు చేయకుండా అన్ని విధాలా శిక్షిస్తే తప్ప,ఆ మెసేజ్ స్పష్టంగా పోతే తప్ప యిది సాధ్యం కాదు. అది కూడా చేయాలని కోరుకుంటున్నాను.

**గవర్నర్ గారి అడ్రెస్‌లో ముఖ్యమంత్రి గారు లాస్ట్‌లో కె.ఆర్. నారాయణ గారి కొటేషన్ పెట్టారు అధ్యక్షా.** It reads,

"Fifty years into our life in the Republic we find that justice – social economic and political – remains an unrealized dream for millions of our fellow citizen. The benefits of our economic growth are yet to reach them. We have one of the world's largest reservoirs of technical personnel, but also the world's largest number of illiterates; the world's largest middle class, but also the largest number of people below the poverty line, and the largest number of children suffering from malnutrition. ……"

**అదే మాదిరిగా నిన్న మొన్న రాహుల్ గాంధీ ఒకటి మాట్లాడారు అధ్యక్షా.** He says,

"My father Rajiv Gandhi used to say that only ten paise out of one rupee reached the genuine people. But I say that the needy people still get 10 paise out of one hundred rupees under the Central Government Fund Welfare Schemes."

అంటే ఆరోజు ఆయన చెప్పింది వన్ రుపీ ఖర్చు పెడితే టెన్ పైసా అవుటాఫ్ వన్ రుపీ వస్తే, అంటే టెన్ పర్సెంట్ వస్తే యిప్పుడు రూపాయలు వందఖర్చు పెడితే పది పైసలు కూడా చేరలేదని మీ లీడర్ రాహుల్ గాంధీ గారు చెప్పే పరిస్థితి వచ్చింది. అందుకని మేం ఒకటి చెప్పాము. భేషజాలు వద్దు, ఈ దేశంలో ఈ సమస్య పరిష్కారం కావాలంటే, మనం అనుకున్న ఫలితాలు రావాలంటే నగదు బదిలీ తప్ప వేరే మార్గం లేదు. అందుకనే మేం కోరుతున్నాం, నగదు బదిలీని మనం ఎంత చేయగలుగుతామో అంత డబ్బులు గాని మనం పంపించగలిగితే బ్యాంకింగ్ వ్యవస్థ చాలా పటిష్టంగా వుంది. టెక్నికల్‌గా కూడా ఇన్ఫర్మేషన్ చాలా బాగుంది. కాబట్టి మేం చాలా స్పష్టంగా చెబుతాం . ఏ రోజు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన

రోజున నగదు బదిలీ తప్పకుండా జరుగుతుంది. ప్రభుత్వం కూడా భేషజానికి పోకుండా నగదు బదిలీని ఆమోదిస్తే చాలా సమస్యలకు పరిష్కారం వస్తుంది. పేద వారికి మధ్యతరగతికి కనీసం రూ. రెండు వేలు నెలకు యివ్వడం పెద్ద కష్టం కాదు. రాజశేఖర రెడ్డి గారూ మీరు బయో మెట్రిక్ చేస్తున్నారు. దీని ద్వారా మనం చాలా వరకూ నిజమైన బెనిఫిషరీని ఐడింటిఫై చేయవచ్చు. పేదలను, నిరుపేదలను , మధ్య తరగతి వారిని ఐడింటిఫై చేసి ఈ స్కీమ్‌ని గాని ఇంప్లిమెంట్ చేయగలిగితే దాని ద్వారా ప్రజలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలియజేసుకుంటూ , అధ్యక్షా, ఈ అవకాశం యిచ్చిన మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: The House is adjourned to meet again at 08.30 AM tomorrow on Wednesday, the 10th June, 2009.

(The House then adjourned at 01.49 PM to meet again at 08.30 AM on Wednesday, the 10th June, 2009.)